ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

ఖమ్మం fb.com/vaartha

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

14-2-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 14 పేజీలు: 8+16 వెల: 6.50


## జెఇఇ మెయిన్స్‌లో 'తెలుగు' సత్తా

తెలంగాణ నుంచి ఏడుగురు..
ఎపి నుంచి ముగ్గురికి 100 పర్సంటైల్స్ స్కోర్
ఫలితాలను విడుదల చేసిన ఎన్‌టిఏ
ఏప్రిల్ 4 నుంచి 15 వరకు తుది విడత పరీక్షలు

3లో



అబుదాబిలో మంగళవారం యుఎఇ అధ్యక్షుడు మహ్మద్ బిన్ జాయేద్‌తో భేటీ అయిన ప్రధాని మోడీ

## భారత్ ఎమిరేట్స్ మధ్య విడదీయలేని మైత్రీబంధం

### అహ్లాన్ మోడీ కార్యక్రమంలో ప్రధాన మంత్రి మోడీ

**అబుదాబి, ఫిబ్రవరి 13:** భారత్ యునైటెడ్ అరబ్‌ఎమిరేట్స్ రెండుదేశాలమధ్య మైత్రీబంధం మరింత పటిష్టం అవుతున్నదని, ప్రతిభ, కొత్తవాటిపై అన్వేషణ, రెండుదేశాల సంస్కృతి పరంగా గడచిన కొన్నేళ్లుగాప రస్పరం పంచుకుంటున్నాయని ఇదే మన బంధాన్ని మరింతగా పెంచేందుకు దోహదంచేసాయన్నారు. యుఎఇ భారత్‌కుమూడో అతిపెద్ద వాణిజ్య భాగస్వామి అని అన్నారు. ఈబంధం మరింత ముందుకు తీసుకెళ్లడంలో అబూదాబి, దుబాయిల్లో ఉన్న ప్రవాస భారతీయులేనన్నారు. తాను ఎప్పుడు యుఎఇ అధ్యక్షుడు మహ్మద్ బిన్ జాయేద్‌ను కలిసినా మిమ్మల్ని ఎంతో అభినందిస్తారని, యుఎఇ అభివృద్ధిలో మీ పాత్ర ఎంతో ఉందని చెపుతున్నారని అన్నారు. భారత్, యుఎఇలమధ్య బంధం మరింత పటిష్టం కావడానికి అధ్యక్షుడుఎంబీజెడ్ సహకారం కూడా ఎంతో ఉందన్నారు. యుఎఇ దేశ అత్యున్నత గౌరవ పురస్కారం తనకు ఇచ్చిందని, ఈ గౌరవం అంతా మీవల్లనే నాకు దక్కిందని ప్రవాసభారతీయులనుద్దేశించి పేర్కొన్నారు. యునైటెడ్‌అరబ్ ఎమిరేట్స్‌లో రెండురోజులపర్యటనకు వచ్చిన ప్రధానిమోడీ జాయేద్ స్పోర్ట్స్ సిటీ స్టేడియంలో వేలాదిగా హాజరయిన ప్రవాసభారతీయులనుద్దేశించి ప్రసంగించారు. భారత్‌లోని వివిధ రాష్ట్రాలనుంచి ఇక్కడకు ఉద్యోగార్థులుగా వచ్చారని అయితే వారందరూ సమిష్టిగా ఒక్కటిగానే కొనసాగుతున్నారని అదే భారత్ యుఎఇ దోస్తీకి నిదర్శనమని అన్నారు. భారత్ యుఎఇ దోస్తీ జిందాబాద్ అని అన్నారు. 2015లో యుఎఇకి వచ్చిపుడు ఆనాటి దౌత్యబంధం వేరని, యువరారాజుఅధ్యక్షుడు ఎయిర్‌పోర్టుకువచ్చి తనను స్వాగతించారని, ఆనాటి సంఘటనను తాను ఎప్పటికీ మరిచిపోలేనన్నారు. నేడు సైతం యుఎఇ అధ్యక్షుడు బిన్‌జాయేద్ ఎయిర్ పోర్టుకువచ్చి సాదర స్వాగతంపలికారని అన్నారు. 20న15లో తాను అబూదాబిలో ఒక దేవాలయం నిర్మించాలన్న ప్రతిపాదనను చేసానని, వెంటనే ఆయన స్థలం కూడా ఇచ్చేందుకు అంగీకరించారని, అందువల్లనే నేడు బిఎపిఎస్ దేవాలయాన్ని నిర్మించుకోగలిగామని అన్నారు. నేడు ప్రతిఒక్క భారతీయుడి లక్ష్యం దేశాన్ని 2047కల్లా అభివృద్ధిచెందిన దేశంగా మార్చాలన్నదేనని దేశ ఆర్థికప్రగతి శరవేగంతో మారుతోందని, ప్రపంచంలోనే పాల ఉత్పత్తిలో భారత్ అగ్రగామిగా ఉందని అన్నారు.





## కెసిఆర్‌కు మేడిగడ్డ బలి

### ప్రాజెక్టు పేరుతో జేబులు నింపుకున్న కల్వకుంట్ల కుటుంబం

మంగళవారం పగిలిన మేడిగడ్డ పిల్లర్‌ను పరిశీలిస్తున్న సిఎం రేవంత్, తదితరులు

- నిర్మాణ సంస్థ చెప్పినా ఖాతరు చేయని బిఆర్‌ఎస్ ప్రభుత్వం: సిఎం రేవంత్
- కుంగిన బ్యారేజిని, పగుళ్లను పరిశీలించిన సిఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు
- డిజైన్, నిర్మాణం రెండింటిలోనూ అవకతవకలే
- లక్షకోట్లు వెచ్చించినా 98 వేల ఎకరాలకే అందుతున్న నీరు
- సిఎం, మంత్రులకు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చిన ఇన్‌చార్జి ఇఎన్‌సి

**మంథని - ప్రభాతవార్త:** తెలంగాణ రా ష్ట్రాన్నిన తొమ్మిదిన్నర సంవత్సరాల పాటు పాలించి కెసిఆర్ తుగ్లక్ పాలనను మరిపించాడని లక్షకోట్లు ఖర్చుచేసి కేవలంల 98వేల ఎకరాలకు సాగు >>2

## నన్ను చంపుతారా.. మీరుంటారా?

- అధికార పార్టీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడిన మాజీ సిఎం కెసిఆర్
- అసెంబ్లీ తర్వాత మేమూ మేడిగడ్డకు వెళ్తాం
- ఇక రాష్ట్ర ప్రయోజనాలపై పోరు ఆపం
- ఛలో నల్లగొండ సభలో మాజీ సిఎం కెసిఆర్
- బహిరంగసభకు హాజరుకాని మహిళలు

**నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** అటు గోదావరి, ఇటు కృష్ణాజలాల విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో తీర్మానం చేయడమే కాదు తెలంగాణకు రావాల్సిన సంపూర్ణమైన వాటా వచ్చేదాక బిఆర్‌ఎస్ కొట్లాడుతది అని బిఆర్‌ఎస్ అధినేత మాజీ సిఎంకెసిఆర్ తేల్చిచెప్పారు. >>7



నల్లగొండ బహిరంగ సభలో ప్రసంగిస్తున్న సిఎం కెసిఆర్. చిత్రంలో హరీష్, నామా

### నష్టపోయిన మంథని ప్రజలు
-మంత్రి శ్రీధర్‌బాబు



2లో

### పైనుండి కింది వరకు బ్యారేజీ కూలిపోయింది
కాళేశ్వరం ప్రాజెక్టుతో ఎవరికీ ఉపయోగం లేదు: మంత్రి ఉత్తమ్

### కాళేశ్వర దోపిడిని కప్పి పుచ్చుకోడానికే నల్లగొండ సభ



2లో

- కెసిఆర్‌కు కాలు విరిగితే నల్లగొండ సభకు ఎలా పోయిండు
- సభలో సత్యహరిశ్చంద్రునిలాగా మాట్లాడిన కెసిఆర్
- అవినీతిలో కెసిఆర్‌కు వాటా లేకపోతే నోరెందుకు మెదపరు?
- మేడిగడ్డలో మీడియాతో ముఖ్యమంత్రి రేవంత్


MARUTI SUZUKI ARENA

happy Valentine's Day

CAR THAT DRIVES YOUR HEART.
BRING HOME YOUR NEW CAR AND GO ON A LONG DRIVE WITH YOUR LOVED ONE.



BIG SAVINGS
WAGONR ₹59 000* ALTO K10 ₹59 000* S-PRESSO ₹59 000* SWIFT ₹44 000*
DZIRE ₹30 000* CELERIO ₹59 000* EECO ₹29 000*
GOLD COIN ^1gm Gold Coin
SCAN TO CHAT WITH US

WAGONR ALTO K10 S-PRESSO ERTIGA BREZZA SWIFT DZIRE CELERIO EECO

E-BOOK TODAY AT WWW.MARUTISUZUKI.COM OR VISIT YOUR NEAREST MARUTI SUZUKI DEALERSHIP. Black glass on the vehicle is due to lighting effect.

MARUTI SUZUKI AUTHORISED DEALERS: TELANGANA STATE: VARUN: (NIZAMBAD) CALL: 8462236236, (KARIMNAGAR) CALL: 0878- 2950555. PAVAN: (NALGONDA) CALL: 8790902131. SRI JAYARAMA: (MEHABUBNAGAR) CALL: 8096998841. WIN MOTORS: (WARANGAL) CALL: 8688828002. ADARSHA: (KARIMNAGAR) CALL: 9133308022, (WARANGAL) CALL: 7799790501. E-OUTLETS: ADARSHA: (MANCHERIAL) CALL: 8886006633, (NIRMAL) CALL: 9133307720, (JAGITYAL) CALL: 8886776633, (GODAVARIKHANI) CALL: 8886556633, (ADILABAD) CALL: 7799784536, (JANGAON) CALL: 8886256633, (SIDDIPET) CALL: 9581656633. VARUN: (KAMAREDDY) CALL: 9966111132, (ARMUR) CALL: 9052022990, (KOTTAGUDEM) CALL: 9885260333. PAVAN: (MIRYALAGUDA) CALL: 8790902154, (KODADA) CALL: 8790902135. SRI JAYARAMA: (SHADNAGAR) CALL: 8096998841, (WANAPARTHY) CALL: 8096998841. MITHRA AUTO: (KHAMMAM) CALL: 8886063524. SAI SERVICE: (ZAHEERABAD) CALL: 7331168888.

*Terms & Conditions apply. Offers applicable on selected models. Car models and accessories shown may vary from the actual product. Images used are for illustration purposes only. Gold Coin Offer Applicable on Swift and Wagon R till 29th February 2023.



# ప్రపంచంలో మూడో అతిపెద్ద హిందూ దేవాలయం

నేడు ప్రారంభించనున్న ప్రధాని మోడీ

**అబూదాబి, ఫిబ్రవరి 13:** ప్రపంచంలోనేమూడో అతిపెద్ద హిందూ దేవాలయాన్ని ప్రధానిమోడీ యునైటెడ్ ఎమిరేట్స్‌లో పారంబి స్తున్నారు. స్వామినారాయణ్‌సంస్థాన్‌ట్రస్టు నిర్మించిన ఈ హిందూ దేవాలయాన్ని ప్రధాని మోడీ బుధవారం ప్రారంభించనున్నారు. సుమారు 700 కోట్ల వ్యయంతో ఈ హిందూ దేవాలయం నిర్మించారు. ప్రధాన దేవాలయంలో స్వామినారాయణ్, అక్షర్ పురుషోత్తమ్, రాధాకృష్ణ, రామా సీత, లక్ష్మణ, హనుమాన్, శివపార్వతి, గణేశ, కార్తికేయ, పద్మావతి వెంకటేశ్వర, జగన్నాథ్, అయ్యప్పదేవుళ్ల విగ్రహాలున్నాయి. 27 ఎకరాల విస్తీర్ణంలో లబూ మురీఖాహ్‌వద్ద ఈ దేవాలయం నిర్మించారు. షేక్‌జాయేద్ హైవేపైనే అత్యంతప్రతిష్టాత్మకంగా నిర్మించారు. మధ్యప్రాచ్యంలో మొట్టమొదటి సాంప్రదాయక హిందూ దేవాలయంగా ఈ మందిరం నిలుస్తోంది. 1997లో బిఎపిఎస్ హిందూ మందిర్ పనులు సంస్థప్రముఖ్ స్వామి మహరాజ్ యుఎఇ పర్యటనలో అంకురార్పణ జరిగింది. 2015లోనే యుఎఇ ప్రభుత్వం మందిర నిర్మాణానికి భూమిని కేటాయించింది. 2018 ఫిబ్రవరిలో బిఎపిఎస్ ప్రతినిధులు షేక్‌మొహ్మద్‌ను, భారత ప్రధాన మంత్రిని అధ్యక్షభవనంలో కలిసారు. ఆ తర్వాత 2018 ఫిబ్రవరి 11వ తేదీ భూమిపూజతో మందిర పనులుప్రారంభం అయ్యాయి. ఈ మందిరం 108 అడుగుల ఎత్తు, 262 అడుగుల పొడవు ఉంటుంది. 180 అడుగుల వెడల్పుతో నిర్మించారు. వివిధ మందిరాలకు డోమ్‌లు, ఏడు శిఖరాలు కూడా ఉన్నాయి. 402 పిల్లర్లు ఉన్నాయి. భారత్‌కు చెందిన శిల్పకళా నిపుణులు చెక్కిన విధంగా ఈ మందిరం నిర్మాణం జరిగింది. 25వేల ఘనపు రాయిని వినియోగించారు. ప్రధాని మోడీ తన రెండురోజుల పర్యటనలో అబూదాబిలోను, దుబాయిలోను ఉంటున్న ప్రవాస భారతీయులనుద్దేశించి ప్రసంగిస్తారు. అలాగే దుబాయిలోనే జరిగే ప్రపంచ అంతర్ ప్రభుత్వాల సదస్సులో గౌరవ అతిథిగా మోడీ హాజరవుతారు. ప్రధాని హోదాలో మోడీ యుఎఇని సందర్శించడం ఇది ఏడోసారి. దుబాయ్ అధ్యక్షుడు షేక్ మహ్మద్‌బిన్ జాయేద్‌తో పాటు ఇతర ఉపాధనయక్షులతోకూడా సమావేశం అవుతారు.

# కెసిఆర్‌కు మేడిగడ్డ బలి

>> నీరు అందించటంతో పాటు యేడాదికి వడ్డీ కరెంటు బిల్లులు రూ.25వేల కోట్లు ఖర్చుచేస్తుంటే దీనిని ఏమంటారని ప్రజల సొమ్మును ప్రాజెక్టుల పేరుతో కల్వకుంట్ల కుటుంబం జేబులు నింపుకుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మేడిగడ్డ బ్యారేజీలో జరిగిన కుంగుబాటును పగుళ్లను చూపటానికి రాష్ట్రంలోని మంత్రులను, ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను ప్రభుత్వం మేడిగడ్డ బ్యారేజీని పరిశీలించే ఏర్పాట్లు చేసింది. ఈ సందర్భంగా మేడిగడ్డ బ్యారేజీలోని పగుళ్లను కుంగుబాటును వారు పరిశీలించారు. అనంతరం ఇంఛార్జ్ ఇన్‌ఎన్‌సి సుధాకర్‌రెడ్డి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వార ముఖ్యమంత్రి కి మంత్రులకు, ఎమ్మెల్యేలకు ప్రాజెక్టు గురించి వివరించారు . ఈ సందర్భంగా ముఖ్యమం త్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయిన విషయాన్ని నిరా ్మణ సంస్థ అయిన ఎల్‌అండ్‌టి వారు 2020లో అప్పటి ప్రభుత్వం దృష్టికి తీసుకవచ్చినను వరు పట్టించుకోలేదన్నారు. గత ప్రభుత్వం ఇక్కడి ఎవరిని రానీయలేదని పాకిస్తాన్ బార్డర్‌లా మార్చారన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణములో లోపంతో పాటు డిజైన్‌లో కూడలోపం ఉందని అన్నారు.ఉందని ఆనాటి ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు ప్రపంచంలోనే అత్యద్భుతమని చెప్పుకుందని మేడిగడ్డ ప్రాజెక్టు లోపలికి వెలితే మేడిపండులాగా ఉందని ఆయన అన్నారు. ప్రస్తుతం ప్రాజెక్టు ద్వార 98వేల ఎకరాలకు మాత్రమే సాగునీరు అందుతుందని ఈ ప్రాజెక్టుపైన చేసిన అప్పులకు వడ్డీ, కరెంటు బిల్లులు అన్ని కలుపుకుని సంవత్సరానికి రూ.25వేల కోట్లు ఖర్చు అవుతుందని ఇంకాప్రాజెక్టు పూర్తి స్థాయిలో కావాలంటే రూ.2.50లక్షల కోట్లు ఖర్చుచేయాల్సి వస్తుందని ఇంజీనిరింగ్ అధికారులు అంచనాలు వేశారని ఆయన అన్నారు. ప్రాజెక్టు పూర్తి అవుతే 19లక్షల 63 వేల ఎకరాలకు మాత్రమే సాగునీరు అందుతుందని అంతవరకే ప్రాజెక్టు డిజైన్‌చేశారని ఆయన అన్నారు. అనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపాదించిన తుమ్మడిహెట్టి వద్ద గోదావరి ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు నిరా ్మణం జరుగుతే రూ.36.250 కోట్లతో పూర్తి అయ్యేదని కేవలం కమీషన్ల కోసమే కెసిఆర్ రీడిజైన్ పేరుతో లక్షకోట్లతో ప్రాజెక్టు నిర్మాణం చేశారని దీని పేరుతో రాష్ట్ర ప్రజలసొమ్మును దోచుకు తిన్నారని ఆయన అన్నారు. మేడిగడ్డ ప్రాజెక్టు పూర్తిగా పనికి రాకుండా పోయిందని దీనిని ఏవిధంగా మరమ్మత్తులు చేసే అవకాశం లేదని పూర్తిగా తిరిగి నిర్మాణం చేపటాల్సి ఉంటుందన్నారు. మేడిగడ్డ ప్రాజెక్టుపైన విజిలెన్సు అధికారులు పూర్తి స్తాయిలో విచారణ జరిపారని వారు తుది నివేదికను ప్రభుత్వానికి అందించిన తరువాత దొషులు ఎంతటివారైన వారిని ఉపేక్షించేది లేదన్నారు లక్షల కోట్ల ప్రజాదనాన్ని దుర్వినియోగానికి పాల్పడిన వారు దానికి భాద్యులైన వారిని ప్రజల ముందుదోషిగా నిలబెడుతామన్నారు. ప్రజల్లో ఉన్న అనుమానాలను నివృత్తి చేయటానికే తమ ప్రభుత్వం మీడియాతో పాటు ఎమ్మెల్యేలను తీసుకరావటం జరిగిందని బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు వారి అవినీతి ఎక్కడ బయటపడుతుందోనని మేడిగడ్డకు రాలేదు, అసెంబ్లీకి ఎందుకు రాలేదు సాగునీటిపైన చర్చకు ఎందుకు రాలేదని నల్లగొండకు ఎందుకు పోయాడన్నారు. ప్రజల దృష్టిలో పడకుండా నల్లగొండ సభ పెట్టాడని ఆయన అన్నారు. సాగునీటిపైన తమ ప్రభుత్వం ప్రజల ముందు శ్వేత పత్రం విడుదల చేశామన్నారు. అవినీతి ఎక్కడ బయపడుతుందోనని భయంతో నల్లగొండలో కెఆర్‌ఎంబి పైన సభపెట్టాడని ఆయన అన్నారు. ఈ మేడిగడ్డ బ్యారేజీ సందర్శనకు ముఖ్యమంత్రితోపాటు స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు, ఇరిగేషన్‌మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్కతో పాటు పలువురు మంత్రులు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు రాష్ట్ర స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## సౌరవిద్యుత్‌కు భారీ ప్రోత్సాహకాలు

### పిఎం సూర్యఘర్ బిజిలి విముక్త్ పథకాన్ని ప్రారంభించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** దేశంలో సౌరవిద్యుత్‌నుప్రోత్సహించడంతోపాటు సుస్థిర ప్రగతిని సాధించేందుకుప్రధాని మోడీ మంగళవారం కొత్త పథకాన్ని ప్రారంభించారు. పిఎంసూర్యఘర్‌ముఫ్త్ బిజిలి యోజన పథకం ప్రారంబిస్తూ దీనివల్ల కోటి కుటుంబాలకు 300 యూనిట్లవరకూ మేలు జరుగుతుందని ప్రకటించారు. ఈ ప్రాజెక్టుకు సుమారు 75 వేల కోట్లు అవసరం అవుతాయని కూడా ప్రకటించారు. సుస్థిర అభివృద్ధి, ప్రజల జీవనశైలిలో సులభతర మార్పులు తెచ్చేందుకుగాను పిఎం సూర్యఘర్‌ముఫ్త్‌బిజిలి యోజన పథకం ప్రారంభిస్తున్నామని, ఈ పథకం కింద 75 వేలకోట్లు వ్యయంచేస్తున్నట్లుతెలిపారు. అంతేకాకుండా ఈపథకంద్వారా 300 యూనిట్లవరకూ ఉచిత విద్యుత్తును ప్రతినెలా కోటి కుటుంబాలకు ప్రయోజనం కలుగుతుందని అన్నారు. ఆశాజనకంగా సబ్సిడీలు కూడా ఇందుకు సంబంధించి నేరుగాప్రజల బ్యాంకు ఖాతాలకే జమఅవుతాయని, అంతే కాకుండా అత్యంత తక్కువవడ్డీకే బ్యాంకు రుణాలుకూడా అందుతాయని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈపథకం వల్ల ఎవ్వరికీ భారంఉండదని మోడీ అన్నారు.

**SINGAM KUIL GREEN TUESDAY**
DrawDate on:13/02/24

DAY - SINGAM SERIES Dr No:226
1st Prize Rs.100000/- 319517
2nd Prize Rs.7000/- 70632
3rd Prize Rs.3500/-
01613 18635 27658 40470 42624
55646 59663 72411 74883 93668
4th Prize Rs.200/-
0162 2784 2927 3192 5019 5645 5655
6694 8071 8542
5th Prize Rs.100/-
1044 1437 3162 3310 3482 3776 4293
5058 5347 9257
6th Prize Rs.50/-
0039 1820 3005 5061 6273 8283 9485
0222 1951 3089 5066 6304 8284 9518
0331 2101 3108 5180 6343 8437 9572
0365 2240 3230 5481 6467 8554 9628
0535 2277 3262 5558 6772 8684 9679
0566 2621 3617 5626 6904 8835 9777
0753 2645 3676 5653 7152 8862 9823
0761 2652 3805 5942 7154 8923 9896
1090 2667 4091 5943 7485 8957 9903
1373 2683 4187 5983 7682 8973 9916
1426 2714 4196 6051 7686 9068
1460 2754 4270 6062 7939 9179
1536 2775 4324 6127 7994 9261
1675 2797 4656 6162 8048 9341
1726 2895 4675 6222 8206 9484

DAY - KUIL SERIES Dr No:226
1st Prize Rs.100000/- 441171
2nd Prize Rs.7000/- 45915
3rd Prize Rs.3500/-
15101 37943 39449 39599 40172
67841 73036 92816 93863 99460
4th Prize Rs.200/-
0222 2648 3379 4076 4802 5473 5808
7966 8481 9655
5th Prize Rs.100/-
0471 1201 2455 2554 2863 3041 3113
3781 5430 5846
6th Prize Rs.50/-
0070 1434 2569 3896 5438 7049 9138
0190 1438 2612 3967 5464 7059 9181
0235 1513 2726 4039 5698 7076 9360
0246 1528 2781 4086 5700 7207 9441
0404 1702 2814 4129 5892 7209 9448
0463 1844 2838 4434 5995 7338 9490
0547 1939 3005 4510 6079 7494 9784
0649 1945 3061 4568 6105 7497 9785
0661 1979 3128 4625 6136 7834 9865
0979 1990 3213 4938 6159 7872 9973
1121 2142 3343 4953 6328 8112
1246 2147 3383 4976 6330 8114
1248 2226 3512 5221 6383 8543
1320 2389 3561 5261 6837 8596
1414 2498 3669 5386 6964 9003

**ROSA DEAR SUPER TUESDAY**
DrawDate on:13/02/24

DAY - ROSA SERIES Dr No:226
1st Prize Rs.100000/- 978686
2nd Prize Rs.7000/- 08577
3rd Prize Rs.3500/-
01048 35480 41460 65568 70262
71918 72144 80664 93456 96117
4th Prize Rs.200/-
1067 1342 1689 2276 2712 3142 3251
3742 6570 7024
5th Prize Rs.100/-
1268 2165 3103 4813 4960 5231 5451
5656 6188 8813
6th Prize Rs.50/-
0074 1933 3477 4361 5441 7288 8545
0393 2119 3495 4370 5543 7353 8630
0450 2219 3507 4434 5547 7544 8666
0574 2408 3539 4526 5640 7560 8783
0603 2492 3585 4608 5686 7714 8829
0653 2644 3623 4779 5691 7798 9077
0734 2868 3633 4820 5869 7899 9305
0951 2929 3642 4882 6337 8084 9349
0963 2936 3736 4920 6340 8148 9429
1041 3166 3820 5188 6431 8155 9806
1137 3183 3870 5201 6496 8158
1488 3207 3883 5211 6729 8183
1735 3396 3981 5262 6991 8345
1884 3449 4017 5364 7053 8418
1900 3469 4124 5387 7256 8542

DAY - DEAR SERIES Dr No:226
1st Prize Rs.100000/- 547399
2nd Prize Rs.7000/- 89260
3rd Prize Rs.3500/-
06529 13718 19597 22175 35177
38222 48596 58398 73663 84659
4th Prize Rs.200/-
0129 1313 1687 2566 2814 4445 5158
5344 8133 9359
5th Prize Rs.100/-
0005 0024 1870 1947 3268 5095 9228
9743 9812 9866
6th Prize Rs.50/-
0107 1441 3063 4715 5994 7900 9235
0140 1536 3110 4733 6025 7972 9358
0266 1606 3129 4791 6168 8029 9399
0292 1742 3283 5004 6188 8094 9451
0579 2049 3417 5035 6223 8152 9607
0592 2078 3660 5242 6288 8183 9663
0627 2188 3799 5307 6356 8255 9682
0633 2203 4005 5598 6498 8444 9797
0651 2307 4174 5606 6688 8499 9858
0656 2491 4225 5619 6808 8705 9948
0719 2535 4320 5701 6840 8949
0961 2654 4322 5768 7236 8969
1033 2699 4337 5778 7321 8991
1230 2705 4401 5871 7461 9109
1238 2784 4510 5907 7766 9163

**THANGAM VAIRAM CHANCE TUESDAY**
DrawDate on:13/02/24

DAY - THANGAM SERIES Dr No:226
1st Prize Rs.100000/- 136322
2nd Prize Rs.7000/- 37396
3rd Prize Rs.3500/-
06411 12401 13377 33478 55084
56698 72596 75075 80666 82901
4th Prize Rs.200/-
0902 2753 2886 2953 3270 5864 6264
6367 6483 9326
5th Prize Rs.100/-
0060 1717 3109 3647 4944 7222 8093
8835 9189 9248
6th Prize Rs.50/-
0121 1198 2342 4591 6848 7718 9139
0131 1237 2550 4719 6953 7822 9145
0208 1282 2629 4752 6997 8177 9173
0280 1423 2861 4880 7043 8246 9213
0324 1430 3281 4923 7094 8324 9323
0440 1654 3700 5105 7121 8406 9412
0461 1672 3733 5116 7150 8489 9567
0465 1711 3769 5333 7157 8493 9753
0596 1765 3889 5480 7179 8634 9883
0780 1836 3955 5640 7241 8775 9984
0827 1897 3995 5731 7295 8831
0895 2056 3996 5832 7349 8915
0918 2090 4019 5846 7648 8942
0947 2158 4245 5937 7652 8965
1159 2198 4487 6078 7708 9028

DAY - VAIRAM SERIES Dr No:85
1st Prize Rs.50000/- 824459
2nd Prize Rs.7000/- 84849
3rd Prize Rs.3500/-
04326 07522 08407 17634 50738
61808 69833 76559 80057 94286
4th Prize Rs.200/-
0769 1741 2072 3443 4038 5682 6189
6931 7211 7606
5th Prize Rs.100/-
0203 1107 1142 2676 7691 8749 9218
9289 9378 9465
6th Prize Rs.50/-
0162 1924 3053 4463 5729 6768 9024
0216 1935 3105 4485 5777 6787 9104
0383 2018 3344 4726 5824 6799 9225
0536 2210 3369 4783 5999 7282 9338
0650 2215 3397 4827 6030 7831 9339
0719 2354 3603 4883 6070 7858 9698
0885 2475 3659 4908 6135 7880 9756
0973 2490 3749 4934 6155 7905 9795
0976 2570 3794 5099 6196 7947 9942
1039 2720 3940 5193 6234 7956 9996
1061 2731 4085 5268 6325 8152
1100 2909 4150 5388 6381 8265
1191 2951 4250 5580 6439 8449
1504 2966 4312 5665 6515 8525
1821 3049 4392 5717 6540 8933

**NALLANERAM MANI CHANCE TUESDAY**
DrawDate on:13/02/24

DAY - NALLANERAM SERIES Dr No:226
1st Prize Rs.50000/- 233385
2nd Prize Rs.7000/- 51690
3rd Prize Rs.3500/-
03648 06853 23061 23890 51462
58842 61564 63612 69951 84083
4th Prize Rs.200/-
0770 0926 3594 5069 5176 5782 6064
6588 7778 8432
5th Prize Rs.100/-
1194 1644 2778 3134 4295 4555 5354
6918 9591 9648
6th Prize Rs.50/-
0023 1874 3344 5115 6258 7823 9316
0160 1940 3369 5268 6341 8037 9317
0440 1990 3397 5431 6487 8059 9380
0458 2007 3427 5550 6580 8113 9521
0522 2437 3448 5589 6584 8141 9564
0685 2464 3537 5645 6599 8154 9685
0863 2622 3685 5754 6751 8249 9695
1066 2767 3743 5785 6933 8498 9749
1115 2794 3847 5797 7006 8545 9934
1219 2907 3929 5822 7179 8625 9935
1597 2925 4189 5924 7300 8776
1686 3096 4803 6108 7387 8838
1785 3211 4836 6124 7430 8888
1833 3238 4984 6194 7750 8993
1857 3323 5107 6219 7792 9221

DAY - MANI SERIES Dr No:85
1st Prize Rs.50000/- 719386
2nd Prize Rs.7000/- 21930
3rd Prize Rs.3500/-
08536 14739 18354 39617 48231
59331 60619 74729 88944 92194
4th Prize Rs.200/-
0057 0600 0755 3268 3328 3957 4797
5001 6177 7663
5th Prize Rs.100/-
0098 0594 1125 2504 2667 7425 7580
8344 8819 9570
6th Prize Rs.50/-
0127 1383 3399 4540 6025 7265 9047
0142 1420 3476 4649 6231 7638 9085
0233 1509 3573 4707 6283 7699 9229
0294 1680 3575 4735 6365 7919 9234
0596 1716 3595 4814 6386 7967 9274
0632 1717 3726 4933 6523 8004 9592
0729 1753 3799 5081 6529 8148 9813
0774 1996 3924 5106 6657 8396 9831
0863 2332 3967 5174 6690 8514 9864
0899 2355 4024 5178 6734 8679 9892
0986 2361 4070 5197 6793 8702
1204 2396 4285 5285 6852 8840
1256 2760 4361 5860 6853 8890
1359 2858 4415 5942 6998 8962
1381 2984 4468 6024 7204 8987

**KUMARAN VISHNU MOON TUESDAY**
DrawDate on:13/02/24

DAY - KUMARAN SERIES Dr No:226
1st Prize Rs.50000/- 638540
2nd Prize Rs.7000/- 53572
3rd Prize Rs.3500/-
19140 24262 26608 28428 60602
63409 69132 79379 93748 94064
4th Prize Rs.200/-
2463 4207 5399 6182 6307 6959 7763
8108 9619 9620
5th Prize Rs.100/-
3867 4381 4663 4850 4993 6043 6251
8092 8889 9225
6th Prize Rs.50/-
0004 1630 3452 4399 5602 6462 8498
0112 1638 3453 4516 5676 6539 8695
0445 1657 3477 4532 5678 6789 8750
0448 2177 3486 4617 5698 6792 8827
0643 2224 3490 4619 5709 6838 9033
0783 2394 3506 4679 5839 6925 9400
0971 2476 3537 4681 5935 6970 9573
1027 2569 3709 4700 6031 7152 9709
1132 2879 3726 4728 6042 7192 9765
1137 2892 3837 4780 6044 7492 9942
1213 3105 3838 4822 6067 7568
1304 3164 3843 5186 6072 7671
1313 3274 3896 5259 6203 7715
1447 3358 4315 5389 6211 8178
1495 3423 4396 5583 6450 8276

DAY - VISHNU SERIES Dr No:226
1st Prize Rs.50000/- 836219
2nd Prize Rs.7000/- 53735
3rd Prize Rs.3500/-
12105 12139 14583 21758 77649
81012 81312 83956 84799 98452
4th Prize Rs.200/-
0867 1035 1155 1360 2571 3424 6534
6981 9554 9748
5th Prize Rs.100/-
1694 1782 2516 3880 4325 4592 4674
6765 8742 9101
6th Prize Rs.50/-
0118 1764 3197 4771 6482 7687 8828
0225 1811 3299 5064 6520 7947 8839
0444 1843 3639 5691 6805 8027 8874
0712 1977 3663 5750 6838 8161 9142
0733 1990 4054 5799 6841 8298 9250
0825 2002 4186 5820 6931 8389 9341
0877 2290 4300 5951 6972 8395 9384
1228 2363 4303 5978 7060 8414 9655
1277 2398 4328 6014 7171 8478 9669
1324 2467 4359 6027 7310 8514 9800
1634 2570 4384 6166 7326 8642
1656 2628 4403 6299 7424 8645
1662 2651 4469 6300 7425 8671
1711 2847 4615 6451 7442 8693
1721 2937 4638 6464 7491 8721

**SWARNALAXMI LION CORAL TUESDAY**
DrawDate on:13/02/24

SWARNALAXMI SERIES Dr No:226
1st Prize Rs.50000/- 169135
2nd Prize Rs.7000/- 71116
3rd Prize Rs.3500/-
14707 25676 36962 47428 58603
69532 71686 82627 93149 93603
4th Prize Rs.200/-
1400 1881 2751 3363 3633 4154 7333
7524 8989 9337
5th Prize Rs.100/-
1059 1316 2856 5246 7058 7227 7749
8137 8287 8292
6th Prize Rs.50/-
0054 1190 2670 3898 5618 7254 9346
0079 1212 2681 4161 5731 7325 9373
0083 1714 2819 4173 5778 7484 9481
0293 1745 2975 4192 5928 7494 9513
0442 1820 2980 4262 5945 7812 9550
0562 1848 2997 4370 5961 8007 9645
0581 1931 3058 4505 5988 8053 9723
0597 1945 3163 4557 6048 8381 9922
0680 1951 3183 4708 6446 8604 9953
0744 2305 3254 4872 6622 8621 9959
0759 2311 3352 4905 6661 8690
0769 2443 3353 4972 6682 8860
0929 2506 3468 5110 6952 8916
0966 2555 3789 5165 7043 8991
1070 2665 3842 5575 7251 9211

DAY - LION SERIES Dr No:85
1st Prize Rs.50000/- 824817
2nd Prize Rs.7000/- 68146
3rd Prize Rs.3500/-
13686 24542 35787 46803 57607
68987 79662 81319 81994 92829
4th Prize Rs.200/-
0687 1055 1757 2055 3345 3725 4100
5511 7126 8405
5th Prize Rs.100/-
0576 1629 3532 4102 4522 5597 5924
6558 7548 9542
6th Prize Rs.50/-
0162 1236 2290 3943 5619 7782 8775
0228 1238 2538 4035 5628 7853 8827
0371 1364 2628 4109 5702 7860 8935
0431 1390 2726 4123 5907 7874 9146
0669 1403 2864 4392 6040 8015 9356
0703 1640 2936 4435 6276 8117 9700
0867 1660 2980 4465 6348 8159 9790
0956 1675 3117 4502 6387 8168 9870
1000 1760 3237 4681 6436 8171 9891
1001 1984 3307 5052 6547 8197 9938
1020 2089 3557 5175 6706 8259
1090 2111 3558 5252 6793 8368
1130 2176 3592 5257 6986 8398
1162 2208 3729 5424 7267 8420
1180 2218 3855 5603 7605 8458



మేడిగడ్డ వద్ద మీడియాతో మాట్లాడుతున్న మంత్రి శ్రీధర్‌బాబు. చిత్రంలో సిఎం రేవంత్, మంత్రులు ఉత్తమ్, సీతక్క, పలువురు ఎమ్మెల్యేలు

# నష్టపోయిన మంథని ప్రజలు

## ఐటి మంత్రి శ్రీధర్‌బాబు

**మంథని - ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తిగా మంథని నియోజకవర్గంలో జరిగిందని దీనిలో భాగంగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు నిర్మించారని వీటికోసం మా రైతులు వేల ఎకరాలను వదులుకోవల్సి వచ్చిందని వారి త్యాగాలకు నేడు విలువ లేకుండా పోయిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. మంగళవారం మేడిగడ్డ బ్యారేజీని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తిగా అవినీతి మయంగా జరిగిందని నిర్మాణ దశ నుండి ప్రాజెక్టు పూర్తిఅయ్యేవరకు మంథని నియోజకవర్గ ప్రజలు అన్నివిధాలుగా నష్టపోయారని ముఖ్యంగా పంటపొలాలు ఇచ్చి త్యాగం చేసిన వారి త్యాగాలు నేడు విలువ లేకుండా పోయిందని అవినీతి మయంగా నిర్మాణం చేపిన ప్రాజెక్టు 5సంవత్సరాల లోపు కూలీపోయిందన్నారు. ఆనాటి పాలకులు అవినీతికి పాల్పడి ప్రజల సొమ్మును అడ్డగోలుగా దోచుకున్నారని ఆయన అన్నారు. నేడు మేడిగడ్డ బా ్యరేజీ పైనుండి కింది వరకు పగుళ్లు చూపాయిని ఇది ఏమాత్రం ఉపయోగంలోకి రాదని దీనికి భాద్యులు ఎంతటి వారైనా తమ ప్రభుత్వం ఊపేక్షించదన్నారు. బ్యారేజీ కింది బాగంలో సిమెంటు దిమ్మెలే పూర్తిగా కూలిపోయి ఇనుప రాడ్లు బయటపడ్డాయని ఆయన అన్నారు. వీటిని మరమ్మత్తులు చేయాలంటే వేల కోట్లు ఖరు ్చచేయాల్సి వస్తుందని ఆయన అన్నారు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రతిపాదించిన తుమ్మడిహెట్టి వద్ద ప్రాణహిత చెవేళ్ల ప్రాజెక్టును నిర్మాణం చేసి ఉంటే నేడు ఈ పరిస్థితి ఉండేది కాదన్నారు. విజిలెన్సు నివేదకలో గత ప్రభుత్వం అవినీతి అంతా బయటపడిందన్నారు. ప్రస్తుతం మేడిగడ్డ బ్యారేజీలోని 19,20,21,22 పిల్లర్లు పూర్తిగా డ్యామేజ్ అయ్యాయని వీటిని తొలగించి తిరిగి నిర్మాణం చేయాల్సిన పరిస్థితి ఉందని నేషనల్‌డ్యాం సెకూ ్యరీటి అధికారులు నివేదిక ఇచ్చారని ఆయన అన్నారు.

# పైనుండి కింది వరకు బ్యారేజీ కూలిపోయింది

## కాళేశ్వరం ప్రాజెక్టుతో ఎవరికి ఉపయోగం లేదు: మంత్రి ఉత్తమ్

**మంథని - ప్రభాతవార్త:** మేడిగడ్డ ప్రాజెక్టు పూర్తిగా అవినీతిమయంగా మారటంతో పాటు నాసిరకం పనులు జరుగటంతో మేడిగడ్డ బ్యారేజీపైనుండి కింది పునాదుల వరకు కూలిపోయిందని లక్షల కోట్ల ప్రజాదనం అవినీతి పరుల మయం అయిందని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం మేడిగడ్డ బ్యారేజీ సందర్శనకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మం త్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తిగా అవినీతి మయంగా మారిందని దీనివలన ఒక్క ఎకరాకు కూడా సాగునీరు సక్రమంగా అందటం లేదన్నారు. ఈ ప్రాజెక్టుకు ప్రతి సంవత్సరం రూ.25వేల కోట్ల విద్యుత్ బిల్లులు చెల్లించాల్సి ఉంటుందని ఈ ప్రాజెక్టు పూర్తి కావటానికి రూ.2.50లక్షల కోట్ల వ్యయం ఖర్చుఅవుతుందని ఇంజనీరింగ్ అదికారులు అంచనాలు వేశారని అంత ఖర్చుచేసినా కేవలం 19లక్షల 63వేల ఎకరాలకు మాత్రమే సాగునీరు అందించటానికి దీనికి సామర్థ్యం ఉందన్నారు. గత ముఖ్యమంత్రి కాళేశ్వరం ప్రాజెక్టు ద్వార కోటి ఎకరాలకు సాగునీరు అందిసా ్తమి తప ్పడు ప్రచారాలు చేసి ప్రజలను మోసం చేశాడని ఆయన అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పైన తాము అసెంబ్లీలో శ్వేత పత్రం విడుదల చేస్తామని దీనిపైన చర్చింటానికి ప్రతిపక్ష నాయకుడు కెసిఆర్ అసెంబ్లీకి రావటానికి భయపడుతున్నాడని ఆయనన అన్నారు. దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి కాళేశ్వరం ప్రాజెక్టుపైన చర్చించాలన్నారు. మేడిగడ్డ బ్యారేజీపైన నేషనల్ డ్యాం సేఫ్టీ అధికారులు ఇచ్చిన నివేదకల్లో గద ప్రభుత్వ తప్పిదాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని ఆయన అన్నారు. తాము జరరిపించిన విజిలెన్సు విచారణలో పూర్తిగా దోషులు తేలిపోతారని త్వరలోనే దోషులపైన చర్యల ఉంటాయన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 14-02-2024, బుధవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, శుక్లపక్షం
పంచమి మ.12.10, రేవతి ఉ.10.42
వ.తె.5.38-7.09
దు.మ.12.07-12.53, ధనిష్ట కార్తె
శుభసమయం ఉ.9.30-10.10
రాహుకాలం-మ.12.00-1.30 వరకు

## వార్తాఫలం

**మేషం:** మీ మాటకు విలువ పెరుగుతుంది. ముఖ్యమైన వ్యవహారాలలో పురోగతి సాధిస్తారు.

**వృషభం:** బంధువులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. నూతన పరిచయాలు పెరుగుతాయి.

**మిథునం:** పనులలో ఆటంకాలు ఎదురైన సన్నిహితుల సాయంతో పూర్తి చేస్తారు. దైవదర్శనం.

**కర్కాటకం:** దూర ప్రాంతాల నుండి కీలక సమాచారం అందుకొంటారు. ఉద్యోగులకు అనుకూలంగా ఉంది.

**సింహం:** ఆరోగ్యం, వాహనాల విషయాల్లో నిర్లక్ష్యం తగదు. మానసిక ప్రశాంతత పొందుతారు.

**కన్య:** ఆర్థిక పరిస్థితులు అంతంతమాత్రంగా వుంటాయి. పనుల్లో జాప్యం జరుగుతుంది.

**తుల:** బంధువులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. విద్యా, ఉద్యోగావకాశాలు పొందుతారు.

**వృశ్చికం:** నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. సోదరుల నుండి శుభవార్తలు వింటారు.

**ధనుస్సు:** దూర ప్రాంతాల నుండి అరుదైన ఆహ్వానాలు అందుతాయి. భూ, గృహ యోగాలు పొందుతారు.

**మకరం:** ఆర్థిక ప్రగతి సాధిస్తారు. మీ మాటకు పలుకుబడి పెరుగుతుంది. వాహనయోగం.

**కుంభం:** ముఖ్య నిర్ణయాలలో జీవితభాగస్వామి సలహాలు తీసుకొంటారు. వస్తు కొనుగోలు.

**మీనం:** వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. ఉద్యోగులకు, స్వల్ప స్థాన చలనం వుండును.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# కాళేశ్వర దోపిడిని కప్పి పుచ్చుకోడానికే నల్లగొండ సభ

### కెసిఆర్‌కు కాలు విరిగితే నల్లగొండ సభకు ఎలా పోయిండు?

### సభలో సత్యహరిశ్చంద్రునిలాగా మాట్లాడిన కెసిఆర్

### అవినీతిలో కెసిఆర్‌కు వాటా లేకపోతే నోరెందుకు మెదపరు?

## మేడిగడ్డలో మీడియాతో ముఖ్యమంత్రి రేవంత్

**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి:** లక్షల కోట్ల ప్రజాధనాన్ని ఖర్చు పెట్టి గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టలను చేపడితే సంవత్సరాలు కూడా గడవకముందే కుంగిపోయాయని, బిఆర్‌ఎస్ నేతలకు కాళేశ్వరం పాపం తగిలిందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు మంత్రులు ధనసరి సీతక్క, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర రావు, పొన్నం ప్రభాకర్, ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని అంబట్‌పల్లి వద్ద గల బిఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన మేడిగడ్డ బ్యారేజ్ కుంగిన విధానాన్ని పరిశీలించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శనను పోలీసు నిర్బంధంతో ఆపిన రాహూల్ గాంధీతో కలిసి అప్పుడు సందర్శించినట్లు తెలిపారు. గత ప్రభుత్వం వారి లోపాలను బయట పడకుండా పోలీసు వారితో రాకపోకలను నిలిపి వేశారన్నారు. డ్యాం సేఫ్టి అధికారుల సూచనలతో మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విజిలెన్స్ ఎంక్వైరీ జరిగిందన్నారు. కాగ్, విజిలెన్స్ నివేదిక ద్వారా లక్ష కోట్ల కుంభకోణం జరిగినట్లు గుర్తించినట్లు సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర బడ్జెట్ సమావేశాలలో కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై చర్చ పెడుదామని అనుకున్నట్లు తెలిపారు. కానీ ప్రజల ముందు అవినీతి పరునిగా తెలుస్తదని కృష్ణ జలాలపై నల్లగొండలో కేసిఆరన సభ పెట్టినట్లు తెలిపారు. నల్లగొండ సభలో మాజీ సిఎం కేసిఆర్ సత్య హరిశ్చంద్రునిలా మాట్లాడారని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. సావునోట్ల తలపెట్టానని లక్ష ఒక్కసారి అబద్ధం చెప్పారన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రాజెక్టలతపై తీసుకువచ్చిన విధానాలు తప్పి కొట్టాలంటే వారు రాలేదన్నారు. కాళేశ్వరంపై అనుమానాలను నివృత్తి చేయడానికి బిఆర్‌ఎస్ నేతలను మేడిగడ్డకు రమ్మని ఆహ్వానించినట్లు తెలిపారు. ప్రజల సమస్యలను ప్రజాకోర్టులో చర్చించుకుందాం అంటే కాలు విరిగిందనీ రాలేదని, కాలు విరిగితే నల్లగొండ సభకు ఎలా వెళ్లారని సిఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. కాళేశ్వరంలో జరిగిన దోపిడిని కప్పి పుచ్చుకోవడానికే నేడు నల్లగొండ సభ పెట్టారని విమర్శించారు. తప్పులకు పాల్పడే వారికి ఎలాంటి తప్పులు కనబడవని అన్నారు. మేడిగడ్డ ఆగం అయ్యిందని, అన్నారం, సుందిళ్ల సున్నా అయిపోయాయని అన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అసెంబ్లీలో తీర్మాణం చేస్తే హరీష్ రావు ఎలా మద్ధతు ఇచ్చారని అన్నారు. తీర్మాణంలో లోపాలు ఉంటే మరి వారేందుకు రాలేదని ప్రశ్నించారు. ప్రజలకు మేలు జరిగే విధానాలకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంటుందన్నారు. ఇంతటి కుంభకోణాన్ని మీడియా ప్రతినిధులు ప్రజలకు చూపించాలన్నారు. కేసిఆర్ ప్పిటికైన అసెంబ్లీకి వచ్చి వారి సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. కృష్ణానది జలాలలో ఏనుగు పోయిందని తోక మాత్రమే మిగిలిందని విమర్శించారు. అన్ని పొరపాట్లకు కేసిఆర్ కారణమని, నీళ్లు నింపలేదు కాబట్టి మేడిగడ్డ బ్యారేజ్ ఇలా ఉందని, నీళ్లు నింపితే ఎప్పుడూ కుప్పకూలి పోతుందో తెలియదన్నారు. కేసిఆర్ చేసిన తప్పిదాలను తెలంగాణ ప్రజలు గుర్తిస్తున్నారని అన్నారు. కేసిఆర్ రేపు అసెంబ్లీకి రావాలని, కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై, కృష్ణానది జలాలపై సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. ఎంతోమంది గొప్ప వ్యక్తులు, నిరుద్యోగులు చనిపోయినా కానీ కేసిఆర్ ఎన్నడూ బయటకు రాలేదని, అవతారం మార్చి ఆడుకుంటున్నారని అన్నారు. సమావేశంలో వారితో పాటు రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, ధనసరి సీతక్క, పొన్నం ప్రభాకర్‌లతో పాటు ఎమ్మెల్యేలు, అధికార యంత్రాంగం, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, ఆయా శాఖల ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



మేడిగడ్డను పరిశీలిస్తున్న సిఎం రేవంత్, మంత్రులు, ఎమ్మెల్యేలు

# జెఇఇ మెయిన్స్‌లో తెలుగు విద్యార్థుల సత్తా

తెలంగాణ నుంచి ఏడుగురు..

ఎపి నుంచి ముగ్గురికి 100 పర్సంటైల్స్ స్కోర్

ఫలితాలను విడుదల చేసిన ఎన్‌టిఎ

ఏప్రిల్ 4 నుంచి 15 వరకు తుదివిడత పరీక్షలు



ఆర్యన్ ప్రకాశ్ హందేకర్ విదిత్ ఎం. అనూప్ రోషన్‌సాయి పబ్బ షేక్ సూరజ్ వెంకటసాయి తేజ

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** దేశంలోని ప్రతిష్టాత్మకమైన ఐఐటీ, ఎన్ఐటీ ల్లో ఇంజనీరింగ్ ప్రవేశాల కోసం నిర్వహించిన జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామ్(జేఈఈ) మెయిన్-2024 తొలి విడత పరీక్షల ఫలితాలు వెలువడ్డాయి. పరీక్షను నిర్వహించిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) ఫైనల్ కీని సోమవారం విడుదల చేయగా.. ఫలితాలను మంగళవారం విడుదల చేసింది. ఫలితాల్లో తెలుగు విద్యార్థులు తమ సత్తా చాటారు. పేపర్-1 బీఈ, బీటెక్ ఫలితాల్లో దేశ వ్యాప్తంగా 23 మంది విద్యార్థులు 100 శాతం పర్సంటైల్ స్కోర్‌ను సాధించారు. వారిలో 10 మంది విద్యార్థులు తెలుగు విద్యార్థులున్నారు. తెలంగాణకు చెందిన వారు ఏడు మంది విద్యార్థులుండగా.. ఏపీకి చెందిన వారు ముగ్గురు ఉన్నారు. జనరల్ ఈడబ్ల్యూఎస్ విభాగంలోనూ తెలంగాణకు చెందిన శ్రీసూర్య వర్మ దాట్ల, దొరిసాల శ్రీనివాస్ రెడ్డి ఇద్దరు విద్యార్థులు 99.999 పర్సంటైల్ ఎన్‌టీఏ స్కోర్‌ను సాధించారు. అలాగే ఎస్‌టీ విభాగంలో జగన్నాథమ్ మోహిత్ 99.999 పర్సంటైల్ ఎన్‌టీఏ స్కోర్‌ను సాధించాడు. పిడబ్ల్యూడీ విభాగంలోనూ తెలంగాణకి చెందిన చుంచికల శ్రీచరణ్ 99.987 పర్సంటైల్ స్కోర్‌ను సాధించాడు.

జేఈఈ మెయిన్ తొలివిడతకు సంబంధించిన పరీక్షలు జనవరి 27, 29, 30, 31, ఫిబ్రవరి 1 వరకు బీఈ, బీటెక్ పరీక్షలను నిర్వహించిన సంగతి తెలిసిందే. పరీక్షలు దేశవ్యాప్తంగా ప్రశాంతంగా జరిగిన విషయం తెలిసిందే. జేఈఈ మెయిన్ తొలివిడత పేపర్-1కి సంబంధించిన ఫైనల్ ఆన్సర్‌కీని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) సోమవారం విడుదల చేసింది. జేఈఈ మెయిన్ మొదటి సెషన్-1 పరీక్షకు దేశంలో 12,21,624 దరఖాస్తు చేసుకోగా.. వారిలో 11,70,048 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు.

మొదటి విడత పరీక్షకు బాలురు 8,20,678 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 7,88,234 మంది హాజరయ్యారు. బాలికలు 4,00,937 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 3,81,808 మంది పరీక్షకు హాజరయ్యారు. థర్డ్ జెండర్ వారు 9 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 6 మంది పరీక్షకు హాజరయ్యారు. తుది విడతకు సంబంధించిన దరఖాస్తులను ఇప్పటికే ఆన్‌లైన్‌లో స్వీకరిస్తున్నారు.

మార్చి 9 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఏప్రిల్ 4 నుంచి 15 వరకు తుది విడత జేఈఈ మెయిన్ పరీక్షలు జరగనున్నాయి. తొలి విడత పరీక్షలు రాసిన విద్యార్థులు.. తుది విడతకు సైతం దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంది. తుది విడత పరీక్షలు ముగిసిన తరువాత ఉత్తమ స్కోర్‌ను పరిగణనలోకి తీసుకుంటారు. అయితే రెండు పరీక్షలు రాయని వారికి ఏ పరీక్షకు హాజరవుతారో.. ఆ పరీక్షలో వచ్చిన స్కోర్‌నే పరిగణనలోకి తీసుకుంటారు.

100 శాతం ఎన్‌టీఏ పర్సంటైల్ స్కోర్ సాధించిన తెలుగు విద్యార్థుల వివరాలు..

**తెలంగాణకు చెందిన విద్యార్థులు**

1. రిషి శేఖర్ శుక్లా, 2. రోషన్ సాయి పబ్బ, 3. ముత్తవరపు అనూప్, 4. హుందేకర్ విదిత్, 5. వెంకట సాయి తేజ మాదినేని, 6. శ్రీయాసస్ మోహన్ కల్లూరి, 7. తవ్వ దినేష్‌రెడ్డి.

**ఎపికి చెందిన విద్యార్థులు..**

1. షేక్ సూరజ్, 2. తోట సాయి కార్తీక్, 3. అన్నారెడ్డి వెంకట తనీష్‌రెడ్డి.

## ప్రధాని మోడీ నిర్ణయాలతో అన్ని రంగాల్లో ముందుకెళ్తున్నాం

20 నుండి పార్లమెంట్ ఎన్నికల ప్రచారం

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



మాట్లాడుతున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**ప్రభాతవార్త-బాలసముద్రం:** దేశ ప్రధాని నరేంద్రమోది తీసుకున్న నిర్ణయాలతోనే అన్ని రంగాల్లో దూసు కెళ్తున్నామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఈ నెల 20 నుండి పార్లమెంట్ ఎన్నికల ప్రచారం ప్రారంభమవుతుందని అ న్నారు. పేద ప్రజలకు 4.5 కోట్ల మంది ప్రజలకు ఇల్లు కచ్చిస్తామన్నారు. మోదికి అనుకూలంగా దేశవ్యాప్తంగా అనుకూల వాతావరణం ఏర్పడిందన్నారు. ప్రత్యర్థి కూటమికి బీటలు వారుతున్నాయి. తెలంగాణలో మెజారిటీ స్థానాలు సాధిస్తామన్నారు. కాంగ్రెస్, బిఆర్‌ఎస్‌కు అనుకూలంగా ఉన్న స్థానాల్లో కూడా బిజెపి గెలుస్తుందన్నారు. ప్రజల దృష్టిని మళ్లించడానికే బిఆర్‌ఎస్, కాంగ్రెస్ డ్రామాలు ఆడుతుందన్నారు. సీఎం మేడిగడ్డ ప్రాజెక్టు సందర్శన ఒక పొలిటికల్ డ్రామా... ప్రాజెక్టుపై సమగ్ర దర్యాప్తు జరిపే చిత్తశుద్ధి కాంగ్రెస్‌కి లేదన్నారు. మేడిగడ్డ ప్రాజెక్టు దెబ్బతిన్న వెంటనే అక్టోబర్ 22న కేంద్ర జలశక్తి మండలికి లేఖ రాసామన్నారు. మేడిగడ్డ ప్రాజెక్టు ప్లానింగ్‌లో పోలాయిన్నాయని జయశక్తి మండలి రిపోర్ట్ ఇచ్చిందన్నారు. డ్యామ్ సేఫ్టీ అథారిటీ అడిగిన వివరాలు అప్పుడు బిఆర్‌ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వడం లేదు. మేడిగడ్డ ప్రాజెక్టు ఫెయిల్యూర్‌ను కాంగ్రెస్ రాజకీయంగా వాడుకుంటున్నారు. కేసీఆర్ బహిరంగ సభకు వెళ్తున్నాడు. కానీ అసెంబ్లీకి రాడు. ఆంధ్రపోలీసుల తుపాకులు పట్టుకొని నీరు తరలిస్తుంటే కేసిఆర్ ఏం చేశాడన్నారు. కేసిఆర్ ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నాడు. కాంగ్రెస్, బిఆర్‌ఎస్‌కు ఓటేస్తే మూసి నదిలో వేసినట్టే కాంగ్రెస్‌కు 40 సీట్లు కూడ రావన్నారు. తెలంగాణలో ఒంటరిగానే పోటీ చేస్తాం. 8కి పైగా సీట్లు సాధిస్తామని కవిత లిక్కర్ కేసు సుప్రీం కోర్టు పరిధిలో ఉందన్నారు.

**వేయి స్తంభాల గుడి మండపం పనులను పరిశీలించిన కేంద్రమంత్రి**

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:** హనుమకొండలోని కాకతీయుల కాలం నాటి శ్రీరుద్రేశ్వరస్వామివారి వేయి స్థంబాల గుడి కళ్యాణ మండపం పనులు పూర్తయ్యాయి. కొన్ని స్థంబాలను కొత్తగా నిర్మించడం జరిగిందని ఫిబ్రవరి చివరి వారంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి మండపాన్ని భక్తులకు అంకితం చేస్తామన్నారు. తెలంగాణలో రామప్ప దేవాలయాన్ని రూ.60కోట్లతో పర్యాటకులకు వసతులు కల్పిస్తున్నామన్నారు. దేవాలయంలో ధ్వంసమైన ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా ద్వారా నిర్మితమవుతోంది. వరంగల్ పోర్టుకు నూతన లైటింగ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ట్రైబల్ సర్క్యూట్ పేరుతో పరిసర ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వ నిధులతో గెస్ట్‌హౌస్‌లు బోట్లు ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వానికి అందించామన్నారు. ములుగులో సమ్మక్క-సారక్క గిరిజన యూనివర్సిటీ మంజూరు చేయడం జరిగిందని త్వరలోనే ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభించాలన్నారు. తాత్కాలికంగా విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించి ఈ సంవత్సరం కోర్సులను ప్రారంభిస్తామన్నారు. సమ్మక్క-సారక్క జాతరలో ట్రైబల్‌కు సంబందించి స్టాల్స్ ఏర్పాటు చేశామన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతర సమ్మక్క-సారక్క జాతర అన్నారు. కేంద్ర ప్రభుత్వం తరుపున భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు.

## శివబాలకృష్ణ ఎపిసోడ్‌లో మరో కీలక పరిణామం

బినామీలకు తాఖీదులు.. విచారణకు రావాలని ఆదేశం

నిందితుడి బినామీ ఆస్తుల రిజిస్ట్రేషన్‌పై కలెక్టర్లకు ఎసిబి లేఖ

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** ఆదాయానికి మించి ఆస్తులు కలిగిన కేసులో అరెస్టయిన హెచ్‌ఎండిఎ మాజీ అధికారి శివబాలకృష్ణ ఎపిసోడ్‌లో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో శివబాలకృష్ణకు బినామీలుగా వ్యవహరించిన అతని మేనల్లుడు భరత్‌తో పాటు సన్నిహితులు సత్యనారాయణ, భరణిలకు ఎసి బి అధికారులు తాజాగా నోటీసులు జారీ చేశారు. శివబాలకృష్ణ గోల్‌మాల్ వ్యవహారంలో వెలుగుచూసిన 250 కోట్ల రూపాయలకు పైగా అక్ర మాస్తుల కేసులో బినామీ ల పాత్ర కీలకంగా వుండడం తెలిసిందే. శివబాలకృష్ణ అక్రమాస్తుల్లో ఎక్కువ భాగం కుటుంబ సభ్యులు, సన్నిహితులైన బినామీల పేరిట వుండడం విదితమే. ఇందులో స్థిర చరాస్తులతో పాటు బంగారు, వెండి, వజ్రాల నగలు కూడా వున్నాయి. ఈ నేపథ్యంలో బినామీలను విచారించేందుకు సిద్దమైన ఎసిబి అధికారులు మొదటి దఫాగా ముగ్గురికి నోటీసులు జారీ చేసింది. వీరిని ఒకటి రెండు రోజుల్లో విచారించే వీలుంది. కాగా 2021 నుంచి 2023 మధ్య కాలంలోనే శివబాలకృష్ణ కోట్ల రూపాయల ఆ స్తులు సంపాదించాడని ఎసి బి గుర్తించింది. ఈ క్రమంలోనే జనగాం, యాదాద్రిలో వంద ఎకరా లకు పైగా విలువైన భూములను శివబాలకృష్ణ ఖరీదు చేసినట్లు ఎసిబి తేల్చింది. కాగా శివబాలకృష్ణ వ్యవహారంలో అతని బినామీ ఆస్తులను ఇతరులకు విక్రయించడం లేదా బదలాయించడానికి సంబంధించిన ఎలాంటి లావా దేవీలు సాగకుండా చూడాలని ఎసిబి అధికారులు రిజిస్ట్రేషన్ శాఖతో పాటు యాదాద్రి, జనగాం, కలెక్టర్లకు లేఖలు రాశారు. దీంతోపాటు శివ బాలకృష్ణ గోల్‌మాల్ వ్యవహారంలో అప్పటి హెచ్ ఎండిఎ కమిషనర్ అరవింద్ కుమార్‌ను సైతం విచారించేందుకు ఎసిబి రెడీ అవుతోంది.

## 'ఢిల్లీ చలో'.. రాజధాని సరిహద్దుల్లో భారీ ట్రాఫిక్‌జామ్

పరిస్థితులు ఉద్రిక్తం- డ్రోన్లతో పొగబాంబులు విసురుతున్న పోలీసులు

ఆరునెలలకు సరిపడే ఆహారం, డీజిల్‌తో ఢిల్లీకి రైతులు

రైతులను ఇబ్బందిపెడితే సహించేది లేదు: రాకేష్ తికాయిత్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** పంటలకు కనీస మద్దతు ధరపై చట్టం రూపకల్పన, 2020 ఆందోళనల్లో పెట్టిన కేసుల కొట్టివేత తదితర డిమాండ్లతో పార్లమెంటు వరకు ట్రాక్టర్ ర్యాలీ చేపట్టేందుకు రైతులు పిలుపునిచ్చిన విషయం విదితమే. ఈ భారీ



మార్చ్‌ను అన్నదాతలు మంగళవారం ప్రారంభించారు. ఉదయం 10 గంటలకు పంజాబ్‌లోని ఫతేగఢ్ సాహిబ్ నుంచి వేలాదిమంది రైతులు ట్రాక్టర్లతో ఢిల్లీకి బయల్దేరారు. అటు సంగ్రూర్ నుంచి మరో బృందం కూడా ఇంద్రప్రస్థ దిశగా కదిలింది. ఈ సందర్భంగా కిసాన్ మజ్దూర్ సంఘర్ష్ కమిటీ జనరల్ సెక్రటరీ శర్వణ్ సింగ్ పంధేర్ మాట్లాడుతూ, 'మేం బారికేడ్లను బద్దలుకొట్టాలనుకోవడం లేదు. చర్చలతోనే మా సమస్యను పరిష్కరించుకోవాలని భావిస్తున్నాం. కానీ వారు మాకు ఏ విధంగా సాయం చేయట్లేదు. తప్పనిసరి పరిస్థితుల్లోనే ర్యాలీ మొదలుపెట్టాం. రోడ్లను బ్లాక్ చేస్తామని మేం చెప్పలేదు. ప్రభుత్వమే అలా చేస్తోంది. పంజాబ్, హర్యానా సరిహద్దులు అంతర్జాతీయ సరిహద్దుల్లా కనిపిస్తున్నాయని' అన్నారు.

**సమస్యలు సృష్టిస్తే చూస్తూ ఊరుకోం: రాకేష్ తికాయిత్**

ఛలో ఢిల్లీకి బయలుదేరిన రైతులకు సమస్యలు సృష్టిస్తేచూస్తూ ఊరుకోమని భారతీయ కిసాన్‌యూనియన్ చీఫ్ రాకేష్ తికాయిత్ హెచ్చరించారు. దేశంలో అనేక రైతు సంఘాలు ఉన్నాయి. ఒక్కో సంఘానిది ఒక్కో సమస్య. ఢిల్లీ బయలుదేరిన రైతులకు ఇబ్బందులు సృష్టించవద్దని, మేం వారికి దూరంగా లేమని, వారికి మద్దతిచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

## కెసిఆర్‌పై కోపంతో కాంగ్రెస్‌కు ఓట్లేయడం న్యాయమా?

బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్

రాజన్న సిరిసిల్ల జిల్లాలో కొనసాగుతున్న ప్రజాహితయాత్ర



ప్రజలతో మాట్లాడుతున్న బండి సంజయ్

**సిరిసిల్ల బ్యూరో, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** మా కార్యకర్తలు బాధ పడుతు న్నారు.. కొట్లాడేది మనమే.. నిధులిచ్చేది మనమే.. మీరెందరేమో భార్య పిల్లలతో ఫంక్షన్‌లు, దేవాలయాలు, సినిమాలకు వెళుతుంటే మేం మా భార్య పిల్లలను వదిలిపెట్టి తెలంగాణ మొత్తం 1,600 కిలోమీటర్ల పాదయాత్ర చేశామని మీ కోసం కొట్లాడేటోనికి ఓట్లు వేస్తారా...కెసిఆర్‌పై కోపంతో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయడం న్యాయమేనా ఒక్కసారి ఆలోచించాలని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కోరారు. బండి సంజయ్ ప్రజాహిత యాత్ర రాజన్న సిరిసిల్ల జిల్లాలో కొనసాగుతోంది. సోమవారం సిరిసిల్ల నియోజక వర్గంలో బండి సంజయ్ పర్యటించారు. బండి సంజయ్‌కు సిరిసిల్ల నియో జకవర్గ ఇన్‌చార్జి రాణి రుద్రమ, పార్టీ నాయకులు వీర్నపల్లిలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మంత్రులు హెలికాప్టర్‌లో కాళేశ్వరం వెళ్లి వచ్చారని ఇంజినీరింగ్ నిపుణుల బృందం విచారణ జరిపి నివేదిక కూడ ఇచ్చిందన్నారు. కేంద్ర బృందం కూడ సందర్శించి నివేదిక ఇచ్చిందని మళ్లీ సిఎంతో సహ మంత్రులు, ఎమ్మె ల్యేలు అక్కడికి వెళ్లాల్సి న అవసరం ఏముందని ప్రశ్నించారు. కాళేశ్వరం పేరుతో కాంగ్రెస్, కృష్ణా నీటిపై నల్గొండలో సభ పేరిట బిఆర్‌ఎస్ నాటకాలా డుతున్నాయని విమర్శించారు. ప్రజకిచ్చిన హమీలను అమలు చేయనందున కాంగ్రెస్ పార్టీ కూడ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజల కోసం బిజెపి కొట్లాడితే కాంగ్రెస్‌కు ఎందుకు ఓట్లు వేశారని దేశమంతా చర్చ జరుగుతుందని, మోడీ ప్రభుత్వం 2.4 లక్షల ఇళ్లు తెలంగాణకు ఇస్తే కెసిఆర్ ఒక డబుల్ బెడ్ ఇల్లు కట్టి ఇవ్వలేదని మండిపడ్డారు. అసెంబ్లీలో కాంగ్రెస్ నాయకులు డ్రామాలాడుతున్నారని, బిఆర్‌ఎస్ నాయకులు కృష్ణా నీటి నాటాకాలాడుతున్నారని అసెంబ్లీలో నిమిషానికి వేల రూపాయలు ఖర్చవుతుంటే ప్రజాసమస్యలను గాలికి వదిలేశారని విమర్శించారు.

## 20 నుంచి విజయసంకల్ప యాత్ర

మీడియా సమావేశంలో బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా కృష్ణా ప్రాంతం నుంచి ఈనెల 20న విజయసంకల్ప యాత్ర ప్రారంభిస్తున్నట్లు బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ వెల్లడించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు జితేందర్‌రెడ్డి, క్రమశిక్షణ కమిటీ సభ్యులు నాగూరాజు నామాజీ, చింతల రాంచంద్రారెడ్డి, పద్మజారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతితోపాటు ఇతర ముఖ్య నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె వివరాలు వెల్లడించారు. 11రోజులపాటు రోజుకు రెండు నియోజకవర్గాల్లో 68 మండలాలను కలుపుతూ 500గ్రామాల గుండా 650 కిలోమీటర్లు యాత్ర కొనసాగుతుందన్నారు. మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, నల్గొండ, జిల్లాలోని 21 అసెంబ్లీ సెగ్మెంట్లలో యాత్ర చేపట్టి గత పదేండ్లలో మోడీ హయాంలో చేపట్టిన అభివృద్ధిని వివరిస్తూ మోడీ మరోసారి ప్రధాని అయ్యేలా కృషి చేయాలని కోరుతామన్నారు. యాత్రతో అన్ని వర్గాల ప్రజలు, రైతులు, మహిళలు, యువతను కలుస్తూ వారి సమస్యలు తెలుసుకుంటూ మోడీ హయాంలో చేపట్టిన పథకాలను వివరిస్తామన్నారు. మరోసారి మోడీ ప్రధానిగా గెలిపిస్తామని చెప్పారు.

## కాంగ్రెస్‌లోకి డిప్యూటీ మేయర్?

సిఎం రేవంత్‌ను కలిసిన శ్రీలతశోభన్‌రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి చేరే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇటీవల కాలంలో తాజా నాయకులు, మాజీ నాయకులు కాంగ్రెస్ కండువా కప్పుకునేందుకు ఉత్సాహపడుతున్నారు. అందులో భాగంగానే డిప్యూటీ మేయర్ శ్రీలత, ఆమె భర్త శోభన్‌రెడ్డిలు ఇద్దరు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసారు. గత కొంతకాలంగా అసంతృప్తితో ఉన్న వీరు కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశాలు కనిపిస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో శోభన్‌రెడ్డి మల్కాజిగిరి సీటను ఆశించారు. మల్కాజిగిరి సీటు ఇవ్వకపోవడంపై అప్పటి నుంచి అసంతృప్తితో ఉన్నారు. అంతేకాకుండా ఇటీవల కాలంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌ను కలిసేందుకు ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ఆ తరువాత మాజీ మంత్రి కెటిఆర్ నిర్వహించిన సమావేశంలో కూడా డుమ్మాకొట్టారు. మొత్తం మీద కాంగ్రెస్ పార్టీలో చేరుతారన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే మేయర్ గద్వాల విజయలక్ష్మి, మాజీ మేయర్ బొంతు రాం మోహన్‌లు సిఎంను కలిసిన సంగతి తెలిసిందే. ఇటీవలే మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దిన్ పార్టీలో చేరగా, తాజాగా డిప్యూటీ మేయర్ శ్రీలతాశోభన్‌రెడ్డిలు సిఎంను కలవడం నగరవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

## 16న దేశవ్యాప్త సమ్మెకు టిటిడిపి మద్దతు:

బక్కని నర్సింహులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 13:** కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ అఖిలపక్ష పార్టీల దేశవ్యాప్త సమ్మెకు తెలుగుదేశం పార్టీ మద్దతు ఇస్తోందని ఆ పార్టీ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు అన్నారు. ఈ మేరకు మంగళవారం ఎన్‌టిఆర్ ట్రస్ట్ భవన్‌లో మహేశ్వరం నియోజకవర్గం పార్టీ ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. బక్కని నర్సింహులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టిఎన్‌టియుసి రాష్ట్ర అధ్యక్షులు ఎంకె.బోస్, రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి జగదీష్‌రెడ్డి, అధికార ప్రతినిధి ఎన్.దుర్గాప్రసాద్, నాగర్‌కర్నూల్ ఇన్‌చార్జ్ శ్రీపతిరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ,మండల కమిటీల ఏర్పాటు టిడిపి పార్టీ బలోపేతం తదితర అంశాలపై నేతలు చర్చించారు. చంద్రబాబు ఆదేశాల మేరకు పార్టీ కోసం అందరం అంకిత భావంతో పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఉమ్మడి రాష్ట్ర విజభన నేపథ్యంలో టిడిపికి అనేక రూపాల్లో కష్టలు వచ్చాయన్నారు. 2014-19లోనే, 2018లో తెలుగుదేశం పార్టీతరఫున గెలిచిన ఎమ్మెల్యేలను బిఆర్‌ఎస్ పార్టీ లాగేసుకుందన్నారు.

## ఎసిబి వలలో శామీర్‌పేట తహసీల్దార్

లంచంగా రూ. 10లక్షల నగదు డ్రైవర్ తీసుకుంటుండగా పట్టుకున్న అధికారులు



ఎసిబికి పట్టుబడిన శామీర్‌పేట మండల తహసీల్దార్ సత్యనారాయణ, డ్రైవర్ బద్రీ

**శామీర్‌పేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** శామీర్‌పేట మండల తహసీల్దార్ సత్యనారాయణ ఎసిబికి పట్టుబడ్డారు. తహసీల్దార్ సూచనల మేరకు ఆయన డ్రైవర్ బద్రీ 10లక్షల రూపాయలు నగదు లంచం తీసుకుంటుండగ రెడ్‌హ్యాండెడ్‌గా ఎసిబి అధికారులకు పట్టుబడ్డారు. మంగళవారం మేడ్చల్ జిల్లా శామీర్‌పేట మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎసిబి అధికారులు నిఘా పెట్టి లాల్‌గడిమలక్‌పేట్ భూమికి సంబంధించి బాధితుడు ముప్వ రామశేషగిరిరావు నుంచి తహసీల్దార్ సూచనల మేరకు ఆయన డ్రైవర్ బద్రీ 10లక్షల రూపాయలు నగదు లంఛం తీసుకుంటూ ఉండగ ఎసిబి అధికారులు వలపన్ని పట్టుకున్నారు. దీనికి సంబంధించి ఎసిబి డిఎస్‌పి మజీద్ అలీఖాన్ కథనం ప్రకారం శామీర్‌పేట మండలంలోని లాల్‌గడిమలక్‌పేట్ గ్రామంలో ముప్వ శేషగిరిరావు 2006సంవత్సరంలో సుమారు 29ఎకరాలు భూమిని కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఈ భూమికి సంబంధించి 2013లో పట్టాదారు పాసుబుక్స్ వచ్చినట్లు తెలిపారు. అయితే ఈ భూమిని ధరణిలో నమోదు చేయటానికి గత సంవత్సరం క్రితం తహసీల్దార్ సత్యనారాయణను సంప్రదిస్తే 40లక్షల రూపాయలు డిమాండ్ చేశారని, సంవత్సరం క్రితం రూ.10లక్షల రూపాయలు తహసీల్దార్ సత్యనారాయణకు ఇవ్వటం జరిగిందన్నారు. మళ్లీ తాజాగా తహసీల్దార్‌కు రూ.20లక్షల రూపాయల చెక్కును కూడ బాధితుడు రామశేషగిరిరావు రాసి ఇవ్వటం జరిగిందన్నారు. అయితే మరో 10లక్షల రూపాయలు ఇవ్వాలని రామశేషగిరిరావును తహసీల్దార్ డిమాండ్ చేయటంతో బాధితుడు 10లక్షల రూపాయలు డ్రైవర్ బద్రీకి మంగళవారం శామీర్‌పేట తహసీల్దార్ కార్యాలయం వద్ద ఇస్తుండగ ఎసిబి అధికారులు వలపన్ని ఆ డ్రైవర్‌ను లంచం తీసుకుంటు ఉండగ పట్టుకున్నారని అన్నారు. అయితే బాధితుడు రామశేషగిరిరావు దీనికి ముందే తహసీల్దార్ ఇబ్బందులు పెడుతున్నారని భూమిని ధరణిలో నమోదు చేయటానికి కలెక్టర్‌కు భూమి నమోదుకు ప్రతిపాదనలు పంపటానికి తహసీల్దార్ లంచం అడుగుతున్నారని బాధితుడు అప్పటికే ఎసిబి అధికారులను ఆశ్రయించటం జరిగిందన్నారు. బాధితుడు రామశేషగిరిరావు ఇచ్చిన ఫిర్యాదుతో తాము రంగంలోకి దిగామని పథకం ప్రకారం తహసీల్దార్ సత్యనారాయణను, డ్రైవర్‌ను పట్టుకోవటం జరిగిందన్నారు. శామీర్‌పేట తహసీల్దార్ సత్యనారాయణ పెద్దపల్లి జిల్లాకు చెందిన తన స్వంత నివాసంలో, అదే విధంగ శామీర్‌పేట మండలంలోని తూంకుంటలో ఉంటున్న నివాసంలో ఆ ఇళ్లలో, శామీర్‌పేట తహసీల్దార్ కార్యాలయంలోనూ ఎసిబి అధికారులు సోదాలు నిర్వహించటం జరుగుతుందని ఎసిబి డిఎస్‌పి మజీద్ అలీఖాన్ విలేకరులకు తెలియజేశారు. ఈ దాడుల్లో ఎసిబి ఇన్స్‌పెక్టర్లు మల్లిఖార్జున్, పురేందర్ బట్, సిబ్బంది రాజేశ్, రవి, సాబీర్, యూసుఫ్, తదితరులు పాల్గొన్నారు. దీనికి సంబంధించి బాధితుడు రామశేషగిరిరావు పేర్కొంటూ శామీర్‌పేట మండల తహసీల్దార్ కార్యాలయానికి గత ఏడాది నుంచి భూమిని ధరణిలో నమోదు చేయించాలని తిరుగుతున్నట్లు తెలిపారు. లాల్‌గడిమలక్‌పేట్‌లో 29ఎకరాల భూమిని కొనుగోలు చేయటం జరిగిందని, ధరణిలో నమోదు కోసం తహసీల్దార్ 40లక్షల రూపాయలు డిమాండ్ చేశారని అన్నారు. గతంలో నగరంలోని హోటల్‌లో రూ.10లక్షల రూపాయలు తహసీల్దార్ సత్యనారాయణకు ఇవ్వటం జరిగిందన్నారు. మంగళవారం తహసీల్దార్ సూచనలతోనే డ్రైవర్ బద్రీకి రూ.10లక్షలు ఇవ్వటం జరిగిందన్నారు. అదే విధంగ 20లక్షల రూపాయల చెక్కును కూడ రాసి ఇవ్వటం జరిగిందని ఆయన తెలిపారు. ఇంత వరకు నా భూమి ధరణిలో నమోదు చేయలేదని, తాను విసుగు చెంది తహసీల్దార్ ఇబ్బంది పెడుతున్నట్లు భావించి తాను ఎసిబిని ఆశ్రయించటం జరిగిందని బాధితుడు రామశేషగిరిరావు తెలిపారు.

## కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందితకు రోడ్డు ప్రమాదం

**హైదరాబాద్ (కంటోన్మెంట్), ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. నల్గొండలో బహిరంగ సభకు హాజరై తిరిగి వస్తుండగా నార్కట్‌పల్లి సమీపంలో ఆమే కారును ఆటో ఢీకొట్టింది. దీంతో కారు ముందు టైరు ఊడిపోయింది. ఈ ఘటనలో ఎమ్మెల్యే తలకు గాయాలయ్యాయి. అమేను వెంటనే ఆస్పత్రికి తర లించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీమంత్రులు కేటీఆర్, తలసాని శ్రీనివాస్‌యాదవ్ ఎమ్మెల్యే లాస్య నందితను పరామర్శించినట్లు సమాచారం.

## గురుకుల విద్యార్థుల ఆత్మహత్యలపై విచారణ చేయాలి

సిఎం రేవంత్‌రెడ్డికి ఎంపి ఆర్.కృష్ణయ్య లేఖ

**హైదరాబాద్, ఫిబ్రవరి 13,ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఎస్సీ,ఎస్టీ గురుకుల పాఠశాలల్లో విద్యార్థులు రోజుకొక పాఠశాలల్లో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఈఆత్మహత్యలపై సమగ్ర విచారణ జరపాలని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం సిఎం రేవంత్‌రెడ్డికి పలుఅంశాలతో కూడిన లేఖను రాశారు. సూర్యాపేట, భువనగిరిలతోపాటు రాష్ట్రంలో సుమారు 65మంది బాల,బాలికలు ఆత్మహత్యలకు పాల్పడ్డారని..రెసిడెన్షియల్ స్కూళ్లలోనే ఇలాంటి ఘటనలు అధికంగా జరుగుతున్నాయని ప్రభుత్వం దీనిపై దృష్టిసారించి విచారణ చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## నీటి ప్రాజెక్టుల వ్యవహారాలపై బిఆర్‌ఎస్, కాంగ్రెస్‌వి నాటకాలు

మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** కృష్ణా బేసిన్ నీటి ప్రాజెక్టులకు సంబంధించిన వ్యవహారంపై బిఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలు కలిసి నాటకాలు ఆడుతున్నాయని బిజెపి ఎమ్మెల్యే ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్ అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. దేశంలో ప్రధానమంత్రి నరేంద్రమోడికి అనుకూల పవనాలు వీస్తున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వంపైన తప్పుడు ఆరోపణలుచేస్తున్నారన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్‌ఎస్-కాంగ్రెస్ పార్టీలకు ప్రజలు తగిన బుద్ధిచెప్తారన్నారు. గత వారం రోజుల నుంచి అధికార కాంగ్రెస్ పార్టీతో పాటు బిఆర్‌ఎస్ పార్టీలు ఇరిగేషన్ ప్రాజెక్టుల విషయంలో రకరకాల ప్రకటనలు, ఆరోపణలు చేస్తున్నారన్నారు. కృష్ణా,గోదావరి నదులకు సంబంధించి బోర్డులను ఏర్పాటు చేయాలని విభజన చట్టం చెప్పిందన్నారు.


తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
టెండరు నోటీసు
నిట్ నెం.76 to 78/PA to EE/NLG/2023-24, తేది: 14.02.2023
పనుల సంఖ్య: 03 పనులు. మొత్తం: రూ.70.57 లక్షలు. టెండర్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ మరియు బిడ్ డాక్యుమెంట్ దాఖలు : 14.02.2024న మ.3.30 గం.ల నుండి 17.02.2024న మ.3.30గం.ల వరకు. సాంకేతిక బిడ్ ప్రారంభ తేది: 17.02.2024న సా.4.00గం.లకు. ధర బిడ్ ప్రారంభ తేది: 17.02.2024న సా.5.00గం.లకు. తేది: 14.02.2024 నుండి 17.02.2024 వరకు టెండర్ డాక్యుమెంట్లు అందుబాటులో ఉండును. వివరాలకు www.tender.telangana.gov.in లో చూడవచ్చు.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీర్ (ర&భ), జిల్లా కార్యాలయం: నల్లగొండ.
DIPR.No.2684-DP/CL/Advt/1/2023-24 తేది: 13.02.2024

వార్త

వాడని ఇనుము తుప్పు పడుతుంది. కదలని నీరు స్వచ్ఛతను కోల్పోతుంది. బద్ధకం మెదడును నిస్తేజం చేస్తుంది.

-దావిన్సి

# సంక్షోభంలో యువజనం

యువతే జాతి పురోగతికి మూలాధారం. నేటి బాలలు, యువకులే రేపటి దేశభవిత నిర్ణేతలు, యువజనశక్తియుక్తులే దేశాభివృద్ధికి బాటలు అంటూ ఉపన్యాసాలిస్తూ కోట్లాది రూపాయలు వారి సంక్షేమం, అభ్యుదయం కోసం వెచ్చిస్తున్నట్లు ప్రకటిస్తున్నా ఆశించిన ఫలితాలు కన్పించడం లేదు. యువజనుల్లో రోజురోజుకు నిరుత్సాహం, పెరిగిపోతున్నది. నిరక్షరాస్యులైన యువకులే కాదు.ఉన్నత చదువులు అభ్యసించినవారు కూడా నిరాశానిస్పృహలకు లోనవుతున్నారు. పట్టణాల్లో, నగరాల్లో ఉన్న యువతీయువకుల పరిస్థితి ఇందుకు మిన హాయింపు కాకపోయినా దేశప్రగతికి పట్టుగొమ్మలైన గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత పరిస్థితి రానురాను అత్యంత దయనీయంగా తయారవుతున్నది. చదివిన చదువులకు తగ్గట్టుగా ఉపాధి దొరక్కపోయినా జీవించేందుకు అవసరమైన కనీస సంపాదనకు సైతం నోచుకొని దుర్భర పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. డిగ్రీ, పోస్టుగ్రాడ్యుయేట్ పూర్తిచేసి గ్రామంలో రోజువారీ వ్యవసాయ కూలీకి వెళ్లలేక ఒకవేళ పరిస్థితుల ప్రభావంతో వెళ్లినా అలవాటులేని కష్టం చేయలేక దేశంలోని కోట్లాదిమంది యువకులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు.నగరాలకు చేరుకొని అర్థాకలితో జీవనం గడుపుతూ పోటీపరీక్షలకు తయారవుతూ ఉన్న కోట్లాది మంది విద్యార్థుల పరిస్థితి వర్ణనాతీతంగా ఉన్నది. పనిచేసే శక్తి ఉంది. ఉన్నంతలో కొద్దోగొప్పో మేధశక్తి ఉంది. కష్టపడి పనిచేయాలనే ఉత్సాహం ఉంది. సంఘంలో తమకు ఒక స్థానం కల్పించుకోవాలనే తపన ఉంది. అయినా ఏ ఆధారం లేక నిరుత్సాహంగా, అర్థాకలితో, అసంతృప్తితో అల్లాడిపోతున్నారు. ఏ చిన్న ఆధారం దొరికినా కష్టపడి పనిచేయడానికి వెనుకాడడం లేదు. ఇకపోతే మెడికల్, ఇంజినీరింగ్ లాంటి ప్రొఫెషనల్ కోర్సులు చేసిన మెరికల్లాంటి యువతీ యువకులు విదేశీ బాటపడుతున్నారు. లక్షలాది రూపాయల ప్రజాధనంతో చదువుకున్నామని వారికి కూడా తెలుసు. ఇక్కడ ప్రజల డబ్బుతో చదివి ఈ ప్రాంత ప్రజలకు సేవలు అందించాల్సిన యువతరం ఏదోరకంగా విదేశాలకు వెళ్లి తమ విజ్ఞానాన్ని మరింత పెంపొందించుకొని అక్కడే సేవలు అందించడానికి ఆరాటపడుతున్నారు. ఇలా విదేశాలకు వెళ్తున్నవారిలో ప్రపంచంలో భారతదేశం అగ్రస్థానంలో ఉంటే అందులో తెలుగు రాష్ట్రాలు మొదటి వరుసలో ఉన్నాయని చెప్పొచ్చు. ఇలా వీరంతా ఎందుకు వెళ్తున్నారనేది ప్రత్యేకంగా చర్చించాల్సిన అవసరం లేదు. ఒకవేళ వీరంతా ఇక్కడే సేవలు అందిస్తారనుకున్నా వారికి తగిన వసతులు,వేతనాలు చెల్లించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. మరొకపక్క నిరుద్యోగుల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారు. స్వయం ఉపాధి పథకాల కింద కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. అధునాతన ప్రపంచంలో కాలాన్ని మించిన వేగంతో శాస్త్రసాంకేతిక రంగాలు పురోగమిస్తున్నాయి. ఆధునిక మానవుడు అపూర్వమైన మేధశక్తిని సంతరించుకొని శక్తియుక్తులు ప్రతిభాసామర్థ్యాలతో విశ్వాంతరాలపై సాధిస్తున్నవిజయాల వెనుక యువశక్తిపాత్ర అత్యంత కీలకమైందని తెలియనివారు ఎవరూ లేరు. నవభారత నిర్మాణానికి ఉద్యమించి దేశకీర్తిప్రతిష్టలను ఇనుమడింపచేయవలసిన పవిత్ర బాధ్యత యువజనుల భుజస్కంధాలపై ఉందని సమాజాన్ని ముందుకు నడిపేది కొత్తమార్పులకు జాతి వికాసానికి చేతులు కలిపి దోహదం చేసేది యువజనులేనన్నది నిర్వివాదాంశం. అభివృద్ధి, సామాజిక చైతన్యం, ప్రణాళిక వ్యూహాలతో కాగితాలపై కలాలవిన్యాసంతో సిద్ధించేవి కావని, పల్లెపల్లెల్లో, ప్రతి బస్తీలోనూ స్థితిగతులను చక్కదిద్ది ఆర్థికంగా సామాజికంగా, సంస్కృతికంగా యువజనులంతా కృషిచేస్తేనే జాతి ఉజ్వల భవిష్యత్తుకు సుసాధ్యమవుతుందని ఏనాటి నుంచో పాలకులు వక్కాణిస్తూనే ఉన్నారు. ఇలాంటి ఎన్నో ఉపన్యాసాలు వింటూనే ఉంటాం. ఆ ఉపన్యాసాలు చేస్తున్న ప్రకటనలు పరిశీలిస్తుంటే దేశంలో యువజన సంక్షేమం ఆచ్చెరువు గొలిపేలా పయనిస్తున్నది. ఇన్నికోట్ల రూపాయలు వెచ్చిస్తున్నా యువజనుల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్నామని పాలకులు ప్రకటిస్తున్నా ఇంత నిరుత్సాహం, నిరాశానిస్పృహలు యువజనుల్లో ఎందుకు కలుగుతున్నాయనే అనుమానం రాక తప్పదు.అటు గ్రామాల్లోని యువత, ఇటు నగరాల్లోని యువత కుల,మత, వర్గ, బేధాలు అన్నవి లేకుండా అందరిలోనూ ఇవి వ్యక్తమవుతున్నాయి. కాగితాల్లోనే కాక వాస్తవాల్లోకి వెళ్లితే అనేక ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగుచూస్తాయి. ఇవి పాలకులకు తెలియవని అంటే నమ్మశక్యం కాదు. అసలు యువజన సంక్షేమం కోసం చేపడుతున్న పథకాలు ఏమేరకు నిజమైన అర్హులకు అందుతున్నాయి? అందులో రాజకీయ జోక్యం, అవినీతి, ఆశ్రిత పక్షపాతం వంటివి ఎందుకు నిరోధించలేకపోతున్నారు. ఫలితంగా ఎన్నో పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరడం లేదు. డబ్బు, పలుకుబడి ఉన్నవారికే దక్కుతున్నాయనే ఆరోపణలను కొట్టివేయలేం. లబ్ధిదారుల ఎంపికలో జరుగుతున్న అవకతవకలు అన్నీఇన్నీ కావు. రాజకీయ నాయకుల సిఫారసు లేఖలు, దళారుల దక్షిణలు లేకుండా మంజూరయ్యే అవకాశాలు లేకుండాపోయాయి. ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న ఏ పథకాలైనా తీసుకోండి అందులో ఏ మేరకు అర్హులకుచేరాయో పరిశీలిస్తే విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తాయి.అటు ఉద్యోగాలు రాక,స్వయం ఉపాధి పథకాలు కళ్లముందే అనర్హులపాలవుతుంటే నిరాశా నిస్పృహలకులోనవుతూ ఆత్మహత్యలకు పాల్పడుతున్నవారు కూడా లేకపోలేదు.ఇప్పటికైనా పాలకులు కళ్లుతెరవాలి.యువజనుల్లో ఆత్మవిశ్వాసం పెంచాలి.ఇందుకు ముఖ్యంగాప్రభుత్వవైఖరిలో మార్పురావాలి.ఉద్యోగాల భర్తీకి సంబంధించి నిర్దిష్టమైన కాలపరిమితిలో పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి. యువజన సంక్షేమ కార్యక్రమాలు త్రికరణశుద్ధిగా వ్యవహరించాలి.

విజ్ఞానం సాధించువారు ధన్యులు. బంగారాన్ని సంపాదించడం కంటే విజ్ఞానం సంపాదించడం మంచిది.



రవీంద్రనాథ్ ఠాగూర్

రాపిడి లేనిదే రత్నం ప్రకాశించదు. అలాగే కష్టాలను తట్టుకోలేని మానవుడు ఏ నాటికీ పరిపూర్ణత పొందలేడు.



చార్లెస్ డీగాల్

# ఉమ్మడి పౌరస్మృతితో సమానావకాశాలు!

**బిజెపి ధీమా అంతా తమ పార్టీకి దరిదాపుల్లోకి కూడా కాంగ్రెస్ చేరుకోలేదు అనే భరోసాతో ఉన్నారు. అం దుకు తగినట్లుగానే ఇండియా కూటమి కూడా రోజురోజుకు బలహీన పడుతుంది. వారిలో ఐక్యత లోపించింది. వారి మధ్య ప్రజల సమస్యలపై 'కామన్ ఎజెండా'ను ఇంకా రూపొందించుకోలేదు. కీలక నేతలు యుద్ధానికి ముందే రణ క్షేత్రం నుండి తప్పుకుంటున్నారు. కాంగ్రెస్ యువనేత పర్య టన పేరుతో దూరదూరంగా తిరుగుతున్నాడు. ఇందుకు భిన్నంగా బిజెపి పాలిత రాష్ట్రాలన్నింటిలో లోక్‌సభ ఎన్ని కలలోపే ఆ చట్టాన్ని తీసుకుని వచ్చేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ చట్టాన్ని తీసుకుని వచ్చేందుకు కమల నాథులు ద్విగుణీకృత ఉత్సాహంతో ముందుకు సాగుతున్నా రు. ఉమ్మడి పౌరస్మృతి మతమపరమైనది కాదు. దేశంలో అన్ని వర్గాల ప్రజలకు సమాన అవకాశాలు, హక్కులు కల్పించటమే ఈ చట్టం ముఖ్య ఉద్దేశం.**

డా. కోలాహలం రామ్‌కిషోర్

ఏది ఏమైనా 'ఉమ్మడి పౌరస్మృతి' అనే దానిని మన దేశంలో అమలు చేయాలి అనే బిజెపి చిరకాల వాంఛ సాకారమయ్యే దిశగా వడివడిగా దాని అడుగులు పడుతున్నాయి.బిజెపి ఎంతో కాలంగా కలలు కంటున్న ముఖ్యమైన లక్ష్యాలను గత పదేళ్లలో చాలావరకు నేర్చుకోగలిగింది. ముఖ్యంగా మొన్న అయోధ్యలో రామాలయం నిర్మాణం పూర్తికావడంతో బిజెపి మంచి జోరు మీద ఉంది. ఇప్పటికే కాశ్మీర్‌కి ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే రాజ్యాంగంలోని 370 అధికరణాన్ని మోడీ ప్రభుత్వం రద్దు చేసి ఘనవిజయం సాధించింది. ఇప్పుడు ఉత్తరాఖండ్‌లోని బిజెపి ప్రభుత్వం ఉమ్మడి పౌరసంస్కృతిని ఆమోదిస్తూ అసెంబ్లీ తీర్మానం చేసింది. ఈ 'ఉమ్మడి పౌరస్మృతి' ఆమోదించిన తొలిరాష్ట్రంగా ఉత్తరాఖండ్ చరిత్రను సృష్టించింది. ఈ చట్టం ద్వారా స్త్రీ, పురుష బేధం లేకుండా అందరూ సమానులేనని రుజువు చేయడమే ఉమ్మడి పౌరస్మృతి లక్ష్యం అని ప్రకటించింది.మానవజీవన ప్రయాణంలో కుటుంబ జీవితం ఒకప్రధాన ఘట్టం. దానిలో వివాహం, దత్తత మొదలైన పౌర జీవితాన్ని ప్రభావితం చేసి వ్యవహారాలలో ఈ'ఉమ్మడి పౌరస్మృతి' అనే చట్టం కీలకం కానున్నది. ఇప్పటికే ఈ తరహా చట్టాన్ని అమలు చేసేందుకు అస్సాం, రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు ప్రత్యేక ఆసక్తిని చూపిస్తున్నాయి. ఇవి అన్నీ బిజెపి పాలిత రాష్ట్రాలే కావటంతో పాటు కేంద్ర ప్రభుత్వం కూడా బిజెపి ఆధీనంలో ఉంది కనుక దీనిని అమలు చేయటంలో పెద్దగా ఆటంకాలు అంటూ ఏమీ ఎదురు కావు.ఈ చట్టం ప్రకారం 'సహజీవనం' సాగిస్తున్న జంటలు కూడా వెంటనే తమ బంధాన్ని రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి అనే నిబంధనను ఈ చట్టంలో చేర్చారు.ఒకవేళ ఎవరైనా అలా చేయించుకోకపోతే వారు చట్టం ప్రకారం శిక్షార్హులు అవుతారు. మూడు నెలల పాటు సహజీవనం చేసిన జంట తమ డిక్లరేషన్ తప్పక ఇవ్వాల్సిందే. లేకపోతే వారికి మూడు నెలలు జైలు శిక్షపడుతుంది. ఉత్తరాఖండ్ అసెంబ్లీ ఆమోదించిన ఈ బిల్లులో గిరిజనులకు మాత్రం మినహాయింపు ఇచ్చారు. ఈ సహజీవనం చేసుకున్నవారికి పుట్టిన పిల్లలకు, వారి సంతానానికి సమాన హక్కులు ఉంటాయి.ఈ చట్టం ద్వారా మహిళలకు రక్షణ లభిస్తుంది. ఇంతకు ముందు 'గోవా' ప్రాంతం పోర్చుగీస్ పాలనలో ఉన్నప్పుడు ఇలాంటిచట్టం అమలులో ఉండేది. ఈ చట్టం అమలైతే బాల్యవివాహాలు రద్దు అవుతాయి. ఇప్పటికే అరేబియా, ఇండోనేషియా, అదర్బజాన్, జర్మనీ, జపాన్, మొదలైన దేశాల్లో కూడా ఇలాంటి చట్టం అమలులో ఉంది. ఈ చట్టం అమలులోకి వచ్చిన తర్వాత మహిళలకు పూర్తి భద్రత లభిస్తుంది. ముఖ్యంగా,సహజీవనం పేరిట జరిగే మోసాలకు పరిష్కారం లభిస్తుంది.సహజీవనం అనే భావన, ఆచరణ కూడా సంప్రసమాజానికి ఆమోదయోగ్యం కాదు. కానీ పాశ్చాత్య దేశాల ప్రభావంతో వివాహం కాకుండా కొంతకాలం ఇష్టపూర్వకంగా సహజీవనం చేయటం కలతలు, విభేదాలు రాగానే వెంటనే విడిపోయి,ఎవరికి వారుస్వతంత్రంగా బ్రతకటం మామూలైపోయింది. ఈ నేపథ్యంలో ఎక్కువగా నలిగిపోతున్నది మహిళలు, వారికి కలిగిన సంతానం.సమాజ పరంగా అనేక అవమానాలను వారు ఎదుర్కొంటున్నారు. ఈ కష్టకాలంలో వారికి ఏ విధమైన చట్టపరమైన రక్షణ గానీ,తమ కుటుంబ బంధు మిత్రుల నుండి ఆదరణగానీ వారికి దొరకటం లేదు. ఇలాంటి సమస్యలతో సతమతం అయ్యే మహిళలకు ఈ





చట్టం రక్షణ కవచంలా పనిచేస్తుంది. అలాగే ముస్లీం సమాజంలో ఉన్న మహిళలు 'త్రిపుల్ తలాక్'తో అనేక వివక్షతలను ఎదుర్కొంటున్నారు. అందువల్ల త్రిపుల్ తలాక్ 'చట్టం రద్దు చేయటం ద్వారా మహిళల పట్ల వివక్షత లేకుండా చేశారు.ముస్లిం సంప్రదాయంలో ఇది మతపరమైన సమస్య మాత్రమే కాదు మొత్తంగా ముస్లీం మహిళల అందరిసామాజిక సమస్య ఇంతకాలం ఈ త్రిపుల్ తలాక్ అనేది పురుషులకు మాత్రమే ప్రయోజనకరంగా ఉండేది. ఎలాంటి లింగ వివక్షత ఉండరాదు. అని ఇప్పటికే అనేక మహిళా సంక్షేమ సంఘాలు దశాబ్దాలుగా దేశ విదేశాలలో పోరాటాలుచేశారు. అందుకే ముస్లీం మహిళలకు రక్షణ కల్పించే ఉద్దేశంలోనే 'త్రిపుల్ తలాక్'ను రద్దు చేస్తున్నామని భారత ప్రధాని నరేంద్ర మోడీ పార్లమెంటులో స్పష్టం చేశారు. ఇటీవల కాలంలో ఇస్లామిక్ దేశాలలో కూడా మార్పులు చోటు చేసుకుని ఈవిధానాన్ని రద్దే చేశాయని ఆయన పార్లమెంట్లో బలంగా తెలిపారు.సమానత్వం అనేది భావనలోనే కాకుండా ఆచరణలో చూపినప్పుడే అది సార్థకమవుతుంది. భవిష్యత్తులో దేశంలో అన్నీ రాష్ట్రాల్లో కూడా ఈ చట్టం అమల్లోకి వస్తే లింగ సమానత్వం సాధించిన దేశంగా భారత్‌కుమంచి పేరు వస్తుంది.'ఉమ్మడి పౌరస్మృతి'ని చాలా కాలం అనేక మంది అనేక కారణాలతో ఆచరణ సాధ్యం కాకుండా అడ్డుకుంటున్నారు. వారి ఉద్దేశ్యంలో 'ముస్లింల అంతర్గత మత సంప్రదాయాల్లో జోక్యం చేసుకోవడం ఎందుకు? వారి మనోభావాలను దెబ్బతీయటం ఎందుకు' అనే ధర్మసంకటంలో పడి ఇలాంటి భావాలను అడ్డుకుంటున్నారు. ఇప్పటికీ కొంతమంది అడ్డుకుంటున్నారు కూడా. దీనివల్ల మహిళలు నష్టపోతున్నారు. అనేక సమాన అవకాశాలూ,హక్కులను కోల్పోతున్నారు.మహిళలకు ఉద్యోగాల్లో, విశ్వ విద్యాలయంలో,విద్యాసంస్థల్లో ఇప్పటికే సమాన అవకాశాలు లభిస్తున్నాయి. వీటిని ఇంకా విస్తృతపరిచేందుకు 'ఉమ్మడి పౌరస్మృతి' ఎంతో ఉపయోగపడుతుంది.ఉత్తరాఖండ్‌లో 2022 అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఉమ్మడి పౌరస్మృతిపై ప్రజలకు వాగ్దానం చేసింది.రెండోసారి అధికారంలోకి వచ్చిన వెంటనే వెంటనే ముఖ్యమంత్రి 'పుష్కర్‌సింగ్ దామి' ఈబిల్లు అమలు సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు సుప్రీంకోర్టు రిటైర్ట్ న్యాయమూర్తి 'రంజనా పి.దేశాయ్' నేతృత్వంలో ఒక కమిటీని నియమించారు. ఈ కమిటీ రెండేళ్లపాటు కసరత్తు చేసింది. సంబంధిత వర్గాలతో అనేకసార్లు చర్చల తర్వాత ఆ కమిటీ తన సిఫారసులను ప్రభుత్వానికి అందజేసింది. ఈ సిఫారసుల్లో కుల, మతాలలో నిమిత్తం లేకుండా మహిళలందరికీ ఒకే తరహా చట్టాలు తీసుకుని రావడంతో తమపార్టీ కేంద్రంలో మళ్లీ అధికారంలోకి వస్తే, దేశమంతటా ఇలాంటి చట్టాన్ని తీసుకువస్తామని ఎన్నికల ప్రచారంలో బిజెపి నాయకులు ప్రజలకు వాగ్దానం చేయాలని నిర్ణయించుకున్నారు. రామాలయం నిర్మాణం సాకారం కావడంతో లోక్‌సభ ఎన్నికల్లో తమకిక తిరుగులేదనే ధీమాతో బిజెపి శ్రేణులు ఉత్సాహంగా ఉన్నారు. ఉమ్మడి పౌరస్మృతిని కూడా సహకారం చేస్తామన్న వారి వాగ్దానాలను జనం నమ్మేందుకు వీలుంది. బిజెపి ధీమా అంతా తమ పార్టీకి దరిదాపుల్లోకి కూడా కాంగ్రెస్ చేరుకోలేదు అనే భరోసాతో ఉన్నారు. అందుకు తగినట్లుగానే ఇండియా కూటమి కూడా రోజురోజుకు బలహీన పడుతుంది. వారిలో ఐక్యత లోపించింది. వారి మధ్య ప్రజల సమస్యలపై 'కామన్ ఎజెండా'ను ఇంకా రూపొందించుకోలేదు. కీలక నేతలు యుద్ధానికి ముందే రణ క్షేత్రం నుండి తప్పుకుంటున్నారు.కాంగ్రెస్ యువనేత పర్యటన పేరుతో దూరదూరంగా తిరుగుతున్నాడు. ఇందుకు భిన్నంగా బిజెపి పాలిత రాష్ట్రాలన్నింటిలో లోక్‌సభ ఎన్నికలలోపే ఆ చట్టాన్ని తీసుకుని వచ్చేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ చట్టాన్ని తీసుకుని వచ్చేందుకు కమల నాథులు ద్విగుణీకృత ఉత్సాహంతో ముందుకు సాగుతున్నారు. ఉమ్మడి పౌరస్మృతి మతమపరమైనది కాదు. దేశంలో అన్ని వర్గాల ప్రజలకు సమాన అవకాశాలు, హక్కులు కల్పించటమే ఈ చట్టం ముఖ్య ఉద్దేశం. ఇతర రాష్ట్రాలు కూడా ఈ చట్టాన్ని తెచ్చేందుకు ఆసక్తి చూపుతున్నాయి. ●

# రసాయనిక ఎరువుల్లేని వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి

పులి రాజు

వ్యవసాయంలో విషపూరితమైన క్రిమిసంహారక మందులను అధికంగా ఉపయోగించడం వల్ల ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య సమస్యలపై తీవ్రమైన ఆరోపణలు పెరిగాయి. ప్రపంచ ఆరోగ్యసంస్థ అంచనా ప్రకారం ప్రపంచవ్యాప్తంగా పురుగుమందుల వాడకంవల్ల మూడు మిలియన్ల మంది ప్రజలను ప్రభావితం చేస్తుంది. సంవత్సరానికి 20వేల మంది మరణిస్తున్నారని అంచనా వేసింది. సంతాన ఉత్పత్తి కూడా తగ్గుతుంది. ఈ పురుగుల మందు వలన ప్రజల ఆరోగ్యం,భూమి, పర్యావరణం దెబ్బతింటున్నాయి. ప్రపంచంలో పురుగుల మందుల ఉత్పత్తుల్లో అమెరికా, జపాన్, చైనా, భారతదేశం నాలుగో స్థానంలో ఉన్నాయి. పురుగల మందుల ఉత్పత్తుల్లో భవిష్యత్తులో భారతదేశం 'ద గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్'గా తయారయ్యే అవకాశంఉంది. ప్రభుత్వం భారతదేశం ప్రతి సంవత్సరం సుమారు 54,140 మెట్రిక్ టన్నుల పెస్టిసైడ్స్‌ను ఉపయోగిస్తున్నాం. మొదటిస్థానంలో మహారాష్ట్ర 13,175 మెట్రిక్ టన్స్, రెండోస్థానంలో పంజాబ్ 11,688 మెట్రిక్ టన్నుల పురుగుల మందులను ఉపయోగిస్తున్నారు. దేశంలో పెస్టిసైడ్స్ మూలంగా ప్రతి సంవత్సరం 42వేల కోట్లరూపాయల టర్నోవర్ అవుతున్నట్లు అంచనా. వ్యవసాయ ఉత్పత్తులను పెంచి, పంటలను కాపాడే లక్ష్యంతో వ్యవసాయంలో పురుగుల మందులు కీలకపాత్ర పోషిస్తున్నాయి. భారతదేశంలో ప్రభుత్వ ఆమోదం పొందిన 318 పురుగుమందుల కంపెనీలు ఉన్నాయి. ప్రపంచంలో ఒక హెక్టార్‌కు సగటున 500 గ్రాముల పురుగుల మందులు ఉపయోగిస్తున్నారు. భారతదేశంలో ఒక హెక్టారుకు 381 గ్రాముల పురుగల మందులు వాడుతున్నాం. ప్రపంచ సగటుకంటే తక్కువ.ముఖ్యంగా కూరగాయల సాగు దాదాపు 13-14శాతం వరకు పురుగుమందులువాడతారు. మిరప, బెండకాయలో హెక్టారుకు 5.13 గ్రాముల పురుగుల మందును వాడుతున్నారు. దేశంలో రైతులు ఎక్కువగా నిరక్షరాస్యులు కావడంతో పురుగుల మందుల వాడకం దుకాణం యాజమానిపై ఆధారపడి వాడుతున్నారు. ఏ రోగానికి ఏ




మందుకొట్టాలో ఎంత మోతాదులో కొట్టాలో కూడా రైతులకు పెద్ద అవగాహనలేదు. పురుగుల బారిటనుండి పంటను రక్షించుకొని ఎక్కువ దిగుబడి రావాలని రైతులు పురుగుల మందు ఉపయోగిస్తున్నారు. విచక్షణారహిత వినియోగం పర్యావరణానికి హాని కలిగించడమే కాకుండా మానవులకు ఆరోగ్యానికికూడా హానికరం.హరిత విప్లవం ప్రారంభం అధిక దిగుబడినిచ్చే విత్తనాల అభివృద్ధి కోసం వ్యవసాయ రసాయనాల విస్తృత వినియోగం. తత్ఫలితంగా దేశం ఆహారఉత్పత్తిలో స్వయం సమృద్ధిని సాధించింది. దేశంలో 234 పురుగుమందులలో 24 రకాల పెస్టిసైడ్స్ కేన్సర్ కారకాలుగా గుర్తించబడ్డాయి. కూరగాయలు, పండ్లలో క్రిమిసంహారక మందులను నిరంతరం ఉపయోగించడం వల్ల మానవ శరీరంలో ఈ పురుగుల మందుల రసాయనాలు పేరుకుపోయి, ఫలితంగా కేన్సర్ వంటి వ్యాధులు వస్తున్నాయి.దేశంలో ప్రజలు వారి ఆహారం ద్వారా ప్రతిరోజూ 0.5మిల్లీ గ్రాముల క్రిమిసంహారకాలను తీసుకుంటున్నారని 'నేషనల్ ఇన్సిస్ట్యూట్ ఆఫ్ కేన్సర్ ప్రివెన్షన్ అండ్ రీసెర్చ్ సెంటర్' వెల్లడించింది.రాజీవ్‌గాంధీ కేన్సర్ ఇన్‌స్టిట్యూట్, పరిశోధనా కేంద్రం భారతదేశంలో కేన్సర్‌కు మొదటి కారణం పొగాకు,రెండవ కారణం పురుగుల మందుల వాడకం అని ధ్రువీకరించింది.పురుగులమందులు, రసాయనిక ఎరువుల ఉపయోగంతో మెదడు,కాలేయ, చర్మం పునరుత్పత్తిని, పక్షుల జనాభా తగ్గడానికి దారితీస్తుంది. పక్షుల, జంతువుల మరణాలపై ప్రభావం చూపుతుంది.పురుగుల మందులు, రసాయనిక ఎరువులు వాడకం వల్ల భూమిలో రోజురోజుకు వానపాముల సంఖ్య తగ్గిపోవడంతో పంటల ఉత్పత్తి తగ్గుతుంది. క్రిమిసంహారకాలను, రసాయన ఎరువులను పొలాలకి ప్రయోగించినప్పుడు అది మొదట మట్టినికలుషితం చేస్తుంది. తర్వాత భూగర్భజలాలను కలుషితం చేస్తాయి.తాగే నీటిపైన ప్రభావంతో పుట్టే పిల్లలు వివిధ రకాల అంగవైకల్యంతో పుడతారు. నరాల సంబంధమైన వ్యాధులు కాలేయవ్యాధులు, కంటి సమస్యలు లాంటి అనేకరకాలైన వ్యాధులు వస్తాయి. కాబట్టి రైతులు అవసరం మేరకే పురుగుల మందులను,రసాయనిక ఎరువులను వాడాలి. పురుగుల మందులను రసాయనిక ఎరువుల ఉపయోగాన్ని దానివల్ల వచ్చే నష్టాలను రైతులకు ప్రభుత్వాలు వివరించాలి. పురుగుల మందుల, రసాయనిక ఎరువుల కంపెనీలపైన ప్రభుత్వ నియంత్రణ ఉండాలి. ●

# ఓట్లలూటీతో ప్రజాస్వామ్యం ఖూనీ

జె.జె.సి.పి. బాబూరావు

అతిపెద్ద ప్రజాస్వామ్యదేశంగా వర్ధిల్లుతున్న భారతదేశంలో నేడు నోట్లు, ఓట్లు, సీట్లు అనే ధోరణిలో ఎన్నికలు నిర్వహించబడుతున్న తరుణంలో నేడు ఏ ఎన్నికలు కూడా న్యాయంగా జరుగుతున్న దాఖలాలు కనిపించడం లేదు అనే విమర్శలు సర్వసాధారణంగా వెల్లువెత్తుతూనే ఉన్నాయి. సాధారణంగా ఎన్నికల్లో అభ్యర్థులు ఓట్ల కోసం ఓటర్లను అనేక విపరీత అంశాలతో ప్రభావితం చేస్తూ ప్రజాస్వామిక హననానికి పాల్పడుతున్నారు అనే విమర్శలు అనేకంగా వెలుగుచుస్తూనే ఉన్నాయి. ఎన్నికల అపహాస్య ప్రక్రియలో భాగంగా తాజాగా మరో కొత్త తరహాలో చండిగఢ్ మేయర్ ఎన్నికల అనంతరం ప్రిసైడింగ్ అధికారి బ్యాలెట్ పత్రాలను తారుమారు చేసి కెమెరాలకు అడ్డంగా దొరికిపోవడాన్ని గమనించవచ్చు. ఎన్నికల విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన ఒక ప్రిసైడింగ్ అధికారి తానే స్వయంగా బ్యాలెట్ పత్రాలను తారుమారు చేసి విరుద్ధ ఫలితాలను ప్రకటిస్తే ఇక ఆ ఎన్నికల ఫలితాలు బూటకం అని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు. చండీఘఢ్ మేయర్ ఎన్నికల్లో బిజెపి నుంచి మనోజ్ సోంకర్, ప్రతిపక్షాల కూటమి అభ్యర్థిగా కుల్దీప్ సింగ్ పోటీ చేశారు. ఈ ఎన్నికలో సంఖ్యాపరంగా చూసుకుంటే ఆప్-కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధించాల్సి ఉన్ననూ అలా జరగలేదు. ఓటు వేసిన ఆప్ -కాంగ్రెస్ పార్టీలకు చెందిన ఎనిమిది మంది కౌన్సిలర్ల బ్యాలెట్ పత్రాలను ప్రిసైడింగ్ అధికారి తారుమారు చేసి వాటిని చెల్లవని ప్రకటించి తద్వారా ప్రత్యర్థి పార్టీ అయిన బిజెపి పార్టీ అభ్యర్థి విజయం సాధించినట్లుగా ప్రకటించడం వివాదానికి దారితీసిన విషయాన్ని స్పష్టంగా గమనించవచ్చు. మొత్తం 36 మంది సభ్యులు గల చండీగఢ్ కార్పొరేషన్ కౌన్సిల్‌కి ఎన్నికలు జరగగా చండీగఢ్ మేయర్ ఎన్నికల లెక్కింపు జరిపిన రిటర్నింగ్ ఆఫీసర్ ఆప్-కాంగ్రెస్ కూటమి 20 ఓట్లు సాధించగా వాటిలో 8 ఓట్లు అస్పష్టంగా ఉన్నాయి అని పేర్కొని దరిమిలా ఆ ఓట్లు చెల్లవు అని ప్రకటించి అప్రజాస్వామికంగా వ్యవహరించిన తీరు ఏమాత్రం సహేతుకం కాదు. తత్ఫలితంగా ఆ బలాబలాలు తారుమారు కావడం అప్రజాస్వామ్యానికి నిదర్శనంగా నిలుస్తుంది. అంతిమంగా అలా చెల్లిన ఓట్లలో ఆప్ అభ్యర్థికి 12, బిజెపి అభ్యర్థికి 16 ఓట్లు వచ్చాయి అని నిర్ధారించి 16 ఓట్లతో బిజెపి



అభ్యర్థి మనోజ్ సోంకర్ గెలిచినట్లుగా రిటర్నింగ్ అధికారి ప్రకటించడం వివాదానికి ఆజ్యం పోసింది. ఓట్ల లెక్కింపు సజావుగా జరిగి ఉంటే కాంగ్రెస్ పార్టీ మద్దతు కలిగిన ఆప్ అభ్యర్థి సునాయసంగా గెలిచి ఉండేవారు. కాని ఫలితాలు తారుమారు అయ్యాయి. ఎన్నికల ఓట్ల లెక్కింపు తీరును సవాల్ చేస్తూ ఆప్ కౌన్సిల్ కుల్దీప్ ఎన్నికపై స్టే ఇవ్వాలని ముందుగా హైకోర్టును ఆశ్రయించగా హైకోర్టు నిరాకరించడంతో ఆయన సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయడం గమనార్హం. ఈ పిటిషన్‌పై సిజెఐ, జస్టిస్ చంద్రచూడ్, జస్టిస్ పార్థీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం విచారణ జరిపి మేయర్ ఎన్నికలను నిర్వహించిన రిటర్నింగ్ అధికారి పనితీరును తప్పుపడుతూ అంతిమంగా ప్రజాస్వామ్యం ఖూనీ అయినది' అని ఘాటు వ్యాఖ్యలు చేయడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు. రిటర్నింగ్ అధికారి వ్యవహరించాల్సిన తీరు ఇదేనా? ఎన్నికలను నిర్వహించాల్సిన తీరు ఇలాగేనా? అని ఆ రిటర్నింగ్ అధికారిపై సుప్రీంకోర్టు ధర్మాసనం తీవ్రస్థాయిలో ఘాటు వ్యాఖ్యలు చేయడాన్ని ప్రజలు, ప్రజాస్వామికవాదులు స్వాగతించడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు. బ్యాలట్ పత్రం మీద ఓటరు వేసిన గుర్తును స్వయంగా రిటర్నింగ్ అధికారి చేతితో చెరిపేసి ఫలితాన్ని తారుమారు చేసిన దృశ్యాన్ని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం వీడియోలో చూసి తీవ్ర అసహనాన్ని వ్యక్తీకరించడాన్ని గమనించవచ్చు. ఓట్లను చెరిపేయడానికి వీలులేని విధంగా బ్యాలట్ పేపర్లను రూపొందించే విధంగా ఎన్నికల కమిషన్ తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని ఈ ఘటన సూచిస్తుంది అని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఎన్నికల నిర్వహణ, కౌంటింగ్ సమయంలో ప్రిసైడింగ్ అధికారి వ్యవహరించిన తీరును ధర్మాసనం తీవ్రంగా తప్పుపట్టడాన్ని చాలా స్పష్టంగా గమనించవచ్చు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారు. ఇది ప్రజాస్వామ్యం హత్యే. ఆయనపై విచారణ జరపాలి అని సుప్రీంకోర్టు ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేయడాన్ని ప్రజలు ప్రజాస్వామికవాదులు హర్షించడం ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. బ్యాలెట్ పేపర్లు, వీడియోలతో సహా ఈ ఎన్నికకు సంబంధించిన అన్ని రికార్డులనూ భద్రపర్చాలని, వాటన్నింటినీ పంజాబ్, హర్యానా హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌కు అందచేయాలి అని ధర్మాసనం ఆదేశించడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు. ఏదిఏమైనా ఎన్నికల కమిషన్ ఇలాంటి ప్రజాస్వామ్యహత్యా ఘటనలు పునరావృతం కాకుండా కఠిన మార్గదర్శకాలు అమలు పరుస్తూ సజావుగా ఎన్నికలప్రక్రియని నిర్వహించే దిశగా ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ●

# ప్రజావాక్కు



### ప్రతిభ చాటితే ప్రభుత్వ ఉద్యోగం

ఎట్టకేలకు ఎన్నికలఏడాదిలో ఏపిప్రభుత్వం డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈనోటిఫికేషన్ ద్వారా 6100 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయనున్నారు. వీటిలో 2280ఎస్జీటి, 2299స్కూల్ అసిస్టెంట్, 1264 టిజిటి, 215 పిజిటి, 42 ప్రిన్సిపల్ పోస్టులు ఉన్నాయి. మార్చి 15నుంచి 30వరకు నియామక పరీక్షలు నిర్వహించనున్నారు. బిఈడి చేసిన వారికి కూడా ఎస్జీటి పోస్టులకు అవకాశం కల్పించారు. ఎడ్యుకేషన్‌లో డిప్లమా, బ్యాచిలర్ డిగ్రీ చదివి ఏళ్ల తరబడి ప్రైవేట్ సంస్థలలో పనిచేస్తున్న వారికి ఈ నోటిఫికేషన్ ఉపయోగకరం. పదవి విరమణ వయస్సు 62ఏళ్లు కాబట్టి అభ్యర్థుల గరిష్ట వయోపరిమితి 50 ఏళ్లకు పెంచి ఉండాల్సింది. పోటీ తీవ్రంగా ఉన్నందున కష్టపడి చదివితే ప్రభుత్వ ఉద్యోగాన్ని పొంది తమ కలలను నిజం చేసుకోవచ్చు. అప్రెంటిస్ విధానాన్ని తెర పైకి తేవడం బాధాకరం.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### అదనపు విద్యార్హతలు పరిగణనలోకి తీసుకోవాలి

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం త్వరలో నియమించబోయే లెక్చరర్, గురుకుల టీచర్, ఇతర నియామకాలలో నిర్ణయించిన విద్యార్హతలతోపాటుగా డిగ్రీ,పోస్టు గ్రాడ్యుయేషన్, పిహెచ్‌డి ఉపాధ్యాయ శిక్షణ, బిఇడి, ఎపిసెట్ వంటి ఉన్నత విద్య అర్హతతోపాటుగా, నిరుద్యోగుల ఎంప్లాయిమెంట్ సీనియారిటీ, వయోపరిమితి,ఎస్సీ,ఎస్టీ,బిసి వికలాంగుల రిజర్వేషన్ విధానంలో రాష్ట్రప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలి.

-రాపాక రవీందర్, జనగాం

### ప్రశ్నార్థకంగా మహిళల భద్రత

ఈమధ్యకాలంలో కేంద్ర,రాష్ట్రవ్యాప్తంగా మహిళలపై, చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యాలు, అత్యాచారాలు ఈ ప్రజాస్వామ్యానికే మాయని మచ్చగా నిలుస్తున్నాయి.ఒకవిధంగా చెప్పాలంటే ఇటీవల కాలంలో మహిళలపై జరుగుతున్న అమానుష దుర్ఘటనలు, లైంగిక వేధింపులు చూస్తుంటే కేంద్ర,రాష్ట్రవ్యాప్తంగా మహిళల భద్రత ఇక ప్రశ్నార్థకమేనా అనే అనుమానం పెనుభూతమవుతుంది.ప్రతి ఒక్కరు మహిళలపై జరుగుతున్న అమానుష అత్యాచారాలు, లైంగిక దాడులను నియంత్రించే విషయంలో తమవంతుగా భాగస్వాములై మహిళల మానప్రాణాలకు రక్షణగా నిలవాలి.

-బి.మధు, నంద్యాలజిల్లా

### సభా కాలాన్ని వృధా చేయకండి

ఇప్పుడు వెతకాల్సింది తప్పులు కాదు, చేయాల్సింది విమర్శలుకాదు. తెలంగాణ ప్రజలు ఆ సోయితో కాంగ్రెస్‌ని గెలిపించలేదు. మీరు మీకున్న ప్లానింగ్ ప్రాసెస్‌ని ముందు ఉంచండి అంతే కాని మీరు తప్పు చేశారు అంటే మీరు తప్పు చేశారు అని వాదులాడుకోవడానికి శాసనసభను వేదికగా చేసుకోవడం విచారకరం.గ్రావిటీ ద్వారా కృష్ణనీళ్లు నల్గొండ మహబూబ్ నగర్‌కి ఎలా అందించొచ్చు ఆలోచించండి. తెలంగాణకు చిన్న నీటి వనరులు పుష్కలంగా ఉన్నాయి. వాటిని ఏ విధంగా వాడుకలోకి తీసుకొని రావొచ్చు ఆలోచన చేయండి. అంతేకాని వాదులాడుకోవడం వల్లవచ్చే ఉపయోగం ఏమి లేదు. ఇవ్వాలా నీటి వనరులు తెలంగాణకి అందకపోతే ఎలా వరి ఇంత విస్తృతంగా పండేదికాదు. విద్యాసాగర్ రావు గారి కృషి ఫలితంగా గోదావరి బేసిన్‌లో రావలసిన 79 శాతం వాటాను తెలంగాణ ఇవ్వాలా వాడుకుంటుంది. అదే బచావత్ ఆర్డర్ ప్రకారం 68 శాతంవాటా సాధించాలిసరే. కనీసంలో కనీసం 50 శాతం నీళ్లు అయినా సాధించాలి.

-భారత అవినాష్, హనుమకొండ

### నిరాటంకంగా కొనసాగించాలి

విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పుకు నాంది పలికే దిశగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులందరికీ ఉదయం అల్పాహారం అందించే పథకాన్ని గత ప్రభుత్వం ప్రారంభించింది. గ్రామాల్లో ఉంటున్న తల్లిదండ్రులకు పిల్లలకు ఉదయాన్నే వంటచేసి పెట్టే తీరిక ఉండదు. కావున పాఠశాలల్లో పొద్దున్నే అల్పాహారం పెట్టడం వల్ల మధ్యాహ్నం భోజనం పెట్టడం వల్ల విద్యార్థులు ఆకలి బాధ లేకుండా ఉంటారు. కనుక ఈ పథకాన్ని ఇలాగే కొనసాగించాలి.

-కె.నారాయణ రావు, నల్గొండజిల్లా

### శబ్దకాలుష్యాన్ని నివారించాలి

మనిషి జీవన విధానానికి ఆటంకం, ప్రమాదం, ప్రాణాంతకం కలిగిస్తున్న వాటిలో శబ్దకాలుష్యం చాలా తీవ్రమైనది. తట్టుకోలేనంత శబ్దధ్వని మనిషికి,పక్షులకు, జంతువులకు ప్రాణాంతకమైంది. ఒక వైపు ప్రకృతిసృష్టించే ఉరుములు, పిడుగుల శబ్దాలతోపాటు అనేక దేశాలు ప్రయోగిస్తున్న అణుబాంబులు,ఫ్యాక్టరీలో ఉత్పత్తి తయారీలో వినిపించే ఘోరమైన శబ్దాలు ఇవన్నీ కాకుండా మనిషి రోడ్డు మీద ప్రయాణించాలంటే వాహనాల సైలెన్సర్లరోద,ఎయిర్ హారన్ కొట్టకూడదనే నిబంధన ఉన్నా ఎవరూ పట్టించుకోవడం లేదు.

-జి. వేణుగోపాల్, హైదరాబాద్

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

## పాక్‌లో నవాజ్ పార్టీ.. పిపిపి సంకీర్ణ సర్కార్

### ప్రధానిగా తెరపైకి బెనజీర్ భుట్టో తనయుడు



**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 13:** ఇటీవల జరిగిన పాకిస్తాన్ సార్వత్రిక ఎన్నికల్లో ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ దక్కలేదు. మొత్తం 265 స్థానాలకు జరిగిన ఎన్నికల్లో మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ సారథ్యంలోని పాకిస్తాన్ తెహ్రీక్ ఇ ఇన్సాఫ్ పార్టీ నుంచి పోటీ చేసిన స్వతంత్రులు 101 చోట్ల విజయం సాధించారు. తర్వాత నవాజ్ షరీఫ్ పార్టీ పాకిస్థాన్ ముస్లిం లీగ్ ఎన్ 75 చోట్ల, పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ 54 సీట్లలో గెలుపొందాయి. ఎవరికీ పూర్తిస్థాయి సంఖ్యాబలం లేకపోవడంతో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు ప్రయత్నాలు ఊపందుకున్నాయి. సైన్యం ఆశీస్సులు పుష్కలంగా ఉన్న నవాజ్ షరీఫ్ పాకిస్తాన్ పగ్గాలు చేపట్టేందుకు దాదాపు రంగం సిద్ధమైంది. షరీఫ్ నేతృత్వంలోని పిఎంఎల్ఎన్, బిలావల్ భుట్టో జర్దారీ నాయకత్వంలోని పిపిపిలు సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటుకు సూత్రప్రాయంగా అంగీకరించాయి. అయితే, అధికార పంపకంపై కొన్ని కీలక ప్రతిపాదనలు ముందుకొచ్చినట్లు సమాచారం. తమ అధ్యక్షుడు బిలావల్ భుట్టో జర్దారీకి ప్రధాని పదవి కావాలని పిపిపి గట్టిగా పట్టుబడినట్లు తెలుస్తోంది. దీంతో ప్రధాని పదవిని పిఎంఎల్ ఎన్ మూడేళ్లు, పిపిపి రెండేళ్లు పంచుకోవాలన్న ప్రతిపాదనపైనా కసరత్తు జరుగుతోందని బిలావల్ వర్గాలు చెబుతున్నాయి. అలాగే, ప్రావిన్సుల్లోనూ ఈ రెండు పార్టీల సంకీర్ణ ప్రభుత్వాలను ఏర్పాటు చేయడానికి చర్చలు జరుగుతున్నాయి. అక్కడ కూడా ముఖ్యమంత్రి పదవి కూడా ఫిఫ్టీ ఫిఫ్టీ విధానానికి పట్టుబడుతున్నారు. గతంలో 2013 ఎన్నికలప్పుడు బలూచిస్థాన్ ప్రావిన్సుల్లో పిఎంఎల్ఎన్, నేషనల్ పార్టీలు సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటుచేయగా సిఎం పదవిని చెరో రెండున్నరేళ్లు దక్కింది.

## కర్ణాటకలో మారనున్న సమీకరణాలు

## ఎన్నికల బరిలోకి రాజ్‌కుమార్ ఫ్యామిలీ!



**బెంగళూరు, ఫిబ్రవరి 13:** మాజీ ముఖ్యమంత్రి కుటుంబంలోని ముగ్గురి మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో శివమొగ్గ లోక్‌సభ నియోజకవర్గం సీటు పంపిణీ విషయంలో ఏ విషయం కొలిక్కిరాలేదు. మాజీ ముఖ్యమంత్రి బంగారప్ప కుమార్తె, కన్నడ కంఠీరవుడు డాక్టర్ రాజ్‌కుమార్ ఇంటి పెద్ద కోడలు. హ్యాట్రిక్ హీరో డాక్టర్ శివరాజ్‌కుమార్ భార్య గీతా శివరాజ్‌కుమార్ ఈ సారి ఎలాగైనా లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసి గెలవాలనే పట్టుదలతో ఉన్నారని వెలుగు చూసింది. కర్ణాటకలోని 28 లోక్‌సభ నియోజకవర్గాల్లో అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవాలని కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్లాన్ చేసింది. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో చేసిన తప్పుతో అధికారానికి దూరం అయిన బిజెపి ఎలాగైనా లోక్‌సభ ఎన్నికల్లో మళ్లీ పుంజుకోవాలని ప్రయత్నాలు చేస్తోంది. శివమొగ్గతో పాటు చాలా నియోజవర్గాల్లో ఇన్‌చార్జి మంత్రులు పోటీకి దిగే అవకాశం ఉందని కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు నాయకులు చెబుతున్నారు. శివమొగ్గ నుంచి కర్ణాటక మాజీ సిఎం బంగారప్ప కుమారుడు, ప్రస్తుత మంత్రి మధు బంగారప్ప బరిలోకి దిగుతారని వెలుగు చూడటం ఉత్కంఠగా మారింది. మరోవైపు మంత్రి మధు బంగారప్ప సోదరి, హ్యాట్రిక్ హీరో శివకుమార్ భార్య గీతా శివకుమార్ కూడా శివమొగలో పోటీ చేయడానికి ప్రయత్నిస్తున్నారని మీడియాలో ప్రచారం సాగుతోంది. శివమొగ్గ సీటు గీతా శివరాజ్ కుమార్‌కు ఇచ్చి ఉత్తర కన్నడ లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఆమె సోదరుడు కుమార్ బంగారప్ప లేదా ఆర్ దేశ్ పాండేకి ఇవ్వాలని సిద్ధరామయ్య, డికెశివకుమార్ ఆలోచిస్తున్నారని తెలిసింది. కుమార్ బంగారప్ప శివమొగ్గ లోక్‌సభ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తారని జోరుగా ప్రచారం జరుగుతోంది. కుమార్ బంగారప్పను రంగంలోకి దించి ఈడిగ కులం ఓట్లు రాబట్టి బిజెపికి మాస్టర్ స్ట్రోక్ ఇచ్చేందుకు కాంగ్రెస్ సిద్ధమైందని తెలిసింది. మరోవైపు ఉత్తర కన్నడలో గీతా శివరాజ్‌కుమార్, శివమొగ్గలో కుమార్ బంగారప్ప పోటీ చేస్తారని ప్రచారం జరుగుతోంది. కుటుంబ కలహాలు సద్దుమణిగేలా సిఎం సిద్ధరామయ్య, డికె శివకుమార్ బంగారప్ప ఫ్యామిలీ విషయంలో చర్చలు జరుపుతారని తెలిసింది. ఇదే విషయం ఆలోచించి దక్షిణ కన్నడ లోక్‌సభ ఎన్నికల ఇన్‌ఛార్జ్ మంత్రిగా మధు బంగప్పను నియమించినట్లు సమాచారం. ఉత్తర కన్నడ, దక్షిణ కన్నడ ఎన్నికల ప్రచారంలో మధుబంగప్ప చురుకుగా పాల్గొంటున్నారు. శివమొగ్గలో కుమార్ బంగారప్పను తీసుకురావాలని కాంగ్రెస్ హైకమాండ్ మాస్టర్‌ప్లాన్ వేసింది. గతంలో కుమార్ బంగారప్ప కాంగ్రెస్‌లో చేరేందుకు మొగ్గు చూపారు. అదే సమయంలో కుమార్ బంగారప్ప కాంగ్రెస్‌లో చేరడానికి ఆయన సొంత సోదరుడు, ప్రస్తుత మంత్రి మధుబంగప్ప అడ్డు పడుతున్నారని, అందుకే సిద్ధరామయ్య సందిగ్ధంలో పడ్డారని ప్రచారం జరిగింది.



## సినీనటి జయప్రదను వెంటనే అరెస్ట్ చేయండి

### ప్రజాప్రతినిధుల కోర్టు ఆదేశాలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి13:** సినీనటి, మాజీ ఎంపి జయప్రదను సమస్యలు చుట్టుముట్టాయి. ఆమెను వెంటనే అరెస్ట్ చేయాలని ప్రజాప్రతినిధుల కోర్టు పోలీసులను ఆదేశించింది. వివరాల్లోకి వెళ్తే 2019 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి ఎంపి అభ్యర్థిగా యూపిలోని రాంపూర్ నుంచి జయప్రద పోటీ చేశారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారంటూ ఆ సమయంలో ఆమెపై అక్కడ కేసులు నమోదయ్యాయి. ఈ కేసులకు సంబంధించిన విచారణ ప్రజాప్రతినిధుల కోర్టులో జరిగింది. అయితే కోర్టుకు హాజరు కావాలంటూ ఎన్నిసార్లు నోటీసులు జారీ చేసినా ఆమె స్పందించలేదు. దీంతో గతంలో ఒకసారి ఆమెకు నాన్‌బెయిలబుల్ వారెంట్‌ను జారీ చేయాలని కోర్టు ఆదేశించింది. ఇప్పటి వరకు ఏడు సార్లు వారెంట్ జారీ చేసిన పోలీసులు ఆమెను అరెస్ట్ చేయలేదని ప్రభుత్వ న్యాయవాది వాదించారు. ఈ క్రమంలోనే ఆమెను వెంటనే అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచాలని రాంపూర్ ఎస్పీని కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను ఫిబ్రవరి 27కి వాయిదా వేసింది.

## కోటాలో మరో విద్యార్థి బలన్మరణం..



### యేడాదిలో నాలుగో ఘటన

**కోటా, ఫిబ్రవరి 13:** రాజస్థాన్‌లోని కోటాలో విద్యార్థుల వరుస ఆత్మహత్యలు కలవరపెడుతున్నాయి. ఐఐటి జెఇఇకి సిద్ధమవుతోన్న మరో విద్యార్థి బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఆత్మహత్యల కట్టడికి చర్యలు చేపడుతున్నప్పటికీ, ఈ యేడాదిలో ఇది నాలుగో మరణం కావడం ఆందోళన కలిగిస్తోంది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, ఝార్ఖండ్‌కు చెందిన శుభ్ చౌధరీ, గత రెండేళ్లుగా ఐఐటి జెఇఇకి సిద్ధమవుతున్నాడు. సోమవారం జెఇఇ మెయిన్ ఫలితాలు వెల్లడయ్యాయి. ఈ పరీక్షలో తన అంచనాకు తగ్గట్టుగా మార్కులు సాధించలేక పోయాడు. ఫలితాలు చూసుకున్న తర్వాత గదికి వచ్చేశాడు. మంగళవారం ఉదయం సీలింగ్‌కు ఉరేసుకుని వేలాడుతున్న అతడి మృతదేహాన్ని గుర్తించారు. పోలీసులు శుభ్ కుటుంబానికి సమాచారం ఇచ్చారు. శవపరీక్ష తర్వాత పూర్తి వివరాలు తెలుస్తాయని వెల్లడించారు. వివిధ పోటీపరీక్షల కోచింగ్ సెంటర్లకు ప్రసిద్ధి చెందిన 'కోటా'లో ఇతర రాష్ట్రాల నుంచి ఎంతో మంది విద్యార్థులు వచ్చి శిక్షణ పొందుతారు. ఒత్తిడితోనే ఇలా బలవన్మరణానికి పాల్పడుతున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈఆత్మహత్యలు తగ్గించేందుకు రాజస్థాన్ ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటోంది. కోటాలోని విద్యార్థుల కోసం హెల్ప్‌లైన్ నంబర్లు అందుబాటులో ఉంచింది.

## లోక్‌సభలో ఐదేళ్లలో ఒక్కసారి కూడా మాట్లాడని 9మంది ఎంపిలు

### వారిలో ఆరుగురు బిజెపి సభ్యులే!



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** మరికొన్ని రోజుల్లో దేశంలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. ఇటీవలే పార్లమెంట్ సమావేశాలు ముగియగా.. కేంద్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. దీంతో ఈ ఐదేళ్ల కాలానికి లోక్‌సభ సమావేశాలు ముగిశాయి. 17వ లోక్‌సభ చివరిగా మొన్నటికే వాయిదా పడింది. ఈ క్రమంలోనే లోక్‌సభ సెక్రటేరియట్ కొన్ని ఆసక్తికర అంశాలను వెల్లడించింది. ఈ 17వ లోక్‌సభకు ఎన్నికైన వారిలో 9 మంది ఎంపిలు. ఈ ఐదేళ్ల కాలంలో ఒక్కసారి కూడా సభలో మాట్లాడలేదని పేర్కొంది. ఆ 9 మంది ఎంపిలు ఎలాంటి చర్చలో పాల్గొనలేదని తెలిపింది. 17వ లోక్‌సభ సమావేశాలు ఈ నెల 10న నిరవధికంగా వాయిదా పడ్డాయి. అంటే మళ్లీ లోక్‌సభకు ఎన్నికలు జరిగి కొత్త ఎంపిలు ఎన్నిక అయిన తర్వాత 18వ లోక్‌సభ కొలువుదీరనుంది. ఎన్నికలకు కొన్ని రోజుల సమయం ఉన్నా.. పార్లమెంట్ సమావేశాలు మాత్రం ముగిశాయి. అయితే గత ఐదేళ్ల కాలంలో లోక్‌సభలో 9 మంది ఎంపిలు ఒక్కసారి కూడా నోరు విప్పలేదని తాజాగా లోక్‌సభ సచివాలయం తెలిపింది. ఇక ఆ తొమ్మిది మంది ఎంపిల్లో బాలీవుడ్ స్టార్లు సన్నీ డియోల్, శత్రుఘ్నసిన్హా ఉన్నారు. సన్నీడి యోల్ తొలిసారిగా గురుదాస్‌పూర్ నుంచి ఎన్నికయ్యారు. అయితే గత ఐదేళ్లలో సన్నీడియోల్ కొన్ని సందర్భాల్లో లిఖితపూర్వక సమాధానాలు ఇవ్వగా.. ఇక శత్రుఘ్నసిన్హా మాత్రం ఆ మాత్రం కూడా చేయలేదని లోక్‌సభ సెక్రటేరియట్ వెల్లడించింది.

2019లో 17వ లోక్‌సభ కొలువుదీరగా.. తొలి సమావేశాలు జూన్ 17న ప్రారంభమయ్యాయి. లోక్‌సభలో ఉన్న మొత్తం 543 ఎంపిలలో ఈ 5 యేళ్ల కాలంలో ఎటువంటి చర్చలో పాల్గొనని వారి సంఖ్య 9మంది కాగా.. అందులో ఆరుగురు ఎంపిలు బిజెపికి చెందినవారే కావడం గమనార్హం. మిగిలిన వారిలో ఇద్దరు తృణమూల్ కాంగ్రెస్, మరొకరు బిఎస్పీ ఎంపి ఉన్నారు. తృణమూల్ కాంగ్రెస్‌పార్టీ నుంచి శత్రుఘ్న సిన్హా తోపాటు దిబ్యేందు అధికారి.. బిఎస్పీ నుంచి ఎంపి అతుల్‌కుమార్ సింగ్ లోక్‌సభ ఐదేళ్ల కాలంలో మాట్లాడలేదు. ఇక బిజెపి నుంచి సన్నీడియోల్‌పాటు రమేశ్ చందప్ప జిగజినాడి, బిఎన్ బచేగౌడ, ప్రధాన్ బారువా, అనంత్ కుమార్ హెగ్డే, వి శ్రీనివాస్ ప్రసాద్ ఉన్నారు.

2022 ఏప్రిల్ 16వ తేదీన జరిగిన లోక్‌సభ ఉపఎన్నికల్లో టిఎంసి తరఫున పోటీ చేసిన శత్రుఘ్నసిన్హా విజయం సాధించి లోక్‌సభలో అడుగుపెట్టారు. లోక్‌సభలో జరిగేప్రశ్నో త్తరాలు, జీరో అవర్‌లో సన్నీడియోల్ ఒక్కసారి కూడా పాల్గొనకపోవడం గమనార్హం. అయితే సభలో మాట్లాడాలని స్పీకర్ ఓంబిర్లా రెండుసార్లు సన్నీ డియోల్‌ను కోరినా ఆయన నోరు విప్పలేదని తెలుస్తోంది.



## బిజెపిలో చేరిన అశోక్ చవాన్..

**ముంబై, ఫిబ్రవరి 13:** సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మహారాష్ట్రలో సీనియర్ నేతలు కాంగ్రెస్ పార్టీని వీడుతున్నారు. ఇటీవల హస్తం పార్టీలో ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసిన మాజీ ముఖ్యమంత్రి అశోక్ చవాన్ బిజెపిలో చేరారు. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా ప్రకటించారు. రాజ్యసభ ఎన్నికలకు బుధవారం నామినేషన్ వేయనున్నారు. చవాన్ విలేకరులతో మాట్లాడుతూ, ఈ రోజు నా జీవితంలో కొత్త రాజకీయ ప్రయాణానికి నాంది. బిజెపిలో చేరడం నా స్వతంత్ర నిర్ణయం అని అన్నారు. చవాన్ 2014–2019 లో రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్‌గా బాధ్యతలు నిర్వహించారు. అభ్యర్థుల ఎంపిక విషయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నానా పటోలేతో ఉన్న విభేదాలే ఆయన రాజీనామాకు దారితీసి ఉండొచ్చని వార్తలు వచ్చాయి. కాగా కొద్ది కాలంగా మహారాష్ట్రలోని కాంగ్రెస్ నాయకులు ఆ పార్టీకి గుడ్‌బై చెబుతున్నారు. సీనియర్ నాయకుడు, కేంద్ర మాజీ మంత్రి మిలింద్ దేవ్‌రా ఇటీవల కాంగ్రెస్‌కు వీడ్కోలు పలికి ఏక్‌నాథ్ శిందే శివసేలో చేరారు. ఆ తర్వాత 48యేళ్లుగా పార్టీలో ఉన్న బాబా సిద్ధిక్ కాంగ్రెస్ నుంచి అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్‌సిపిలో చేరిన విషయం విదితమే. బిజెపి ముంబయి కార్యాలయంలో పార్టీ అధినేతలు, డిప్యూటిసిఎం దేవేంద్ర ఫడ్నవిస్‌ల సమక్షంలో పార్టీ సభ్యత్వం స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇకనేటినుంచి తాను తన జీవితంలో కొత్తకెరీర్‌ను ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీని విమర్శించడం కానీ, పార్టీపరంగా ఎవ్వరినీ విమర్శించని అశోక్‌చవాన్ హుందాగా వ్యవహరించారు. అయితే బిజెపి ఆయనకు రాజ్యసభ సభ్యత్వం హామీ ఇవ్వడం వల్లనే ఆయన పార్టీకి రాజీనామాచేసి బిజెపిలో చేరినట్లు కాంగ్రెస్ వర్గాలు ఆరోపిస్తున్నాయి.

## ఎన్నికల కమిషనర్ల నియామక చట్టంపై స్టేకు సుప్రీం నిరాకరణ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** కేంద్ర ఎన్నికల సంఘంలో కమిషనర్లు, ముఖ్య ఎన్నికల కమిషనర్ నియామకాలకు సంబంధించి కేంద్రంతెచ్చినచట్టంపై స్టే విధించేందుకు సుప్రీం బెంచ్ నిరాకరించింది. ఇదే అంశంపై దాఖలయిన ఈ కేసును పెండింగ్ కేసుల జాబితాలో ఉంచాలని సూచించింది. ఈ పిటిషన్లన్నింటినీ ఏప్రిల్‌నెలలోనే విచారణ చేస్తామని, సార్వత్రిక ఎన్నికలకు ముందు మాత్రమే వీలువుతుందని కోర్టు సూచించింది. అయితే ఇందుకు సంబంధించి వివరణ ఇవ్వాలని కేంద్రానికి సుప్రీం నోటీసులు జారీచేసింది. ప్రజాస్వామ్య సంస్కరణల సంఘం ఇందుకు సంబంధించి ఒక కొత్తపిటిషన్‌ను దాఖలుచేసింది. ఈకేసును ఎడిఆర్ తరపున వాదిస్తున్న ప్రశాంత్ భూషణ్ ఈపిటిషన్‌పై వాదనలు వినిపిస్తూ చట్టాన్ని రద్దుచేయాల్సిన అవసరం ఉందని, ఎందుకంటే ఎన్నికల కమిషనర్లలో ఒకరయిన అనూప్‌చంద్రపాండే బుధవారం రిటైర్ అవుతున్నారని చెప్పారు. ఇక కొత్తచట్టం ప్రకారం చూస్తే ముగ్గురుసభ్యుల కమిటీ సిఫారసుతోనే నియామకాలుజరుగుతాయని ఉందని చెప్పారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని మినహాయించి ఈసారి ప్రధానినరేంద్రమోడీ, కేంద్ర మంత్రివర్గంనుంచి ఒకరు అని ఉన్నారు. మూడో వ్యక్తిగా చీఫ్‌జస్టిస్‌ను ఈసారి కమిటీలో చేర్చకపోవడం ఏమిటని అన్నారు. సుప్రీంబెంచ్‌పై ఇద్దరు న్యాయమూర్తులు జస్టిస్ సంజీవ్‌ఖన్నా, జస్టిస్ దీపాంకర్ గుప్తాలుమాట్లాడుతూ రాజ్యాంగ విలువలపై చర్చలు అనవసరం అన్నారు. మేం తాత్కాలిక ఊరటను ఇవ్వలేమని, రాజ్యాంగ విలువలు, కాలపరిమితికి సంబంధించి ఎప్పుడూ అనవసరంగా భావించకూడదని తాత్కాలిక ఉపశమనం కల్పించేందుకు అవసరమయిన పారామీటర్లు ఏమిటన్నది మాకు తెలుసునని బెంచ్ న్యాయవాది ప్రశాంత్‌భూషణ్‌కు వివరించింది. గతనెలలో కూడా కోర్టు ఈ చట్టాన్ని రద్దుచేసేందుకు నిరాకరించింది. కాంగ్రెస్ నాయకుడు జయాఠాకూర్ దాఖలుచేసిన ఈ పిటిషన్‌ను ఇప్పటికే పరీక్షించామని, కేంద్రానికి నోటీసులు, ఎన్నికల సంఘానికి కూడా నోటీసులు పంపించామని జడ్జిలువివరించారు. ఈచట్టంద్వారా ప్రధాని నరేంద్రమోడీ, అధికారంలో ఉన్న బిజెపికి ఎన్నికల సంఘం కమిషనర్లనియామకంపై పట్టు మరింతపెరుగుతుందని, నిష్పాక్షిక నియామకాలు అంటూ ఉండవని జయాఠాకూర్ వాదించారు. ఇకపై మోడీయే ఎన్నికల కమిషన్‌ను పర్యవేక్షించే విధంగా తయారవుతుందన్నారు. గత ఏడాది మార్చిలో జరిగిన విచారణలో కోర్టుకూడా మూడో వ్యక్తిగా సుప్రీంప్రధాన న్యాయమూరినత ఉంటారని అన్నారు. అయితే వివాదాస్పదంగా ఈ నిర్ణయాన్ని తిప్పికొడుతూ ప్రభుత్వం బిల్లును పాస్‌చేసింది. చీఫ్‌జస్టిస్ స్థానంలో కేంద్ర కేబినెట్‌నుంచి ఒకరిని నియమించింది. ఈ బిల్లును లోక్‌సభలో గత ఏడాది డిసెంబరులోనే ఆమోదించారు. అయితే విపక్షం మాత్రం ఈ బిల్లుపట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తంచేస్తూ ఈ బిల్లు వల్ల ఎన్నికల సంఘం స్వతంత్రప్రతిపత్తిని హరించినట్లవుతుందని వాదించింది.



## ఉక్రెయిన్‌పై తొలిసారి జిర్కాన్ క్షిపణిని ప్రయోగించిన రష్యా..



**మాస్కో, ఫిబ్రవరి 13:** రష్యా తన అమ్ముల పొదిలోని అత్యాధునిక అస్త్రాన్ని ఉక్రెయిన్‌పై ప్రయోగించింది. ఈ విషయాన్ని మాస్కో బహిర్గతం చేయకపోయినా, కీవ్ ఫోరెన్సిక్ పరిశోధనా సంస్థ బృందం గుర్తించింది. ఫిబ్రవరి 7వ తేదీన కీవ్‌పై జరిగిన ఒక దాడిలో జిర్కాన్ హైపర్‌సోనిక్ క్రూజ్ క్షిపణిని వాడినట్లు ఆ బృందం వెల్లడించింది. 'సేకరించిన శకలాలు, విడిభాగాల ముక్కలు, దాడి జరిగిన తీరు ఆధారంగా ఇది ఏమిటో గుర్తించాము. యుద్ధంలో తొలిసారి రష్యా జిర్కాన్‌ను ప్రయోగించింది' అని ఆ సంస్థ ప్రకటించింది. కాకపోతే దీనిని ఎక్కడి నుంచి ప్రయోగించారనే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. ఇప్పటికే మాస్కో నుంచి నిత్యం జరుగుతున్న దాడులతో కీవ్ గగనతల రక్షణ వ్యవస్థ పూర్తిగా అలసిపోయింది. తాజాగా రష్యా జిర్కాన్ క్షిపణుల వినియోగం ప్రారంభించడంతో ఉక్రెయిన్ సమస్యలు మరింత పెరిగినట్లయింది. ఒక్కసారి ఈ క్షిపణి గాల్లోకి ఎగరడం మొదలుపెడితే దానిని ప్రపంచంలోని ఏ అత్యున్నత గగనతల రక్షణ వ్యవస్థ అడ్డుకోలేదు. అమెరికాకు చెందిన మిస్సైల్ డిఫెన్స్ అడ్వొకసి అలయన్స్ అంచనా ప్రకారం ఈ క్షిపణి గంటకు 9,900 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించగలదు. వారు చెప్పిన సమాచారం నిజమైతే, ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన క్షిపణి జిర్కాన్. దానిని అడ్డుకోవడం అసాధ్యం. ఈ క్షిపణి ప్రయాణించే సమయంలో వేగానికి చుట్టూ ప్లాస్మా మేఘంతో వలయం ఏర్పడుతుంది. గగనతల రక్షణ వ్యవస్థల నుంచి వచ్చే రాడార్ సంకేతాలను అది తనలో కలిపేసుకొని ప్రతిఫలించనివ్వదు. దీంతో ఈ క్షిపణిని గుర్తించలేం అని ఆ సంస్థ తన వెబ్‌సైట్‌లో పేర్కొంది. అమెరికాకు చెందిన ఏజిస్ క్షిపణి రక్షణ వ్యవస్థకు శత్రు అస్త్రాలను నేలకూల్చడానికి 8–10 సెకన్ల సమయం అవసరం. ఇంత స్వల్ప వ్యవధిలో జిర్కాన్ 20 కిలోమీటర్లు ప్రయాణిస్తుంది. అందువల్ల ఏజిస్ క్షిపణికి కూడా అది అందదని రష్యా నిపుణులు చెబుతున్నారు. గతేడాది జనవరిలో జరిగిన ఓ కార్యక్రమంలో రష్యా అధ్యక్షుడు పుతిన్ మాట్లాడుతూ తమ దేశాన్ని విదేశీ శక్తుల నుంచి కాపాడడానికి జిర్కాన్ ఓ నమ్మదగిన ఆయుధమన్నారు.

## శ్రీలంక, మారిషస్‌లో భారత్ యుపిఐ సేవలు

### మూడు దేశాల ప్రధానులచే ప్రారంభం



**అబుదాబి, ఫిబ్రవరి 13:** యుపిఐ సేవలు శ్రీలంక, మారిషస్ దేశాల్లో ప్రారంభమయ్యాయి. భారత, శ్రీలంక, మారిషస్ ప్రధానులు నరేంద్రమోడీ, రణిల్ విక్రమసింఘే, ప్రవింద్ జుగ్నాథ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డిజిటల్ చెల్లింపులను ప్రారంభించారు. గత యేడాది జూలైలో శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే భారత పర్యటన సందర్భంగా శ్రీలంకలో యుపిఐ సేవలకు సంబంధించి ఒప్పందంపై సంతకం చేసిన విషయం విదితమే. ఈ క్రమంలో రెండు దేశాల్లో యుపిఐ సేవలను ప్రారంభించిన తర్వాత ప్రధాని మోడీ మాట్లాడుతూ హిందూ మహాసముద్ర ప్రాంతంలోని మూడు దేశాలకు ఇది ప్రత్యేకమైన రోజు అని పేర్కొన్నారు. నేడు మనం మన చారిత్రక సంబంధాలను ఆధునిక డిజిటల్ మార్గంలో అనుసంధానిస్తున్నామని.. ప్రజలకిచ్చిన అభివృద్ధి వాగ్దానాలకు ఇదే నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఫిన్‌టెక్ కనెక్టివిటీ క్రాస్ బోర్డర్ లావాదేవీల్లో సహాయం చేయడమే కాకుండా సరిహద్దుల మధ్య సంబంధాలను బలోపేతం చేస్తుందన్నారు. డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ భారతదేశంలో పెద్దమార్పును తీసుకువచ్చిందని, పల్లెల్లో చిన్న వ్యాపారులు సైతం డిజిటల్ చెల్లింపులు చేస్తున్నారని, ఇందులో సౌలభ్యంతోపాటు వేగం కూడా ఉంటుందన్నారు. 'నైబర్‌హుడ్ ఫస్ట్' అనేది భారత దేశ విధానమన్నారు. మారిషస్‌లో యుపిఐ సేవల ప్రారంభంపై ఆ దేశ ప్రధాని ప్రవింద్ జుగ్నాథ్ హర్షం వ్యక్తం చేశారు. రూపేకార్డ్‌ను జాతీయ చెల్లింపుల స్విచ్‌తో కోబ్రాండ్ చేసినట్లు పేర్కొన్నారు. మారిషస్‌లో దేశీయ కార్డ్‌గా పరిగణించబడుతుందన్నారు. భారత్–మారిషస్ సాంస్కృతిక, వాణిజ్యంతో సంబంధాలను పంచుకుంటున్నామన్నారు. ఇది శతాబ్దాలుగా ఉందని.. దాన్ని కొత్త దిశలో తీసుకెళ్తున్నామన్నారు. శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే మాట్లాడుతూ రామమందిరం ప్రారంభోత్సవం సందర్భంగా ప్రధానికి అభినందనలు తెలిపారు. యుపిఐ సేవల ప్రారంభంతో రెండు దేశాల మధ్య సాంస్కృతిక, ఆర్థిక సంబంధాలను ప్రతిబింబిస్తున్నారు.

## దేశంలో కరోనా తాజా కేసులు-123, మరో నలుగురు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఫిబ్రవరి13:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 123 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా నలుగురు మృతి.

దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,27,348కు చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,93, 006మంది కోలుకోగా 876 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,466కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,75,567 కి చేరగా, 80,26,759 మంది వరకు కోలుకున్నారు. 1,48,589 మంది ప్రాణాలు కోల్పోయారు.

కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 69,17,544కి చేరింది. అందులో 68,45,427 మంది కోలుకున్నారు. 72,102మంది మరణించారు.

## అమెరికా అధ్యక్ష బాధ్యతలకు సిద్ధమే: కమలా హారిస్



**వాషింగ్టన్, ఫిబ్రవరి 13:** అమెరికా అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించడానికి తాను సిద్ధమేనని ఉపాధ్యక్షురాలు కమలాహారిస్ అన్నారు. ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయం వెల్లడించారు. అధ్యక్షుడు జో బైడెన్ జ్ఞాపకశక్తి, వయసుపై తీవ్ర విమర్శలు వస్తోన్న వేళ, ఆమె స్పందన ఆసక్తికరంగా మారింది. అమెరికా అధ్యక్షుడిగా ఉన్న వ్యక్తి ఏదైనా అనూహ్య పరిస్థితిలో ఆ పదవి నుంచి దిగిపోవాల్సి వస్తే, ఉపాధ్యక్ష పదవిలో ఉన్న వారు ఆ బాధ్యత చేపడతారు. అలా చూస్తే, హారిస్‌కే ఆ బాధ్యతలు దక్కుతాయి. అయితే ఆ బాధ్యతలు చేపట్టే విషయంలో ఆమె సామర్థ్యంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ అనుమానాలను తోసిపుచ్చుతూ, 'నేను అధ్యక్ష బాధ్యతలు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నాను. అందులో ఎలాంటి సందేహం లేదు. నన్ను గమనించిన ప్రతి ఒక్కరికీ నా సామర్థ్యం గురించి తెలుసు' అని బదులిచ్చారు. వయసురీత్యా వచేనచ ఇబ్బందుల వల్ల బైడెన్ జ్ఞాపకశక్తిలో అనేక లోపాలను గుర్తించినట్లు ఇటీవల ఒక నివేదిక పేర్కొంది. దానికి రెండు రోజుల ముందు హారిస్ ఇంటర్వ్యూ జరిగింది. 81యేళ్ల వయసున్న బైడెన్ జ్ఞాపకశక్తి చాలా తక్కువగా ఉందని ఆ నివేదిక పేర్కొంది. జీవితంలోని కీలక సంఘటనలను కూడా ఆయన జ్ఞాపకం తెచ్చుకోలేక పోయారని తెలిపింది. కుమారుడి మరణం విషయమూ గుర్తులేదని ఆ నివేదిక పేర్కొంది. బైడెన్‌ను ప్రత్యేకంగా ఇంటర్వ్యూ చేసిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ స్పెషల్ కౌన్సిల్ రాబర్ట్ హుర్ ఈ నివేదికను రూపొందించారు. దీనిని వైట్‌హౌస్ తీవ్రంగా ఖండించింది. అలాగే హారిస్ కూడా బైడెన్‌ను ప్రత్యేకంగా ఇంటర్వ్యూ చేసిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ స్పెషల్ కౌన్సిల్ రాబర్ట్ హుర్ ఈ నివేదికను రూపొందించారు. దీనిని వైట్ హౌస్ తీవ్రంగా ఖండించింది. అలాగే హారిస్ కూడా బైడెన్‌కు మద్దతుగా స్పందించారు. ఎన్నికలు సమీపిస్తోన్న వేళ వెలువడిన ఈ నివేదిక రాజకీయ ప్రేరేపితమని తోసిపుచ్చారు.

# స్మార్ట్ విలేజ్‌లుగా అన్ని గ్రామాలను తీర్చిదిద్దుతాం

## దేశానికే రోల్‌మోడల్‌గా నిలిచిన చీమల్‌దరి

## కేంద్ర టెలికమ్యూనికేషన్ శాఖ సహాయమంత్రి దేవ్‌సింహ్ చౌహాన్



సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర టెలికమ్యూనికేషన్ శాఖ సహాయమంత్రి దేవ్‌సింహ్ చౌహాన్

**వికారాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** దేశంలోని అన్ని గ్రామాలను స్మార్ట్ విలేజెస్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని కేంద్ర టెలికమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి దేవ్‌సింహ్ చౌహాన్ అన్నారు. మంగళవారం వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట్ మండలం చీమల్‌దరి గ్రామాన్ని ఆయన సందర్శించారు. చీమల్‌దరి గ్రామం దేశంలోనే మోడల్ గ్రామంగా ఎంపికైన సందర్భంగా కేంద్రమంతి గ్రామాన్ని సందర్శించి పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, ఆధార్ సెంటర్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ దేశంలోని 6 లక్షల గ్రామాలకు ఇంటింటికి డిజిటల్ సేవలను ప్రధానమంత్రి అందించడం జరిగిందని తెలిపారు. గ్రామాలు, పట్టణాలు అనుసంధానం కావాలంటే డిజిటలైజేషన్ ఎంతో అవసరమని అన్నారు. దేశాభివృద్ధికి డిజిటలైజేషన్ అనుసంధానం ఎంతో తోడ్పాటునందిస్తుందని అభిప్రాయం పడ్డారు. డ్వాక్రా మహిళలు వారి ఉత్పత్తులను డిజిటలైజేషన్‌లో ద్వారా అంతర్జాతీయ స్థాయిలో విక్రయించుకోవచ్చని సూచించారు. చీమల్‌దరి గ్రామంలో ఇంటింటికి బీఎస్ఎన్ఎల్ ఇంటర్నెట్ సేవలు ఉండటం ఎంతో సంతోషకరమైన విషయమన్నారు.

గ్రామంలో స్మార్ట్ డిజిటల్ స్కూల్, అంగన్‌వాడీ కేంద్రంలో న్యూట్రిషన్ హెల్త్ ట్రాకింగ్ సిస్టమ్, ఆధార్ సెంటర్‌లో బీఎస్ఎన్‌లో సేవలు ఏర్పాటు చేసి, దేశానికి రోల్ మాడల్‌గా నిలిచేలా చీమల్‌ధరి గామ్రాన్ని అభివృద్ధి పరిచిన ఆ గ్రామ మాజీ సర్పంచ్ నర్సింహ్మారెడ్డిని ఆయన అభినంధించారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఎన్ఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ చాగంటి శ్రీనివాస్, ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ సుజాత, జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ పి.సునీతారెడ్డి, వికారాబాద్ ఆర్డీఓ విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎస్పీ కంటే తక్కువ ఉంటేనే రూ.500 బోనస్

## ధరణి కమిటీ సభ్యుడు కోదండరెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన వ్యవసాయ ఉత్పత్తుల్లో ప్రధానమైన ధాన్యంకు అదనంగా బోనస్ ఇచ్చే విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. కేవలం పంటల ఉత్పత్తులైన ధాన్యానికి కనీస మద్దతు ధర (ఎంఎస్పి) కంటే తక్కువగా ఉంటేనే ఈ బోనస్ వర్తింప చేయనుంది.

ఎన్నికల సమయంలో వ్యవసాయ ఉత్పత్తులకు క్వింటాలుకు 500 రూపాయల చొప్పున రైతులకు బోనస్‌గా ఇస్తామని కాంగ్రెస్ ప్రకటించింది. ఈ నేపథ్యంలో తాజాగా దీనిపై ధరణి కమిటీ సభ్యుడు ఎం కోదండరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రైతాంగానికి వ్యవసాయ ఉత్పత్తు లైన వరి ధాన్యానికి సంబంధించి వాటి కొనుగోళ్లలో మార్కెట్లలో కనీస మద్దతు ధర కంటే తక్కువ రేటు ఉన్నప్పుడే ఆ మేరకు లోటును బోనస్ కింద ఇవ్వనున్నట్లు స్పష్టం చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన విధంగా అమలు చేసేందుకు గాను ఎంఎస్పీ కంటే తక్కువ ధర పలికిన ధాన్యంకు 500 రూపాయల బోనస్ ఇస్తామని స్పష్టం చేశారు. ప్రస్తుతం రైతులు ధాన్యాన్ని క్వింటాలును 2,600 రూపాయలకు విక్రయిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు రైతులకు కనీస మద్దతు ధర వస్తోందని వెల్లడించారు.

# డిప్యూటీ సిఎం భట్టి సోదరుడు మల్లు వెంకటేశ్వర్లు మృతి

**ఖమ్మం, ప్రభాతవార్త ప్రతినిధి:** డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఇంట విషాదం చోటుచేసుకుంది. భట్టి విక్రమార్క సోదరుడు మల్లు వెంకటేశ్వర్లు(70) అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం ఉదయం హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఏఐజి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతిచెందారు. హోమియో ఎండీ చదివిన మల్లు వెంకటేశ్వర్లు ఆయుష్ శాఖలో ప్రొఫెసర్‌గా, అడిషనల్ డైరెక్టర్‌గా పనిచేసి ఉద్యోగ విరమణ పొందారు. అనంతరం వైరాలోని 1వ వార్డులో ఉన్న తన నివాసంలో హోమియో వైద్యశాలను నిర్వహిస్తున్నారు. అయితే గత మూడు నెలలుగా కాలేయ సంబంధిత వ్యాధితో ఆయన బాధపడుతున్నారు. దీంతో ఇటీవల ఆయనను కుటుంబ సభ్యులు హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతున్న వెంకటేశ్వర్లుకు మూడు రోజుల క్రితం గుండెపోటు వచ్చింది. దీంతో ఆయన ఆరోగ్య పరిస్థితి మిరంత క్షీణించి మంగళవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. వెంకటేశ్వర్లు అంత్యక్రియలు ఆయన స్వగ్రామం ఖమ్మం జిల్లా వైరా మండలం స్నానాల లక్ష్మీపురంలో నిర్వహించనున్నారు.

# ఇక 'బిసి బంధు' బంద్!

## దరఖాస్తు చేసుకున్న 3.60 లక్షల మంది ఆందోళన

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 'బిసి బంధు' పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం పక్కన పెట్టింది. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం వచ్చిన నేపథ్యంలో అందుకు అనుగుణంగా ప్రాధాన్యతల్లో మార్పులు చేస్తోంది. ఇందులో భాగంగా బిసి బంధు పథకాన్ని ప్రక్షాళన చేసి కొనసాగించాలా లేక దీన్ని రద్దుచేసి, ఆ స్థానంలో మరో కొత్త పథకం తేవాలా అనే విషయమై పరిశీలన చేస్తున్నట్లు సమాచారం. దీంతో పథకం కోసం దరఖాస్తు చేసుకుని ఎదురుచూస్తున్న 3.60 లక్షల మంది అర్హులైన లబ్ధిదారులకు నిరాశే ఎదురైంది. బిసి వర్గాల్లోని కుల, చేతి వృత్తిదారులకు యంత్ర పరికరాలు, ముడిసరుకుల కొనుగోలు నిమిత్తం పూర్తి సబ్సిడీతో లక్ష రూపాయల వరకూ ఆర్థిక సహాయం అందించే ఉద్దేశంతో గత ప్రభుత్వం ఈ బిసి బంధు పథకాన్ని అసెంబ్లీ ఎన్నికలకు ముందు అందుబాటులోకి తెచ్చింది. ఈ పథకం నిమిత్తం రాష్ట్రవ్యాప్తంగా 5,28,862 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీటిలో బిసి ఎ నుండి 2,66,000 దరఖాస్తులు, బిసి బి నుండి 1,85,136 దరఖాస్తులు, బిసి డి నుండి 65,310 దరఖాస్తులు, ఎంబిసిల నుండి 12,415 దరఖాస్తులు వచ్చాయి. ఈ దరఖాస్తుల పరిశీలన తదుపరి 4.13 లక్షల మందికి బిసి బంధు పథకానికి అర్హులుగా అధికారులు లెక్క తేల్చారు. అర్హులైన వీరందరికీ ప్రతీ నెల 15వ తేదీన ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించడంతోపాటు, ఈ పథకాన్ని నిరంతరం కొనసాగించనున్నట్లు ప్రకటించింది. ఇందులో భాగంగా తొలి విడత గత యేడాది జూలై 15న ఈ పథకాన్ని ప్రారంభించింది. ఎన్నికల ముందు వరకూ దాదాపు 40 వేల మందికి ఆర్థిక సహాయం అందించింది. ఇంకా 3.60 లక్షల మంది అర్హులకు ఈ పథకం కింద ఆర్థిక సహాయాన్ని విడుదల చేయాల్సి ఉంది. అయితే తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం దీన్ని పెండింగ్‌లో పెట్టడంతో లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# అగ్రి కార్పొరేషన్ల ఎండిలకు ఉద్వాసన?

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలనా పరమైన వాటిల్లో మార్పులపై ఇప్పటికే దృష్టి సారించింది. ఇందులో భాగంగా వ్యవసాయ శాఖకు సంబంధించి వివిధ కార్పొరేషన్లకు ప్రస్తుతం మేనేజింగ్ డైరక్టర్లుగా ఉన్న వారికి పదవీ గండం పొంచి ఉన్నట్లు తెలియవచ్చింది. వారితో పాటు సంబంధిత కార్పొరేషన్లకు జనరల్ మేనేజర్లను కూడా బదిలీ చేసే ఆలోచనలో రేవంతరెడ్డి సర్కార్ ఏర్పాట్ల చేస్తోంది. వ్యవసాయ శాఖలో ప్రధానంగా తెలంగాణ రాష్ట్ర మార్కెటింగ్ ఫెడరేషన్ (మార్కెఫెడ్), ఆయిల్ ఫెడ్, ఆగ్రోస్, విత్తనాభివృద్ధి సంస్థ, హాకా, వేర్ హౌసింగ్ లాంటి కార్పొరేషన్లు ఉన్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, తర్వాత కూడా వీటిల్లో కొన్నింటికి ఐఏఎస్‌లు ఎండీలుగా ఉన్నారు. అయితే గత కేసీఆర్ ప్రభుత్వ హయంలో మాత్రం ఐఏఎస్‌లు కాని వారిని వివిధ కార్పొరేషన్లకు ఎండీలుగా నియమించి వారినే కొనసాగించింది. గత ప్రభుత్వ హాయంలో మార్క్‌ఫెడ్‌కు సత్యనారాయణరెడ్డిని ఎండీగా నియమించింది. అలాగే వేర్ హౌసింగ్ కార్పొరేషన్‌కు ఎండీగా జితేందర్‌రెడ్డి, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఎండీగా కేశవులు, ఆగ్రోస్ ఎండీగా రాములు, హాకా, ఆయిల్ ఫెడ్‌కు ఎండీగా సురేందర్ ఉన్నారు. తాజాగా రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం రావడంతో ప్రస్తుతం వ్యవసాయ శాఖకు సంబంధించిన కార్పొరేషన్లలో ఎండీలుగా పని చేస్తున్న వారి గురించి సమాచారాన్ని సేకరిస్తోంది. గత ప్రభుత్వంతో వీరికి ఉన్న సత్ సంబంధాలు తదితర వివరాలపై ఆరా తీస్తోంది. కొన్ని కార్పొరేషన్లలో ఎండీలు, చైర్మన్లు కలిసి ఇష్టారాజ్యంగా వ్యవహరించారనే విమర్శలు చోటు చేసుకుంటున్నాయి.

# బలహీన వర్గాల హక్కుల రక్షణలో బిఆర్ఎస్ విఫలం

## త్వరలో జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్, మండల పరిషత్ అధ్యక్ష పదవి భర్తీ

## ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో బలహీన వర్గాలకు అన్యాయం జరిగిందని,రిజర్వేషన్లు ఉన్నప్పటికీ ఉపయోగించుకోలేని దుస్థితి గత బిఆర్ఎస్ పాలనలో జరిగిందని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మండిపడ్డారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో సామాజికంగా మహిళలకు ప్రాధాన్యత కల్పించాలని స్వర్గీయ రాజీవ్ గాంధీ 73,74 రాజ్యాంగ సవరణ ద్వారా స్థానిక సంస్థల్లో మూడో వంతు స్థానాలు రిజర్వేషన్ కల్పించారు. సాధార ణంగా ఏ పోస్టు ఖాళీ అయితే అదే వర్గానికి చెందిన వారిని ఆరు నెలల్లో నియమించాలి.జగిత్యాల మండల పరిషత్ చైర్‌పర్సన్ మరణంతో అధ్యక్ష పదవి ఖాళీ ఏర్పడింది. జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ రాజీనామా చేయడంతో ఖాళీ ఏర్పడింది.మండల పరిషత్ అధ్యక్ష పదవిలో భర్తీ చేయకపోవడంతో మూడు సంవత్సరాలు ,మున్సిపల్ చైర్‌పర్సన్ పదవిలో ఏడాది కాలంగా అగ్రవర్ణాలకు చెందిన వ్యక్తులు కొనసాగుతున్నారు.ఖాళీ అయిన స్థానాలు భర్తీ చేయకపోవడంతో మహిళలకు కేటాయించిన రిజర్వేషన్,హక్కులు కోల్పోతున్నారు.ఖాళీ అయిన స్థానాన్ని భర్తీ చేయకపోవడం మహిళలపై వివక్ష చూపడమేనని ఉద్ఘాటించారు.స్థానిక ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ కెసిఆర్,కేటిఆర్‌కు అత్యంత సన్నిహితుడు చట్టంలో మార్పు చేయించి,మున్సిపల్ చైర్‌పర్సన్,మండల పరిషత్‌లో అధ్యక్ష స్థానం ఎందుకు భర్తీ చేయలేదు అని పేర్కొన్నారు.ఖాళీలు భర్తీ చేయడానికి ఎటువంటి చర్యలు చేపట్టలేదు.స్థానిక సంస్థల చట్టానికి మార్పులు చేయలేదు.బలహీన వర్గాలకు కేటాయించిన స్థానంలో ఉన్నత వర్గానికి చెందిన వారు కొనసాగుతుండడంతో బలహీన వర్గాలు రిజర్వేషన్స్ హక్కులు కోల్పోతున్నారని అన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి దృశ్యం

# నేడు హైదరాబాద్‌లో పోలీసు కొలువుల జాతర

**15వేల మందికి నియామకపత్రాలు అందజేత**

**ఉదయం గం.10-30 నుంచి**

**రాత్రి గం. 9-00 వరకు ట్రాఫిక్ ఆంక్షలు**

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** నగరంలోని ఎల్‌బి స్టేడియంలో బుధవారం నాడు పోలీసు కొలువులకు ఎంపికైన 15 వేల మందికి పైగా అభ్యర్థులకు సిఎం రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందజేయనున్న నేపథ్యంలో స్టేడియం పరిసరాలలో ఉదయం పదిన్నర గంటల నుంచి రాత్రి తొమ్మిది గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. సిటీ ట్రాఫిక్ చీఫ్ విశ్వప్రసాద్ ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. ఆంక్షల వివరాలు ఇలావున్నాయి. 1. పబ్లిక్ గార్డెన్స్ నుంచి బిజెఆర్ విగ్రహం చౌరస్తా వరకు వచ్చే వాహనాలను నాంపల్లి వైపు మళ్లిస్తారు. 2. బషీర్‌బాగ్ చౌరస్తా నుంచి ఏఆర్ పెట్రోల్ బంక్ మీదుగా పబ్లిక్ గార్డెన్స్ వైపు వచ్చే వాహనాలను ఆ మార్గంలో అనుమతించరు. ఈ వాహనాలను నేరుగా బిజెఆర్ చౌరస్తా మీదుగా గన్‌ఫౌండ్రివైపు మళ్లిస్తారు. 3. సుజాత హై స్కూల్ నుంచి ఖాన్ లతీఫ్ ఖాన్ వైపు వచ్చే వాహనాలను ఆ మార్గంలో అనుమతించరు. ఈ వాహనాలను సుజాత స్కూల్ జంక్షన్ నుంచి నాంపల్లి వై పు మళ్లిస్తారు. కాగా ఆంక్షల సమయంలో పంజాగుట్ట, ఖైరతాబాద్ చౌరస్తా, సోమాజిగూడ చౌరస్తా, ఇక్బాల్ మినార్ చౌరస్తా, రవీంద్ర భారతి చౌరస్తా, బషీర్‌బాగ్ చౌరస్తా, బిజెఆర్ విగ్రహం చౌరస్తా, గన్‌ఫౌండ్రీ చౌరస్తా, నాంపల్లి, లిబర్టీ, అసెంబ్లీ, మోజంజాహీ మార్కెట్, హైదర్‌గూడ చౌరస్తాలలో జనం ఎక్కువగా వుండే అవకాశాలున్నాయి. ఈ స మయంలో ఈ జంక్షన్లలో ప్రయాణాలు రద్దు చేసుకోవడం లేదా మరో మార్గంలో వెళ్లమో చేయా లని ట్రాఫిక్ చీఫ్ కోరారు. ఆంక్షల సమయంలో వాహనదారులు ఇబ్బందులు ఎదు ర్కొంటే 9010203626 నంబర్‌కు ఫోన్ చే యాలని సిటీట్రాఫిక్ చీఫ్ విశ్వప్రసాద్ కోరారు.

**అసెంబ్లీ మీడియా పాయింట్**

# నల్గొండ సభకు పోటీగానే సిఎం మేడిగడ్డ టూర్

## కాంగ్రెస్ కుట్రలను ప్రజలు గమనిస్తున్నారు

## మాజీ మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ నల్గొండ సభకు పోటీగా కాంగ్రెస్ మేడిగడ్డ టూర్ పెట్టుకుందని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. మంగళవారం అసెంబ్లీ వాయిదా అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరితో కలిసి మీడియా పాయింట్‌లో మాట్లాడారు. గతంలో కూడా ఐదుగురు మంత్రులు మేడిగడ్డ వెళ్ళి వచ్చారన్నారు. మేడిగడ్డ ద్వారా పార్లమెంట్ ఎన్నికల్లో నాలుగు స్థానాలు గెలవాలని కాంగ్రెస్ పార్టీ ప్రయత్నం చేస్తుందని పేర్కొన్నారు. కాళేశ్వరం అంటే మూడు బ్యారేజీలు.. 15రిజర్వాయర్లు 240 టిఎంసిల నీటి వినియోగం అని వివరించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులు మేడిగడ్డకు వెళ్లేటప్పుడు మల్లన్న సాగర్ రిజర్వాయర్‌కు వెళ్ళి చూడాలని సూచించారు. కర్ణాటక నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు వచ్చి మల్లన్నసాగర్, రంగనాయక సాగర్ మెచ్చుకున్నారని హరీష్‌రావు గుర్తుచేశారు. మేడిగడ్డ అంశంతో రాజకీయంగా లబ్ధి పొందాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తుందని ..కాళేశ్వరం నీళ్ల ఉమ్మడి మెదక్, నిజామాబాద్, ఎస్సారెస్పీకి వచ్చాయని చెప్పారు. మేడిగడ్డలో లోపం ఎక్కడ ఉందో గుర్తించి..పునరుద్దరణ చేసే ప్రయత్నం కాంగ్రెస్ పార్టీ చేయాలని హరీష్‌రావు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పైపవర్లు కూలిపోయాయని.. దేవాదులలో పంపులు ఆన్ చేయగా పైపులు పగిలిపోయాయని తెలిపారు. సభా సాంప్రదాయలను కాంగ్రెస్ పార్టీ నేతలు ఉల్లంఘిస్తున్నారని ఏకపక్షంగా సభను నడుపుతున్నారని విమర్శించారు. ఎజెండాలో లేని అంశాలను అసెంబ్లీలో ప్రభుత్వం మాట్లాడుతున్నారని..ప్రధాన ప్రతిపక్షంగా బిఆర్ఎస్ పార్టీకి అవకాశం ఇవ్వడం లేదని మండిపడ్డారు.

# నల్లా చట్టాలపై 16న నిరసనలు

## కాంగ్రెస్ సీనియర్ నేతలు జగ్గారెడ్డి, కోదండరెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** దేశంలో మోడి ప్రభుత్వం తెచ్చి నల్ల చట్టాలను నిరసిస్తూ ఈనెల 16వ తేదిన ఇందిరాపార్కు వద్ద నిరసన తెలుపాలని కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా మంగళవారం గాంధీభవన్‌లో కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షులు కోదండరెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో పిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు అన్వేష్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోదండరెడ్డి మాట్లాడుతూ నల్ల చట్టాలను తెచ్చి రైతులను మోసం మోడి మోసం చేశారన్నారు. రైతుల ఆందోళనతో వెనక్కి తీసుకుంటున్నామని అన్నారు. ఇప్పటి వరకు మూడు పార్లమెంటు సమావేశాలు జరిగిన వెనక్కి తీసుకోలేదన్నారు. నల్ల చట్టాలతో రైతులు భూములు కౌలు ఇవ్వాలి అంటూ కౌలుకు ఇచ్చిన తరువాత పరిస్థితి ఏమిటన్నది తెలియదన్నారు. గోదాముల్లో నిల్వలు ఉండొద్దనే చట్టం కూడ ఎత్తేశారన్నారు.

# సాహితీవేత్తల గ్రంథాలకు కొలకలూరి పురస్కారాలు-2024

## 26న హైదరాబాద్‌లో ప్రదానంన

**హైదరాబాద్ (నాంపల్లి), ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** సుప్రసిద్ధ సాహిత్య స్రష్టలు రచించిన గ్రంథాలకు గత 17 సంవత్సరాలుగా కొలకలూరి పురస్కారాలు ప్రదానం చేస్తున్నట్లు, ఈ సంవత్సరం కూడా ఆయా గ్రంథాలను పరిశీలించిన న్యాయమూర్తుల నిర్ణయానుసారంగా పురస్కారాలకు ఎంపికచేసిన గ్రంథాలు మూడింటితోపాటు మరి మూడింటికి ప్రకటించిన వివరాలను కుప్పం ద్రావిడ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షురాలు ఆచార్య కొలకలూరి మధుజ్యోతి, తిరుపతి శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఆంగ్ల శాఖాధ్యక్షులు ఆచార్య కొలకలూరి సుమకిరణ్‌లు విలేకరులకు తెలియజేశారు.శ్రీమతి కొలకలూరి భాగీరథీ కథానికా పురస్కారం-2024ను న్యాయనిర్ణేతలు ఆచార్య కె.శారద, డా. వి.ఆర్.రాసాని, ఆచార్య జి.బాలసుబ్రహ్మణ్యంలు ఎంపిక చేసిన కామునికంత గ్రంథ రచయిత హుమయున్ సంఫీర్ (రు.15వేలు), కలుంకూరి గుట్ట గ్రంథ రచయిత కె.వి.మేఘనాథరెడ్డి (రు.5వేలు); కొలకలూరి విశ్రాంతమ్మ నవలా పురస్కారం-2024ను న్యాయనిర్ణేతలు ఆచార్య కె.దామోదరనాయుడు, ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు, ఆచార్య సూర్యాధనంజయలు ఎంపిక చేసిన అడవి బతుకులు రచయిత డా. దిలావర్ (రు.15వేలు), నిర్మాల్యం రచయిత సింహప్రసాద్ (రు.5వేలు); కొలకలూరి రామయ్య విమర్శన పురస్కారం-2024ను న్యాయనిర్ణేతలు ఆచార్య రాచపాళెం చంద్రశేఖరరెడ్డి, ఆచార్య మేడిపల్లి రవికుమార్, ఆచార్య ఆర్.రాజేశ్వరమ్మలు ఎంపిక చేసిన తాత్త్విక నేపథ్యంలో తెలుగు కవిత్వ పరిణామం రచయిత డా. సుంకిరెడ్డి నారాయణరెడ్డి (రు.15వేలు), నవలా హృదయం-3 రచయిత వి.రాజా రామమోహనరావు (రు.5వేలు) ప్రదానంచేసి ఘనం సన్మానించనున్నట్లు తెలిపారు. కొలకలూరి భాగీరథీ జయంతి, వర్థంతిలను పురస్కరించుకొని హైదరాబాద్ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో ఈ నెల 26 రాత్రి 6గంటలకు జరిగేకార్యక్రమంలో పురస్కారాలను ప్రదానం చేయనున్నట్లు కొలకలూరి మధుజ్యోతి, సుమకిరణ్‌లు వివరించారు.

# పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలపై అన్ని అబద్ధాలే

## 80శాతం పనులు జరిగినట్లు నిరూపిస్తే..

## ముక్కు నేలకు రాసి రాజకీయ సన్యాసం తీసుకుంటా

## సిడబ్ల్యుసి సభ్యుడు చల్లా వంశీచంద్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు



కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతున్న సిడబ్ల్యుసి సభ్యుడు చల్లా వంశీచంద్‌రెడ్డి

**షాద్‌నగర్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** బీఆర్ఎస్ పార్టీ నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అబద్దాపు మాటలతో గారడి చేసే మోసగాడని, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో 80 శాతం పనులు కాదు 80 శాతం నిధులు నొక్కేసిన గజదొంగ అని సీడబ్ల్యూసీ సభ్యులు చల్లా వంశీచంద్‌రెడ్డి ఆరోపించారు. కేసీఆర్‌కు దమ్ముంటే నాతో పాటు రావాలని ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఏ నియోజకవర్గానికైనా ఎకరా పొలానికి నీళ్ల ఇచ్చినట్లయితే ఆయా నియోజకవర్గాల ముఖ్యకూడలీలో ముక్కు నెలాకు రాసి రాజకీయ సన్యాసం తీసుకుంటానని ఆయన సంచలన వ్యాఖ్యానాలు చేశారు. ఏఐసీసీ జాతీయ నాయకుడు రాహుల్‌గాంధీ చేపట్టిన న్యాయ యాత్రకు సంఘీభావంగా మహాబూబ్‌నగర్ పార్లమెంట్ పరిధిలోని 7 నియోజకవర్గాల్లో సీడబ్ల్యూసీ సభ్యులు చల్లా వంశీచంద్‌రెడ్డి చేపట్టిన న్యాయ పాదయాత్ర గత మూడు రోజులుగా షాద్‌నగర్ నియోజకవర్గంలో కొనసాగింది. చివరి రోజు షాద్‌నగర్ నియోజకవర్గం పరిధిలోని కేశంపేట, ఫరూఖ్‌నగర్ మండలాల్లో నిర్వహించి మంగళవారం రాత్రి షాద్‌నగర్ పట్టణానికి చేరుకుంది. ఈ సందర్భంగా ముఖ్యకూడలీలోని అంబేద్కర్, వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం అక్కడే కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఇన్‌ఛార్జి చల్లా నర్సింహ్మారెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్యాం సుందర్‌రెడ్డి, ఫరూఖ్‌నగర్, కేశంపేట జడ్పీటీసీలు వెంకట్‌రాంరెడ్డి, తాండ్ర విశాల శ్రవణ్‌రెడ్డి, సీనియర్ నాయకులు కాశీనాథ్‌రెడ్డి, ఎం.డి.ఇబ్రహీంలు హాజరయ్యారు. ఈ సంద ర్భంగా సీడబ్ల్యూసీ సభ్యులు చల్లా వంశీచంద్‌రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం బీఆర్ఎస్ పాలనలో అప్పుల కుప్పగా మారిందని, కేసీఆర్ పాలనలో ప్రజలు అష్టకష్టాలు పడ్డారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఘాడి తప్పిన సంసారంగా మారిన రాష్ట్రాన్ని చక్కదిద్దాడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని, త్వరలోనే ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు అందజేస్తామన్నారు.

**కాంట్రాక్టర్లను భయభ్రాంతులకు గురిచేశారు**

సీడబ్ల్యూసీ సభ్యులు చల్లా వంశీచంద్‌రెడ్డి చేపట్టిన పాదయాత్రలో భాగంగా షాద్‌నగర్ ముఖ్యకూడలీ ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... స్థానిక మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, ఆయన కుమారులపై సంచలన ఆరోపణలు చేశారు. ముఖ్యంగా మాజీ ఎమ్మెల్యే, ఆయన కుమారులు కాంట్రాక్టర్లను భయభ్రాంతులకు గురిచేశారని, వారికి నిధులు సరిగ్గా మంజూరు కాకుండా చేసి కాంట్రాక్టర్లు పారిపోయేలా చేశారని ఆరోపించారు.

# భారీగా మున్సిపల్ కమిషనర్‌ల బదిలీలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా భారీగా మున్సిపల్ కమిషనర్ల బదిలీలు జరిగాయి. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 40 మంది కమిషనర్లను బదిలీ చేస్తూ పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిశోర్ ఉత్తర్వులు జారీ చేశారు.

| సం. | అధికారి | ప్రస్తుతం ఉన్న మున్సిపాలిటీ | బదిలీ అయిన మున్సిపాలిటీ |
|---|---|---|---|
| 01. | సురేందర్‌రెడ్డి | నార్సింగ్ | భోత్‌పూర్, మహబూబ్‌నగర్ |
| 02. | బాలాజీ | నక్రికల్, నల్గొండ | కొత్తూర్, రంగారెడ్డి |
| 03. | భాస్కర్‌రెడ్డి | చౌటప్పల్, యాదాద్రిభువనగిరి | వనపర్తి |
| 04. | దేవేందర్ | కామారెడ్డి | రామాయంపేట, మెదక్ |
| 05. | జీవన్ | ఎల్లారెడ్డి | నారాయణ్‌ఖేడ్ |
| 06. | రామదుర్గరెడ్డి | చిట్యాల్ | తిరుమలగిరి |
| 07. | మల్లారెడ్డి | నారాయణఖేడ్ | బెల్లంపల్లి |
| 08. | నజీబ్ | భోత్‌పూర్ | అమరచింతల |
| 09. | అహ్మద్ | బోధన్ | ఆదిలాబాద్ |
| 10. | నిత్యానంధ్ | ఐజా | ఎఒ, మణికొండ |
| 11. | ప్రదీప్‌కుమార్ | మహబూబ్‌నగర్ | మణికొండ |
| 12. | ప్రవీణ్‌కుమార్ | కొడంగల్ | నార్సింగ్ |
| 13. | రాజయ్య | కొల్లూర్ | జడ్చర్ల |
| 14. | శ్రీనివాస్ | కొత్తకోట | శంకర్‌పల్లి |
| 15. | వీరారెడ్డి | హాలియా | పోంచపల్లి |
| 16. | వీరేందర్ | కొత్తూర్ | చిట్యాల్ |
| 17. | వెంకటనారాయణ | క్యాతన్‌పల్లి | బోధన్ |
| 18. | వెంకటయ్య | దేవరకొండ | కొల్లాపూర్ |
| 19. | వెంకటేశ్వరనాయక్ | కోదాడ్ | చౌటప్పల్ |
| 20. | వేణుమాధవ్ | కొత్తపల్లి | సుల్తానాబాద్ |
| 21. | జ్ఞానేశ్వర్ | శంకర్‌పల్లి | ఎఒ పిడి మెప్మా |
| 22. | భుజంగరావు | ఆర్ఓ బెల్లంపల్లి | ఆసిఫాబాద్ |
| 23. | ఫాల్గునకుమార్ | మణికొండ | ఎఒ టియుఎఫ్ఐడిసి |
| 24. | మల్లికార్జున్ | సుల్తానబాద్ | హుస్నాబాద్ |
| 25. | బలరాంనాయక్ | మక్తల్ | కొడంగల్ |
| 26. | మహేశ్వర్‌రెడ్డి | అసిస్టెంట్ కమిషనర్ నిజామాబాద్ | మహబూబ్‌నగర్ |
| 27. | నరేష్‌బాబ్ | అసిస్టెంట్ కమిషనర్ కరీంనగర్ | నాగర్‌కర్నూల్ |
| 28. | ప్రసాద్ వివికె చౌవాన్ | ఆర్మూర్ | సంగారెడ్డి |
| 29. | సంగారెడ్డి | బొల్లారం | తెల్లాపూర్ |
| 30. | శ్రీనివాస్‌రెడ్డి | ఖానాపూర్ | ధర్మపురి |
| 31. | తాజ్‌మోహన్‌రెడ్డి | జిహెచ్ఎంసి | జవహర్‌నగర్ |
| 32. | తిరుపతి | ఆర్ఓ కోరుట్ల | కోరుట్ల |
| 33. | విక్రమహసింహా | వనపర్తి | తాండూర్ |
| 34. | రాజా | మరిపెడ | ఆర్మూర్ |
| 35. | మోహన్ | అమీన్‌పూర్ మేనేజర్ | మెట్‌పల్లి |
| 36. | బాలకృష్ణ | ఏఓ మెప్మా రంగారెడ్డి | ఆదిబట్ల |
| 37. | ఖాదర్ | వెయిటింగ్ | జిహెచ్ఎంసి హైదరాబాద్ |
| 38. | నళినిపద్మావతి | వెయిటింగ్ | జిహెచ్ఎంసి, హైదరాబాద్ |
| 39. | సత్యనారాయణ | వెయింటింగ్ | జిహెచ్ఎంసి, హైదరాబాద్ |
| 40. | వెంకటేశ్వర్లు | వెయిటింగ్ | జనగాం |

# జెఇఇ మెయిన్-2023 సెషన్-1లో నారాయణ ఆల్‌టైమ్ రికార్డు

## 300కి 300 మార్కులు సాధించిన ఆరుగురు విద్యార్థులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** మంగళవారం విడుదలైన జేఈఈ- మెయిన్-2023 తొలివిడత ఫలితాల్లో దేశం నుంచి ఏ ఇతర విద్యా సంస్థ సాధించనటువంటి అరుదైన ఘటనతను నారాయణ తన పేరున లిఖించింది. ఎం సాయితేజ, షేక్ సూరజ్, ఆర్యన్ ప్రకాష్, పి రోహన్ సాయి, హెచ్ విదిత్, ఎం అనూప్ వంటి విద్యార్థులు 300 మార్కులకు 300 మార్కులను సాధించి ఫలితాలోలన పూర్తి ఆధిపత్యం ప్రదర్శించారు. అదేవిధంగా దేశ వ్యాప్తంగా 23 మంది విద్యార్థులు 100 పర్సంటైలన సాధించగా వరిలో 8 మంది నారాయణ విద్యార్థులు కావటం గమనార్హం. అలాగే వివిధ సబ్జెక్టుల్లో 154 మంది విద్యార్థులు 100 పర్సంటైల్ సాధింగడం గర్వకారణమని నారాయణ విద్యా సంస్థల డైరక్టర్లు డాక్టర్ పి సింధూర నారాయణ, పి శరణి నారాయణ తెలిపారు. ఈ సంవత్సరం ఎగ్జామ్ పేపర్ చాలా కష్టతరమైనప్పటికీ సబ్జెక్టుల వారీగా 154 మంది 100 పర్సంటైల్ సాధించినట్టు తెలిపారు. వారిలో ఎక్కువ మంది విద్యార్థులు నారాయణ స్కూల్ విద్యార్థులు కావడం గమనార్హం. ఇలా ఎందరో విద్యార్థులు నారాయణలో చదివి తమ కలలను సాకారం చేసుకుంటున్నారని నారాయణ విద్యాసంస్థల డైరక్టర్లు తెలిపారు. ఆన్‌లైన్ ఎగ్జామ్స్ కోసం ప్రత్యేకంగా రూపుదిద్దిన ఎన్ లెర్న్ యాప్ ద్వారానే ఈ విజయం సాధ్యపడిందని వివరించారు. జాతీయస్థాయిలో నిర్వహించబడే జేఈఈ- మెయిన్ పరీక్ష కొరకు నారాయణ అందిస్తున్న అనితరసాధ్యమైన శిక్షణ, రీసెర్చ్ ఓరియంటెడ్ ప్రోగ్రామ్‌లు, పటిష్ట ప్రణాళిక, స్టడీ మెటీరియల్ మరియు నిబద్ధతతో కూడిన వారాంతపు పరీక్షల వల్లనే ఈ ఘనత సాధ్యమైందన్నారు. ప్రతిష్టాత్మక ఐఐటీల్లో ప్రవేశం కొరకు నిర్వహించే జేఈఈ- అడ్వాన్స్‌డ్ కొరకు కేవలం నారాయణ విద్యాసంస్థలకు చెందిన అత్యధిక శాతం విద్యార్థులు జేఈఈ-మెయిన్ నుంచి క్వాలిఫై కావటం గర్వకారణంగా ఉందని పత్రికాముఖంగా తెలిపారు. అందుకే ఐఐటీకి కేరాఫ్ అడ్రస్ నారాయణే అని మరోసారి నిరూపించామన్నారు.




# శ్రీచైతన్యకు పోటీ లేదు.. పర్సంటైల్‌లో తిరుగులేదు

## 300కి 300 మార్కులతో 162 మంది

## 100 సర్సంటైల్ సాధించిన శ్రీచైతన్య విద్యార్థులు



**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** జెఇఇ మెయిన్-2024 జనవరి సెషన్ ఫలితాల్లో 300కి 300 మార్కులతో 100 పర్సంటైల్‌తో పాటు రెండు సబ్జెక్టుల్లోనూ 13 మంది శ్రీచైతన్య విద్యార్థులు 100 పర్సంటైల్ సాధించటమే కాకుండా మ్యాథ్స్‌లో 100 పర్సంటైల్ 34 మంది, ఫిజిక్స్‌లో 100 పర్సంటైల్ 68 మంది, కెమిస్ట్రీలో 100 పర్సంటైల్ 58 మంది విద్యార్థులు సాధించటం గర్వకారణం. మొత్తం సబ్జెక్టుల్లో 100 పర్సంటైల్‌ను 162 మంది సాధించడంతో శ్రీచైతన్య జేఈఈ మెయిన్‌లో పర్సంటైల్‌లో అయినా ప్రోగ్రామ్స్‌లో అయినా తిరుగులేదని మరోసారి నిరూపించింది.

శ్రీచైతన్య విద్యా సంస్థల అకడమిక్ డైరక్టర్ సుష్మశ్రీ మాట్లాడుతూ అనితరసాధ్యమైన ప్రోగ్రామ్‌లు, మైక్రోషెడ్యూల్స్, ఇంటర్నల్ ఎగ్జామ్స్, ర్యాంకింగ్ సిస్టమ్, ఇన్ఫినిటీ లెర్న్, ఆన్‌లైన్ యాప్, దేశంలోనే నిరంతరం శ్రమించే టాప్ ఫ్యాకల్టీ వల్లే ఇంతటి ఫలితాలు సాధ్యమయ్యాయని, స్కూల్ స్థాయి నుంచి మంచి ప్రతిభ కనబరుస్తున్నారని తెలిపారు. అందువల్లే ఐఐటీ, ఎన్ఐటీ ప్రవేశాల కోసం దేశ వ్యాప్తంగా విద్యార్థులందరి దృష్టి శ్రీచైతన్యపైనే పడిందని వివరించారు.

గత సంవత్సరం జేఈఈ మెయిన్‌లోనూ, అడ్వాన్స్‌డ్‌లోనూ ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరీలో ఫస్ట్ ర్యాంక్ సాధించిన స్ఫూర్తితో రాబోయే పరీక్షల్లోనూ అద్భుత విజయాలు సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంతటి ఘనవిజయం సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులను, అధ్యాపకేతర బృందాన్ని అభినందించారు.

# ఔట్‌సోర్సింగ్, పారిశుధ్య కార్మికుల ప్రయోజనాల రక్షణలో ఎస్‌బిఐ భేష్

## సపాయి కర్మచారి జాతీయ కమిషన్ అధ్యక్షుడు వెంకటేషన్



**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** ఔట్‌సోర్సింగ్, పారిశుధ్య సిబ్బందికి ఏజెన్సీ యాజమాన్యాలు వేతనాలు, సామాజిక ప్రయోజనాలను తప్పనిసరిగా వర్తింపజేయాలని సపాయి కర్మచారి జాతీయ కమిషన్ అధ్యక్షుడు వెంకటేషన్ సూచించారు. మంగళవారం ఆయన రాష్ట్రంలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా హైదరాబాద్‌లోని స్టేట్ గెస్ట్ హౌజ్‌లో ఎస్బీఐ పారిశుధ్య సిబ్బందితో మమేకమయ్యారు. వారితో ముచ్చటించి పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్బీఐ ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీ ప్రతిధులతో ముఖాముఖి సమావేశమయ్యారు.

వెంకటేషన్‌తో సంభాషించిన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు తమ పని, స్థితిగతులపట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. యాజమాన్యాలు అన్ని నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని, కార్మికులు, సిబ్బంది సంక్షేమానికి కృషి చేయాలని పేర్కొన్నారు. ఉద్యోగుల, హక్కులపై అవగాహన కల్గిఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్‌బీఐ హైదరాబాద్ సర్కిల్ మేనేజర్ దేబాశిష్ మిత్ర మాట్లాడుతూ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం సూచించిన అన్ని మార్గదర్శకాలకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. డీజీఎం జితేంద్ర శర్మ మాట్లాడుతూ ఎస్‌బీఐ హైదరాబాద్ సర్కిల్ తన కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద సమాజంలోని బలహీనవర్గాల ప్రయోజనాలు కాపాడటంలో ఎస్‌బీఐ అమలు చేస్తున్న పలు కార్యక్రమాలను వివరించారు. ఎస్‌బీఐ ఏజీఎం (హెచ్‌ఆర్) డి హరికృష్ణ వందన సమర్పణతో కార్యక్రమాన్ని ముగించారు.

# చీటింగ్ కేసులో బిల్డర్ అరెస్టు


చీటింగ్ కేసులో బిల్డర్ వెంకటసుబ్రమణ్యం (ఫైల్)

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** విల్లాల పేరిట అమాయకుల నుంచి కోట్లాది రూపాయలు వసూలు చేసి వారిని నిండా ముంచిన ఓ బిల్డర్‌ను సిసిఎస్ పోలీసులు అరెస్టు చేశారు. సిసిఎస్ జాయింట్ సిపి రంగనాథ్ దీనికి సంబంధించి న వివరాలను మీడియాకు వెల్లడించారు. గచ్చిబౌలికి చెందిన చెక్కా వెంకట సుబ్రమణ్యం శామీర్‌పేట్‌లో హ్యాపీ హోంస్ పేరిట తక్కువ ధరకు విల్లాలు నిర్మించి ఇస్తామని అమాయకులను నమ్మించి 400 మంది వరకు మోసం చేశాడు. వీరి వద్ద నుంచి కోట్లాది రూపాయలు విల్లాల పేరిట దండుకున్నాడు. అయితే బాధితుల నుంచి డబ్బులు తీసుకున్నా వారికి విల్లాలను నిర్మించి ఇవ్వడంలో విఫలమయ్యాడు. దీంతో బాధితులు తమ డబ్బులను వాపస్ ఇవ్వాలని కోరినా ప్రయోజనం లేకుండా పోయింది.

ఇందులో ఒక బాధితుడి నుంచి చెక్కా వెంకట సుబ్రమణ్యం ఖరీదైన విల్లాను ఇస్తానని నమ్మించి రెండు కోట్ల 29 లక్షల రూపాయలు తీసుకున్నాడు. అయితే విల్లాను ఇవ్వకపోగా డబ్బులు కూడా ఇవ్వలేక పోయాడు. దీంతో బాధితుడు పోలీసులతో పాటు కోర్టుకు నేరుగా ఫిర్యాదు చేయగా దీనిపై విచారించిన పోలీసులు కోర్టు ఆదేశాల మేరకు నిందితుడిపై ఐపిసి 408, 406, రెడ్‌విత్ 34 సెక్షన్ కింద కేసు నమోదు చేసి కోర్టు ఆదేశాల మేరకు అరెస్టు చేశారు. నిందితుడిని రిమాండుకు తరలించారు. ఇతగాడు 400 మందికి పైగా ఇలాగే మోసాలు చేసి కోట్లాది రూపాయలు సంద్రదంచనట్లు పోలీసులు గుర్తించారు, ఇతగాడి మోసాలపై బాధితులు ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని జాయింట్ సిపి కోరారు.

# మేడిగడ్డ కూలిందా..! కూల్చేశారా?

## లక్షల కోట్లు మేసేసి ఇసుకతో కాళేశ్వరం నిర్మాణం

## కెఇఆర్ కోసం హెలికాప్టర్ రెడీగా పెట్టాం

## రీడిజైన్ అనే బ్రహ్మ పదార్థాన్ని కనిపెట్టారు

## అసెంబ్లీలో హరీశ్, కెసిఆర్‌పై రేవంత్ నిప్పులు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 13:** సాగునీటి ప్రాజెక్టులు ఆధునిక దేవాలయాలని పెద్దలు చెప్పారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. దేవాలయాలు ఎంత పవిత్రమైనవో... రైతులకు ప్రాజెక్టులూ అంతేనని చెప్పారు. మంగళవారం ఉదయం అసెంబ్లీ నుంచి శాసనసభ్యులంతా మేడిగడ్డకు బయలుదేరే ముందు కొద్దిసేపు జరిగిన అసెంబ్లీ సమావేశంలో ఆయన ప్రసంగించారు. తెలంగాణకు ప్రధానంగా, తాగు,సాగునీటి కోసం రెండు వనరులున్నాయని, అవి కృష్ణా,గోదావరి జలాలని, కృష్ణా జలాలపై ఇప్పటికే కొంత మేర అసెంబ్లీలో చర్చించామన్నారు. వాస్తవాలకు రాష్ట్ర ప్రజలకు వివరించగలిగామని, ఇక రెండోది గోదావరి జలాలు అని, తెలంగాణను సస్యశ్యామలం చేసేందుకే ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును చేపట్టాలని గతంలో పాలకులు నిర్ణయం తీసుకున్నారన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకని ఈ ప్రాజెక్టును ప్రారంభించారని, రూ.38,500 కోట్ల అంచనాతో 2008లో టెండర్ల ప్రక్రియ చేపట్టారన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటయ్యే నాటికే వేల కోట్ల రూపాయల విలువైన పనులు జరిగాయన్నారు. బిఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చాక ప్రాజెక్టు రీడిజైన్ అనే బ్రహ్మ పదార్థాని కనిపెట్టారని, తుమ్మిడిహట్టి వద్ద నిర్మించాల్సిన ప్రాజెక్టులో మార్పులు,చేర్పులు చేసి మేడిగడ్డ,అన్నారం,సుందిళ్ల... ఇలా బ్యారేజీలు కట్టుకుంటూ పోయారన్నారు. చివరకు రూ.38,500 కోట్ల అంచనాతో ప్రారంభించిన ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును రూ.1.47 లక్షల కోట్లకు పెంచారని, భవిష్యత్తులో మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. అంచనాలు ఎలా పెంచారు? రీడిజైనింగ్ ఎలా చేశారు? అందులో సాంకేతిపరమైన అంశాలు ఏమున్నాయి? రీడిజైనింగ్‌కు సంబంధించి నిపుణులు ఇచ్చిన డీపిఆర్ ఎక్కడ? అ తర్వాత జరిగిన నిర్మాణం, నిర్వహణ... ఇవన్నీ ఇప్పటికీ ప్రశ్నల్లాగే మిగిలాయన్నారు. మేడిగడ్డ బ్యారేజీ కింద ఇసుక కదలడం వల్లే కుంగిపోయిందని గత ప్రభుత్వంలో నేతలు అన్నారని, రూ.వేల కోట్లు ఖర్చు చేశారు. ఇంత జరిగితే... బ్యారేజీ వద్దకు ఎవరూ వెళ్లకుండా... చూడనీయకుండా పోలీసు పహారా పెట్టారన్నారు. భారత్-పాక్ సరిహద్దు వాఘా వద్ద కూడా ఆ స్థాయిలో సెక్యూరిటీ ఉంటుందని నేను అనుకోవడం లేదన్నారు. ఫిర్యాదులు అందడంతో కేంద్ర ప్రభుత్వం రంగంలోకి దిగిందని, ప్రాజెక్టు పరిస్థితి ఏంటనే వివరాలతో కూడిన నివేదికను నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఇచ్చిందని తెలిపారు. మేడిగడ్డ వద్ద జరుగుతున్న పరిస్థితుల నేపథ్యంలో కొంతమంది అధికారులు కార్యాలయాల నుంచి ఫైళ్లు మాయం చేశారని పెద్ద ఎత్తున టీవీలు,పత్రికల్లో వచ్చిందన్నారు. దీంతో తక్షణమే మేడిగడ్డ,అన్నారం,బ్యారేజీల వద్ద జరిగిన అవకతవకలపై విచారణకు ఆదేశించామన్నారు. విజిలెన్స్ కమిటీ ప్రాథమికంగా ఓ నివేదిక ఇచ్చిందని, బ్యారేజీ నిర్మాణంలో తీసుకున్న నిర్ణయాలు,నిర్వహణలో నిర్లక్ష్యం సహా అనేక విషయాలను అందులో ప్రస్తావించిందన్నారు. ఇప్పటికీ బ్యారేజీ వద్ద ఏం జరిగిందో ఎవరికీ తెలియదని, కొంత మంది సీనియర్లు ఉన్నప్పటికీ వారికి పూర్తి అవగాహన ఉందో లేదో తెలియదన్నారు. అందుకే ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు అందరినీ బ్యారేజీ సందర్శనకు రావాలని కోరామన్నారు. అదే జరిగితే అక్కడి వాస్తవ పరిస్థితులు ప్రతి ఒక్కరికీ తెలుస్తాయని చెప్పారు. 'కాళేశ్వరం ప్రాజెక్టు ఎంతో గొప్పది, అద్భుతం అని ప్రచారం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు బిఆర్‌ఎస్ నేతలకు ఏటిఎంలా మారిందని, వారి ఇళ్లలో కనకవర్షం కురిసిందని మేం అనడం లేదు' అని పేర్కొన్నారు. మాజీ మంత్రి ప్రశాంత్‌రెడ్డి మరో అడుగు ముందుకేసి బ్యారేజీని బాంబులు పెట్టి పేల్చేశారంటూ పోలీసులకు పిర్యాదు చేశాని గుర్తు చేవారు. బాంబులు పెట్టి పేలిస్తే శకలాలు గాల్లోకి లేస్తాయని,భూమిలోకి కుంగదని, ఈ విషయం 'అ.. ఆ'లు చదవే పిల్లవాడికి తెలుసునని అన్నారు. తెలంగాణ ప్రజలకు వాస్తవాలు తెలియాలి. అదొక్కటే మా ఉద్దేశం, ప్రాజెక్టుల వద్ద ఉన్న వాస్తవ పరిస్థితులను పరిశీలించి శ్వేతపత్రం విడుదల చేస్తామన్నారు. మేడిగడ్డ బ్యారేజ్ సందర్శనకు మాజీ సిఎం కెసిఆర్, కాళేశ్వరరావు(హరీశ్‌రావును ఉద్దేశించి)లతో పాటు ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు అందరూ రావాలని కోరారు. కెసిఆర్ కోసం ప్రత్యేకంగా బేగంపేట ఏయిర్‌పోర్టులో ఓ హెలికాప్టర్‌ను ప్రభుత్వం సిద్దంగా ఉంచిందని చెప్పారు.

**కాళేశ్వరం కెసిఆర్ ధన దాహానికి బలైంది: రేవంత్‌రెడ్డి ట్వీట్**

తెలంగాణ ప్రజల కష్టార్జితంతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కెసిఆర్ ధన దాహానికి బలైందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా సిఎం రేవంత్‌రెడ్డి ట్వీట్ చేశారు. సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు మంగళవారం ఉదయం హైదరాబాద్ నుంచి బస్సులలో మేడిగడ్డకు బయలుదేరిన విషయం విధితమే. మేడిగడ్డకు బయలుదేరే ముందు సభలో ఆయన ప్రసంగించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం రూ.97వేల కోట్ల వ్యయం చేసి కనీసం 97వేల ఎకరాలకు కూడా నీరు ఇవ్వలేదని అధికారిక లెక్కలు చెబుతున్నాయన్నారు. ప్రాజెక్టు డిజైన్ నుంచి నిర్మాణం వరకు అన్నీ తానై కట్టానని చెప్పిన కెసిఆర్., మేడిగడ్డ కూలిపోయి నెలలు గడుస్తున్నప్పటికీ నోరు విప్పడం లేదని మండిపడ్డారు. కాళేశ్వరం చంద్రశేఖర్‌రావుకు ఏటిఎంలా మారిందని రాష్ట్ర బిజెపి నేతలు విమర్శలు చేశారని గుర్తు చేశారు. ప్రధాని మోడీ మొదలు గల్లీ లీడర్ వరకు లొల్లి చేసే బిజెపి నాయకులు.... వాస్తవాలు చూడటానికి క్షేత్ర స్థాయికి రావడం లేదన్నారు. అన్ని పార్టీల ఎమ్మెల్యేలు ఒకవైపు ఉంటే బిజెపి, బిఆర్‌ఎస్ మాత్రం మరోవైపు ఉన్నాయని ఆరోపించారు. మేడిగడ్డ పర్యటనతో తెలంగాణ సమాజం తొమ్మిదిన్నరేళ్ల కెసిఆర్ పాలనలో విధ్వంసమైన జలదృశ్యాన్ని కళ్లారా చూడబోతుందన్నారు.

# నేడు గద్దెల పండుగ ముహూర్తం

## ఊరి పొలిమేరల్లో ఆనతి కట్టడం

## ధ్వజస్తంభాల ప్రతిష్ఠ.. మేడారం, కన్నెపెల్లిలో దేవతల పండుగ

**మేడారం, ప్రభాతవార్త :** మహాజాతరకు ఇంకా ఏడు రోజులే మిగిలి ఉంది. మళ్ళీ బుధవారం, తల్లుల రాకకు ఆగమనం. మహాజాతరకు రెండవ ఘట్టమైన మండెమెలిగే పండుగను నేడు బుధవారం నిర్వహిస్తున్నట్లు పూజార్లు తెలిపారు. మేడారంలో పూజార్లు అంతా సమావేశమై ఈ విషయంపై మాట్లాడుకున్నారు. మహా జాతర సమీపిస్తున్నందున బుధవారం రోజున గద్దెలు శుద్ధి చేసే పండుగను నిర్వహించడం ఆనవాయితీలో భాగంగా సాంప్రదాయ ప్రకారంగా చేస్తున్నట్లు తెలిపారు. ఉదయాన్నే భక్తులకు లేవకముందే మంచి నీళ్ళతో సమ్మక్క సారలమ్మ గద్దెలను శుద్ధి చేశారు. పూజార్ల ఇండ్లలోని ఐదుగురు ముత్తైదువులు గద్దెలపై ముగ్గులు వేసి పసుపు, కుంకుమలతో అలంకరణ చేస్తారు. అనంతరం పూజార్లు అంతా గ్రామపెద్ద అయిన పూజార్లలో పెద్ద వారు అయిన సిద్దబోయిన లక్ష్మణరావు తండ్రి ఇంటి నుండి మామిడి తోరణం, దూపదీప నైవేధ్యాలతో కదిలి డోలు వాయిద్యాలతో గద్దెలకు చేరుతారు. సమ్మక్క దేవతకు పూజారు చేసి దూపదీప నైవేధ్యం ఇచ్చి మొక్కులు సమర్పించుకుంటున్నారు. ఆ తరువాత ఇండ్లలోకి వెళ్లి పూజలు చేసి మహిళలను గద్దెల వద్దకు రావాలని పయనం చేస్తారు. అనంతరం మధ్యాహ్నం ఊరు పొలిమేరల్లో అడవిలోని బోరుక చెట్లను ప్రతిష్ట చేస్తారు. మొక్కులు అప్పగించి కోడి పిల్లతో సార ఆరపోస్తారు.

అనంతరం ఊరిలోని పోతురాజు, మహాలక్ష్మి, ముత్యాలమ్మ దేవతలకు చీర సారెలు సమర్పించి గ్రామంలోని అందరికి ఎలాంటి వ్యాధులు రాకుండా ఆరోగ్యంగా ఉండాలని కోరుతారు. ఈ కార్యక్రమంలో ఏడుగురు పూజారులు, ఐదుగురు ముత్తైదువులు, ఆలయ కమిటీ పూజారి సిద్దబోయిన అరుణ్‌కుమార్, సిద్దబోయిన అనిల్‌కుమార్, మునేందర్, కొక్కెర కృష్ణ, సిద్దబోయిన వసంతరావు, దశరథం, పాపారావు, బోజారావు, జనార్ధన్, సిద్దబోయిన బొక్కెన్న తదితరులు ఉంటారు. వీరితోపాటు ఎండోమెంట్ అధికారులు వీరన్న, మదుకర్, రాజేశం, తదితరులు ఉంటారు.

**పనులు ఆలస్యమైతే చర్యలు : మంత్రి సీతక్క**


జాతర పనులను పరిశీలిస్తున్న మంత్రి సీతక్క

భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించుట కోసం పనులు ఆలస్యం చేస్తే ఉపేక్షించేది లేదని మంత్రి సీతక్క హెచ్చరించారు. మంగళవారం జాతర పనులపై అన్ని శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధ్యక్షతన హరిత హోటల్ నందు అత్యవసర సమావేశం నిర్వహించారు. అన్ని శాఖల అధికారులను శాఖల వారీగా వివరాలు తెలపాలని కోరారు. పారిశుద్ధ్యం, త్రాగునీరు, జంపన్నవాగులో స్నానాలకు నీటి కొరత కల్పించే పనులు ట్రాన్స్ కో అధికారులు, ఎండోమెంట్, పోలీసు శాఖ, రోడ్డు నిర్మాణం పనులపై అడిగి తెలుసుకున్నారు. భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలలో ఆలస్యం చేస్తే బాగుండదని అన్నారు. జంపన్నవాగులో నల్లాల ఏర్పాటు పనులు బాగున్నాయన్నారు. మీ శక్తి సామర్థ్యాలను మరోసారి చూపించి ఆలస్యం అయిన పనులపై శ్రద్ధ పెట్టాలని సూచించారు.

# విశాఖ వచ్చేదాకా హైదరాబాద్‌నే ఏపి రాజధానిగా కొనసాగించాలి

## వైవి సుబ్బారెడ్డి

**విశాఖసిటీ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** పాలనా రాజధానిగా విశాఖ వచ్చేవరకూ హైదరాబాద్‌నే రాజధానిగా ఉండాలని వైసీపీ సీనియర్ నేత వైవీ సుబ్బారెడ్డి సంచలన అంశానికి తెరలేపారు. మంగళవారం విశాఖలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పాలనా రాజధానికి కొన్ని అడ్డంకులు ఉన్నాయని అవి తొలగి ఏర్పాటయ్యే వరకు హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిగా కొనసాగిచాలని ఆయన డిమాండ్ చేసారు. రాజ్యసభలోనూ దీనిపై చర్చిస్తామన్నారు. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా జగన్ పార్లమెంట్ మెట్లు ఎక్కించే విధంగా ఎస్సీ,ఎస్టీ ,బీసీ వర్గాల వారికి అవకాశం కలిపిస్తున్నారని తెలిపారు. తమకు ఇచ్చిన ఈ అవకాశంతో ముగ్గురూ కూడా విజయం సాధిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో కూడా వైసీపీ విజయం సాధిస్తుందని జోష్యం చెప్పారు. జగన్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని ప్రజలందరూ కోరుకుంటున్నారని ,సంక్షేమ కార్యక్రమాలకు జగన్ పెద్ద పీట వేశారన్నారు.

# కెసిఆర్ వ్యాఖ్యలు అర్థరహితం

## వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** నల్లగొండ సభలో బిఆర్‌ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చేసిన వ్యాఖ్యలు అర్థ రహితమని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అభ్యంతరం వ్యక్తం చేశారు. పాలిచ్చే బర్రెను వదులుకొని దున్నపోతుని తెచ్చుకున్నారని చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్యాన్ని, ప్రజల నిర్ణయాన్ని అప హాస్యం చేయడమే అవుతుందని విమర్శించారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటనలో ప్రజాస్వామ్య బద్దంగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాన్ని హేళనగా మాట్లాడటం ఆక్షేపణీయమన్నారు. ఒక మాజీ ముఖ్యమంత్రిగా మాట్లాడిన భాష, ప్రజాస్వామ్య విలువలకు తగిన విధంగా లేదని తెలంగాణ ప్రజలు భావిస్తున్నారని చెప్పారు. అధికారాన్ని కోల్పోయిన 60 రోజులకే ఇంత అసహనానికి గురికావడం మీ అంతర్యాన్ని చెప్పకుండానే తెలియచేస్తోందని పేర్కొన్నారు.

# తెలంగాణ నుంచి రాజ్యసభకు అజయ్ మాకెన్?

## నేడో రేపో అభ్యర్థులను ప్రకటించనున్న కాంగ్రెస్

## 15వ తేదీ నామినేషన్ల దాఖలుకు అఖరు గడువు

## 20 వరకు నామినేషన్ల ఉపసంహరణ, 27న పోలింగ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 13:** రాజ్యసభ ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థులను బుధవారం పార్టీ అధిష్ఠానం ప్రకటించనుంది. ఈనెల 15వ తేదీ వరకు నామినేషన్ల దాఖలుకు గడువు ఉంది. అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీకి ఉన్న బలం ప్రకారం రెండు రాజ్యసభ సీట్లు దక్కనున్నాయి. అఖిలభారత కాంగ్రెస్ కమిటీ(ఏఐసిసి) నుంచి ఒక అభ్యర్థిని ఎంపిక చేయాలని కాంగ్రెస్ నిర్ణయించినట్లు ప్రచారాలు జరుగుతున్నాయి.ఏఐసిసి కోశాధికారి,కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడు,కేంద్ర మాజీ మంత్రి అజయ్ మాకెన్‌ను తెలంగాణ నుంచి రాజ్యసభకు ఎంపిక చేయాలని పార్టీ యోచిస్తున్నట్లు సీనియర్ నేతలు తెలిపారు. ఆయన ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సంబంధించి వ్యవహారాలను పర్యవేక్షించారు. ఈనెల 15న పార్టీ సమావేశం కోసం అజయ్ మాకెన్ హైదరాబాద్ వస్తున్నారు. కాంగ్రెస్ అధిష్ఠానం ఆయనను తెలంగాణ అభ్యర్థిగా ఎంపిక చేస్తే అదే రోజు నామినేషన్ కూడా వేస్తారని పార్టీ వర్గాలు తెలుపుతున్నాయి. చివరిక్షణంలో ఎలాంటి మార్పులు జరగకపోతే ఆయనకే టికెట్ ఇవ్వవచ్చని కాంగ్రెస్ పార్టీలో ప్రచారం జరుగుతోంది. ఇక రాష్ట్ర కోటా అభ్యర్థిగా తమకు అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్‌లో పలువురు సీనియర్ నేతలు పట్టుబడుతున్నారు. అజయ్ మాకెన్ జనరల్ కేటగిరీకి చెందిన వారు కాబట్టి రాష్ట్రకోటాలో వెనుకబడిన వర్గాలకు చెందిన వారికి టికెట్ ఇస్తే బాగుంటుందని పార్టీ కసరత్తులు చేస్తోంది. ఈ కోటాలో మాజీ ఎంపీ విహెచ్‌తో పాటు, పిసిసి ఉపాధ్యక్షుడు నిరంజన్, మాజీ ఉపాధ్యక్షుడు నాగయ్య తదితరులు అడుగుతున్నారు. మరోవైపు మాజీ ఎంపీలు రేణుకాచౌదరి, టి.సుబ్బరామిరెడ్డి, మాజీ మంత్రులు జానారెడ్డి,చిన్నారెడ్డి తదితరులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈనెల 15వ తేదీ వరకు నావమినేషన్ల స్వీకరణ, 16న నామినేషన్ల పరిశీలన, 20వ తేదీ వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంది. ఫిబ్రవరి 27న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అసెంబ్లీ ఆవరణలో పోలింగ్ నిర్వహిస్తారు. అదే రోజు ఓట్లు లెక్కించి విజేతలెవరో ప్రకటిస్తారు. అసెంబ్లీలో సభ్యుల సంఖ్యా బలం రీత్యా కాంగ్రెస్‌కు పార్టీకి రెండు సీట్లు, బిఆర్‌ఎస్‌కు ఒక స్థానం దక్కే ఛాన్స్ ఉంది.

# గద్దర్ ఆస్కార్ స్థాయి కళాకారుడు

## రౌండ్‌టేబుల్ సమావేశంలో సినీడైరెక్టర్లు, రచయితలు

**హైదరారాబాద్, ఫిబ్రవరి 13,ప్రభాతవార్త:** ప్రజాయుద్ధనౌక గద్దర్ ఆస్కార్ లెవెల్ కళా కారుడని ఆయన పేరుతో అవార్డులు ప్రక టించడం హర్షణీయమని పలువురు వక్తలు అభిప్రాయ పడ్డారు. ఈమేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో 'గద్దర్ అవార్డు-సినీ ఇండస్ట్రీ అవుట్‌లుక్'పై గద్దర్ దళం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. దీనికి ప్రొఫెసర్ కంచె ఐలయ్య, డైరెక్టర్లు, బి. నర్సింగ రావు, ఎన్.శంకర్, రచయిత సుద్దాల అశోక్ తేజ, జెబిరాజు, పాశం యాదగిరి తదితరులు పాల్గొన్నారు. ప్రొఫెసర్ కంచె ఐలయ్య మాట్లా డుతూ గద్దర్ పేరుతో సినీఇండస్ట్రీకి అవా ర్డులు ఇస్తే కొత్తగా వచ్చే యాక్టర్స్‌కు అవార్డుపై గద్దర్ ఫొటో ఉంటే అప్పు డైనా ఎవరీయన అని గద్దర్ గురించి తెలుసు కుంటారన్నారు.

# నన్ను చంపుతారా.. మీరుంటారా?

>> ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికార పార్టీ సభ్యులతో పాటు అఖిలపక్ష నాయకులను ఢిల్లీకి తీసుకొనిపోయి ప్రధాన మంత్రిని నిలదీయాలని నది జలాలలో మా వాటా మాకు వస్తే తప్ప ఊరుకోం అని చెప్పాలని అది చేప్పేదాకా మనం కూడా వెంబడపడాలి ప్రజా ఉద్యమాలు ఉంటేనే ప్రభుత్వాలు అప్రమత్తంగా ఉంటాయని జాగ్రత్తగా పనిచేస్తాయని అన్నారు. తనకు చేతనైనా, కాకపోయినా, కట్టె కాలేవరకు తెలంగాణకు అన్యాయం జరిగితే చివరి శ్వాస వరకు పులిలాగా కొట్లాడుతానే తప్ప పిల్లిలాగా పండుకోను అని తేల్చి చెప్పారు. ఎన్నికలు ఉన్నప్పుడు వచ్చి నంగనాచి కబుర్లు చెప్తారని ఆ తరువాత పట్టించుకోరని కెసిఆర్‌అన్నారు. దొంగ నాటకాలు మానుకొని పాలమూరు ప్రాజెక్టు ఎట్ల పూర్తి చేయాలో ఆలోచించాలని రాష్ట్ర ప్రజలకు మంచి కరెంటు ఎట్ల ఇవ్వాల్నో ఆలోచించాలని సూచించారు. ఛలో నల్లగొండ సభకు మహిళలు పరిమిత సంఖ్యలోనే హాజరయ్యారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఎక్కడ సభ నిర్వహించిన తండూప తండోపాలుగా వచ్చే మహిళలు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం రావడంతో మహిళలకు సభకు రాలేదు. మంగళవార నల్లగొండ పట్టణంలోని మర్రిగూడ బైపాస్ వద్ద బిఆర్‌ఎస్ కృష్ణా నది జలాలలో తెలంగాణ హక్కుల పరిరక్షణ కోసం ఛలో నల్లగొండ నిర్వహించిన సభలో మాట్లాడిన మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ మాట్లాడుతూ కార్యకర్తలు అధైర్య పడొద్దని బిఆర్‌ఎస్ రెట్టింపు వేగంతో అధికారంలోకి వస్తుందన్నారు. ఈ సభలో మాజీ సిఎం కెసిఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎదరుదాడికి దిగారు. కృష్ణా జలాలను ఏపి ప్రభుత్వం తరలించుకుపోయిందంటూ రేవంత్‌రెడ్డి ఇది వరకు చేసిన ఆరోపణలను తిప్పికొట్టారు. ఉద్వేగ భరితంగా మాట్లాడారు. నదీ జలాలతో పాటుపలు అంశాలను ప్రస్తావించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని ఎండగట్టారు. రైతుబంధు అడిగిన అన్నదాతలను చెప్పులతో కొట్టాలంటూ రాష్ట్ర మంత్రులు చేసిన వాఖ్యలపై భగ్గుమన్నారు. ఈ మాట అనడానికి ఎన్ని గుండెల్రా మీకు... కండ కావరమా? కండ్లు నెత్తికొచ్చినయా? అంటూ నిప్పులు చెరిగారు. తెలంగాణ తెచ్చిన కెసిఆర్‌నే తిరగనియ్యరా? ఇంత మొగోళ్ళా ? ఏం జేస్తరు? సంపేస్తరా? దా? కెసిఆర్‌ను సంపుతరా? కెసిఆర్‌ను సంపి మీరుంటారా? అంటూ సవాల్ విసిరారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు కొనసాగుతున్న సమయంలో కూడా ఛలో నల్లగొండ ఆందోళనకు పిలుపునిచ్చామని కెసిఆర్ గుర్తు చేశారు. ఇవాళ కొత్తగా దుకాణం మొదలు పెట్టింద్రు విమర్శించారు. సమావేశంలో బిఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి కె. కేశవరావు, బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, తలసాని శ్రీనివాస్‌యాదవ్, కడియం శ్రీహరి, పువ్వాడ అజయ్ కుమార్, పొన్నాల లక్ష్మయ్య, మల్లారెడ్డి, నిరంజన్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, మొహమ్మద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# 'సైరన్'ను తెలుగులో రిలీజ్ చేస్తున్న గంగ ఎంటర్‌టైన్‌మెంట్స్

తెలుగులో మంచి ఆదరణ పొందిన హీరో జయం రవి... తాజాగా సైరన్ అనే మాస్ ఎంటర్‌టైనర్ చిత్రంతో రానున్నారు.. అంథోనీ భాగ్యరాజ్ దర్శకత్వం వహించారు.. ఈచిత్రాన్ని తెలుగులోగంగ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై మహేశ్వర్‌రెడ్డి మూలి ఫిబ్రవరి23న విడుదల చేస్తున్నారు.. కీర్తి సురేష్, అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్లుగా నటించారు.తెలుగు టీజర్‌కు మంచి స్పందన



వచ్చింది.. నిర్మాత సుజాత విజయకుమార్ మాట్లాడుతూ, సైరన్ చిత్రాన్ని భారీబడ్జెట్‌తో ఫ్యామిలీ, కమర్షియల్ ఎలిమెంట్స్ కుదిరేలా తెరకెక్కించినట్టు తెలిపారు. జయం రవిగారు మును పెన్నడూ కన్పించని లుక్, పాత్రలో కన్పించనున్నారని తెలిపారు.. కీర్తి, అనుపమ మొదటి సారి ఆయనతో కలిసి నటిస్తున్నారని తెలిపారు.. ఫిబ్రవరి 23న తెలుగు ప్రేక్షకులు థియేటర్లలో ఈచిత్రాన్ని ఆదరిస్తారని ఆశిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో నటుడు సముద్రఖని, సంగీత దర్శకుడు జీవి ప్రకాష్, దర్శకుడు ఆంథోని భాగ్యరాజ్, హీరో జయం రవి తదితరులు మాట్లాడారు.

# 'సిద్ధార్థ్‌రాయ్' నుంచి పవర్‌ఫుల్ ఎమోషనల్ సాంగ్ రిలీజ్

టాలీవుడ్‌లోని దాదాపు అందరు స్టార్‌హీరోలతో పనిచేసిన పాపులర్ చైల్డ్ ఆర్టిస్టు యంగ్ హీరో దీపక్ సరోజ్ సిద్ధార్థ్‌రాయ్ మూవీతో హీరోగా అరంగేట్రం చేస్తున్నారు.. హరీశ్‌శంకర్, వంశీపైడిపల్లి వంటి దర్శకుల వద్ద పనిచేసిన వి.యశస్వీ ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు..



ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వచ్చింది. తాజాగా మేకర్స్ ఈచిత్రం నుంచి సిద్ధాంతం... అనే పాటను విడుదల చేశారు.. సినిమాలో కీలకమైన ఈ పాటను రథన్ పవర్‌ఫుల్ ఎమోషనల్ నెంబర్‌గా కంపోజ్‌చేశారు.. బాలాజీ రాసిన సాహిత్యం కథలోని లోతుని తెలియ జేస్తోంది.. సింగర్ శరత్ సంతోష్ మనసుని హత్తుకునేలా పాటను ఆలపించారు. యూనిక్ కాన్సెప్ట్ కంటెంట్‌తో రూపొందుతోంది.. ఈచిత్రం టీజర్, ట్రైలర్, పాటలు ఇప్పటికే వైరల్ అయ్యాయి.. ఇపుడు విడుదలైన పాట సినిమాపై క్యూరియాసిటీని పెంచేసింది.. శ్రీరాధా దామోదర్ స్టూడియోస్, విహాన్ అండ్ విహిన్ క్రియేషన్స్ పతాకాలపై ప్రొడక్షన్ నెంబర్1గా జయ అడపాక, ప్రదీప్ పూడి, సుధాకర్ బోయిన సంయుక్తంగా నిర్మిస్తున్నారు.. రథన్ సంగీతం అంది స్తున్నారు.. ఫిబ్రవరి 23న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.

# 'ఐ హేట్ లవ్' ప్రీరిలీజ్ వేడుక

రావి ఆర్ట్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వెంకటేష్.వి దర్శకత్వంలో సుబ్బు శ్రీవల్లి జంటగా డాక్టర్ బాల రావి (యుఎస్‌ఎ) నిర్మించిన చిత్రం ఐ హేట్ లవ్.. ఈనెల 16న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈసందర ంగా హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్స్‌లో ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు.. ప్రముఖ నిర్మాత బాలాజీ నాగలింగం, ప్రముఖ దర్శకుడు మల్లికార్జునరావు (మల్లి), శశి చిత్ర దర్శకుడు శ్రీనివాస్ నాయుడు, జబర్దస్త్ నాగి, అశోక్ తదితరులు పాల్గొన్నారు. నిర్మాత డాక్టర్ బాల మాట్లాడుతూ, ఇండియా వదిలి 47 సంవత్సరాలు అయ్యిందని, ఇపుడు మంచి సినిమా చేయాలనే



ఉద్దేశ్యంతో ఇండియాకు వచ్చానని అన్నారు.. ఈసినిమా విషయంలో ప్రముఖ నిర్మాత బాలాజీ నాగలింగంగారు నాకు చాలా అండగా నిలబడ్డారని తెలిపారు. ఈసినిమా ద్వారా నలుగురికి ఉపాధి దొరుకుతుందనే ఈచిత్రాన్ని నిర్మించినట్టు తెలిపారు.. ఈచిత్రం ప్రేమ కథ అయినా, డీప్‌గా చూస్తే సోషల్‌మీడియా వల్ల కుటుంబాలకు నాశనం అవుతున్నాయని, ప్రేమలు ఎలా చెడిపోతున్నాయనేది అండర్ కంటెంట్‌గా ఉంటుందన్నారు..సంప్రదాయాలు, త్యాగాల వల్లనే నిజమైన ప్రేమ నిలబడుతుందని చెబుతున్నామన్నారు. గోదావరి విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో తీసినట్టు చెప్పారు. అందరినీ ఆకట్టుకుంటుందనే నమ్మకం ఉందన్నారు. కార్యక్రమలో హీరో సుబ్బు, దర్శకుడు వెంకటేష్, తదితరులు మాట్లాడారు

# 'వ్యూహం', 'శపథం' ట్రైలర్స్ విడుదల

ఏపి సిఎం జగన్ జీవితంలో జరిగిన కొన్ని ఘటనలను నేపథ్యంగా తీసుకుని ప్రముఖ దర్శకుడు రామ్‌గోపాల్‌వర్మ రూపొందిన చిత్రాలు వ్యూహం, శపథం . ఈసినిమాలను రామదూత క్రియేషన్స్ బ్యానర్‌లో దాసరి కిరణ్‌కుమార్ నిర్మించారు. ఈమూవీస్‌లో జగన్ పాత్రలో అజ్మల్ నటించగా, వైఎస్ భారతి పాత్రలో మానస కన్పించనుంది.. సెన్సార్ అడ్డంకులు దాటుకున్న వ్యూహం ఈనెల 23న, శపథం మార్చి 1న గ్రాండ్‌గా థియేటర్లలోకి రాబోతున్నాయని మేకర్స్




తెలిపారు.. ఈ సినిమాల ట్రైలర్ రిలీజ్ ఈవెంట్లను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ మాట్లాడుతూ, ఈసినిమాల రిలీజ్ విషయంలో నేను థాంక్స్ చెప్పాల్సిన వ్యక్తి ఒకే ఒక వ్యక్తి నారాలోకేష్ అని అన్నారు.. దాసరి కిరణ్‌కుమార్ ఈసినిమాను డిసెంబర్‌లో రిలీజ్ చేయాలని అనుకున్నారని, లోకేష్ కోర్టుకు వెళ్లి మా సినిమాలను అడ్డుకున్నారని అన్నారు.. ఇపుడు సరిగ్గా ఎన్నికలకు ముందు మా రెండు సినిమాలు రిలీజ్ అయ్యేలా పరోక్షంగా హెల్ప్‌చేసింది లోకేష్ అని అన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 ప్రకారం ప్రతి ఫిలిం మేకర్‌కు వాస్తవ ఘటనలను తన కోణంలో తెరకెక్కింపే స్వేచ్ఛ ఉందని, హైకోర్టు మాకు ఇచ్చిన ఆర్డర్స్‌లో పేర్కొందని తెలిపారు.. వైఎస్ మృతి నుంచి జగన్ సిఎంగా ప్రమాణస్వీకారం చేసేవరకు వ్యూహం కథ ఉంటుందన్నారు.. జగన్ సిఎం ప్రమాణ స్వీకారం నుంచి చంద్రబాబు జైలుకు వెళ్లేవరకు శపథం కథ చూపిస్తున్నామని తెలిపారు .నిర్మాత దాసరి కిరణ్‌కుమార్ మాట్లాడుతూ, వ్యూహం, శపథం సినిమాల రిలీజ్ విషయంలో దేవుడు మాకు అన్నీ కలిసొచ్చేలా చేశాడని అనుకుంటున్నామన్నారు.. ఈరెండు సినిమాలను తెలుగు రాష్ట్రాల్లో దాదాపు 500 థియేటర్లలో రిలీజ్ చేయబోతున్నామని తెలిపారు.. ఈ రెండు సినిమాలు గ్యారెంటీగా సక్సెస్ అవుతాయన్నారు. మొదలు పెట్టినప్పటి నుంచే అడ్డంకులు ఎదురవుతాయని తెలిసే ప్రాజెక్టులను స్టార్ట్ చేశామన్నారు.. ధర్మం గెలిచిందని మేము భావిస్తున్నామన్నారు.



# నాచురల్ బ్యూటీ!

మాళవిక మోహనన్... ప్రముఖ సినిమాటోగ్రాఫర్ కెయు మోహనన్ కుమార్తె.. ఇన్‌స్టాగ్రామ్‌లో మంచి ఫాలోయింగ్ ఉందీ భామకు..ఆమె ఆకర్షణీయమైన భంగిమలు, ఆకట్టుకునే ఉనికి అపారమైన అభిమానుల ఆదరణ పొందింది.. దేశవ్యాప్తంగా గణనీయమైన అభిమానులను సంపాదించుకుంది..విజయ్ బ్లాక్‌బస్టర్ మూవీ 'మాస్టర్'లో తన పాత్రతో ఎనలేని ప్రాధాన్యత సంత రించుకుంది.. ఆమె రాబోయే సినిమా ప్రాజెక్టులతో ప్రేక్షకులు, అభిమానులను అలరించబోతోంది. ఇదిలా ఉండగా ఈ ముద్దుగుమ్మ ఇన్‌స్టాగ్రామ్ ఫీడ్ ఒక సంచలనంగా మారింది.. అమె ఫాలోవర్స్‌ను క్రమంతప్పకుండా ఆకర్షించే సిజ్లింగ్ భంగిమలతో అలరించింది.. ఇటీవల అది ఇంటర్నెట్‌లో ఒకింత ప్రకంపనలు సృష్టించింది.. ఆకుపచ్చ శారీలో ఆమె అద్భుతమైన ప్రదర్శన మాళవిక మోహనన్ సహజమైన గ్లామర్, హుందాతనం, ఆమె శైలి అభిమానుల ప్రశంసలు అందుకున్నాయి.

# సామాజిక బాధ్యతతో 'రాజధాని ఫైల్స్'

'రాజధాని ఫైల్స్' ప్రజల సినిమా అని, సామాజిక బాధ్యతగా తీసిన ఈచిత్రానికి అఖండ విజయం అందించి రైతులకు సంఘీభావం తెలియజేయాలని మేకర్స్ కోరారు.. వాస్తవ సంఘటనల ఆధారంగా రూపొందిన చిత్రం రాజధాని ఫైల్స్. హిమబిందు సమర్పణలో తెలుగువన్ ప్రొడక్షన్స్ పతాకంపై భాను దర్శకత్వంలో కంఠంనేని రవిశంకర్ ఈచిత్రాన్ని నిర్మించారు.. అఖిలన్, వీణ, వినోద్‌కుమార్, వాణి విశ్వనాథ్ కీలకపాత్రల్లో నటించారు.. ఇటీవల విడుదలైన ట్రైలర్‌కు



మంచి స్పందన వచ్చింది.. ఈచిత్రం ఫిబ్రవరి 15న విడుదల కానుంది. ఈనేపథ్యంలో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు.. నిర్మాత రవిశంకర్ మాట్లాడుతూ, రైతులు స్వచ్ఛందంగా ఇన్నివేల ఎకరాల భూములు ఇస్తే దాన్ని హేళన చేస్తూ, వాళ్లని క్షోభకు గురిచేసిన పరిణామాలు చోటుచేసుకున్నాయన్నారు.. దాన్ని స్ఫూర్తిగా తీసుకుని రైతుల పక్షాన ఒక సినిమా తీయాలని అనుకున్నామన్నారు.. ఈ సినిమా ఏపార్టీకి వ్యతిరేకం కాదని మాకు కన్పించిందల్లా రైతుల కళ్లల్లో కన్నీళ్లు అన్నారు.. ఆ కన్నీళ్లకు సమాధానంలా, కన్నీళ్లు తుడిచే విధంగా సమాజాన్ని చైతన్యపరుస్తూ ఒక సామాజిక బాధ్యతగా ఈసినిమా చేశామన్నారు.. భాను చాలా అద్భుతంగా తీశాడన్నారు. సినిమాకు అందరూ చాలా బాగా పనిచేశారన్నారు.రవిశంకర్‌గారు ఎక్కడా రాజీపడకుండా తీశారన్నారు. ఇది కంటెంట్ బేస్డ్ స్టోరీ అనిచాలా మంచి సినిమా అవుతుందన్నారు. కార్యక్రమంలో వాణీవిశ్వనాథ్, దర్శకుడు భాను, అఖిలన్ తదితరులు మాట్లాడారు.

# మెలొడియస్ క్వీన్ సునీత ఉపద్రష్ట ప్రత్యక్ష సంగీతం

మాదాపూర్‌లోని శిల్పకళా వేదికలో మార్చి 22న మెలొడియస్ క్వీన్ సునీత ఉపద్రష్ట ప్రత్యక్ష సంగీత కార్యక్రమం నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను సంగీత దర్శకుడు ఆర్పీపట్నాయక్, టెంపుల్ బెల్ ఈవెంట్స్ నిర్వాహకులు కౌశిక్ రామ్ మద్దాలి, ఎస్‌విఎం




గ్రాండ్ హోటల్ ఎండి వరప్రసాద్ తదితరులతో కలిసి సునీత బంజారాహిల్స్ రోడ్‌నెంబర్1లోని ఎస్‌విఎం గ్రాండ్ హోటల్‌లో ఆవిష్కరించారు. ఈసందర్భంగా సునీత మాట్లాడారు.. చాలా రోజుల తర్వాత హైదరాబాద్ ప్రేక్షకులకు మంచి సంగీత ప్రదర్శన ఇవ్వనున్నట్టు తెలిపారు.. అలాగే మంచి మెలొడియస్ సాంగ్స్‌తోపాటు తెలుగు, తమిళ పాటలను ఆలపించనున్నట్టు పేర్కొన్నారు.

# 'జస్ట్ ఎ మినిట్' నుంచి లవ్‌సాంగ్




అభిషేక్ పచ్చిపాల, నజియ ఖాన్, జబర్దస్త్ ఫణి, సతీష్ సారిపల్లి ప్రధానపాత్రల్లో నటించిన సినిమా 'జస్ ఎ మినిట్'. రెడ్ స్వాన్ ఎంటర్‌టైన్‌మెంట్, కార్తీక్ ధర్మపురి ప్రజెంట్స్ బ్యానర్లపై ఆర్షద్ తస్వీర్, డాక్టర్ ప్రకాష్ ధర్మపురి నిర్మాతలుగా, పూర్ణస్ యశ్వంత్ దర్శకత్వం వహించిన ఈచిత్రం నుంచి రెండోసాంగ్‌ను విడుదల చేశారు.. ఈసందర్భంగా దర్శకుడు పూర్ణస్ యశ్వంత్ మాట్లా డారు.. టీజర్‌కు పాజిటివ్ కామెంట్స్ వచ్చాయన్నారు. త్వరలో ట్రైలర్‌ను విడుదల చేస్తున్నామన్నారు.. నిర్మాతలు మాట్లాడుతూ, ప్రేక్షకుల ఆదరణ మా చిత్రంపై, మాపైన ఉండాలని, మంచి సక్సెస్ చేయాలని కోరుకుంటున్నామని చెప్పారు.

# ట్రాఫిక్ రూల్స్‌ను విధిగా పాటించాలి: సాయిధరమ్‌తేజ్

నేటి యువతతో పాటు అందరూ ట్రాఫిక్‌రూల్స్‌ను విధిగా పాటించాలని, రోడ్డుప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని సుప్రీమ్ హీరో సాయిధరమ్‌తేజ్ అన్నారు.. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసు (వెస్ట్‌జోన్) ఆధ్వర్యంలో బంజారా హిల్స్‌ని సుల్తాన్ ఉల్ ఉలూమ్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆడిటోరియంలో రహదారి భద్రతా చైతన్య సదస్సు నిర్వహించారు.. హీరో సాయిధరమ్‌తేజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రోడ్డు ప్రమాదం నుంచి బయటపడటానికి హెల్మెట్ కారణమైందని, అభిమానులు, మీలాంటివాళ్లు , ప్రేక్షకుల ఆశీస్సులతో ఈ రోజు మీముందు ఇలా నిలడటానికి కారణమని తెలిపారు.. ట్రూవీలర్ నడిపేవారందరూ కూడ తప్పకుండా హెల్మెట్ ధరించాలన్నారు. హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ కొత్తకోట శ్రీనివాస రెడ్డితో పాటు ట్రాఫిక్ అదనపు పోలీసు కమిషనర్ విశ్వప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# బ్యూటిఫుల్ కపుల్

బాలీవుడ్ తారలు కియారా అద్వానీ, సిద్ధార్థ్ మల్హోత్రా ఇటీవల దుబాయ్‌లో జరిగిన గ్లామర్ ఈవెంట్‌లో పాల్గొన్నారు.. గత ఏడాది విలాసవంతమైన వేడుకలో ప్రయాణం చేసుకున్న ఈ జంట హోటల్ ప్రారంభరాత్రికి ఇతర బాలీవుడ్ ప్రముఖులతో కలిసి రెడ్ కార్పెట్‌ను అలంకరించారు.. ఈ ఈవెంట్ నుంచి కియారా ఒక వీడియోను షేర్ చేసింది.. ఈ జంట చేయిచేయి పట్టుకుని నడుస్తూ కన్పించారు.. ఆమె నల్లటి ఈవెనింగ్ గౌనులో అద్భుతంగా కన్పించింది.. సిద్ధార్థ్ మల్హోత్రా సూట్‌లో ఆమెను హత్తుకుని ఉన్నారు. అంతేకాదు కియారా ప్రేమతో ఈ పోస్టుకు క్యాప్షన్ కూడ పెట్టింది.. ఓపెనింగ్ నైట్‌లోనూ నా ఒక్కడితో మాత్రమే.. అని పేర్కొంది.



# 'ట్రెండ్ మారినా ఫ్రెండ్ మారడు'

ఎల్ ఒఎల్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై చంద్ర ఎస్ చంద్ర, డాక్టర్ విజయ రమేష్‌రెడ్డి నిర్మించిన చిత్రం 'ట్రెండ్ మారినా ఫ్రెండ్ మారడు'. స్నేహానికి ఉన్న అనుబంధం గురించి చాలా ఆసక్తికరంగా ఈచిత్రం కాన్సెప్ట్ ఉండనుంది... ప్రస్తుతం ఈచిత్రం నుంచి 'నా కల ' పాటను ప్రముఖ సంగీత దర్శకుడు ఘంటాడి కృష్ణ విడుదలచేశారు.. ఈసందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ,



ఈచిత్రం మా బ్యానర్‌లో రానుందని తెలిపారు.. సీనియర్ నటీనటులతోపాటు కొత్తవారు కూడా ఇందులో నటించారని తెలిపారు. ఇప్పటికే షూట్ మొత్తం పూర్తికావచ్చిందని తెలిపారు. భారీఎత్తున ప్రీరిలీజ్ తోపాటు చాలా థియేటర్లలో విడుదలకు ప్లాన్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో దర్శకుడు లక్ష్మణ్, హీరో ఇంద్ర, సంగీత దర్శకుడు శ్రావణ భరద్వాజ, యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

# అద్భుతమైన ఫాంటసీ థ్రిల్లర్ మూవీ

## -నిర్మాత రాజేష్ దండా


సందీప్ కిషన్ మ్యాజికల్ ఫాంటసీ చిత్రం ఊరు పేరు భైరవకోన. విఐ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్నారు.. కావ్యథాపర్, వర్ష బొల్లమ్మ హీరోయిన్లు. హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా నిర్మించారు.. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై అనిల్ సుంకర సమర్పిస్తున్నారు. బాలాజీ గుప్తా సహనిర్మాత.. ఈచిత్రం ఫిబ్రవరి 16న విడుదల కానుంది. ఈనేపథ్యంలో నిర్మాత రాజేష్ దండా మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే..




సందీప్ కిషన్, నేను, విఐ ఆనంద్ మంచి స్నేహితులం.. డిస్ట్రిబ్యూటర్‌గా 12 ఏళ్లపాటు పనిచేశాను.. నిర్మాతగా చేయాలనుకున్నపుడు హాస్య మూవీస్ బ్యానర్‌లో మొదట అనుకున్న సినిమానే ఊరుపేరు భైరవకోన.. కథ కొత్తగా ఉంటేనే చేయాలనుకున్నాను.. ఈ కథ డిఫరెంట్‌గా అన్పించింది.. నచ్చిన కథలు చేసుకుంటూ వెళ్తున్నాం.. ఈచిత్రంతో సక్సెస్ ట్రాక్‌ను కొనసాగించి, హ్యాట్రిక్ కొడతామనే నమ్మకం ఉంది.. ప్రీమియర్ షోలన్నీ ఫుల్ అయ్యాయి. ఇదొక ఫాంటసీ అడ్వెంచర్ థ్రిల్లర్.. మన ఊర్లో ఏం జరుగుతుందో మనకి తెలుసు..కానీ భైరవకోన అనే ఊరులో కొత్తగా వెరైటీగా ఎవరూ ఊహించని సంఘటనలు జరుగుతుంటాయి.. అదినాకు ఆసక్తి కల్గించింది.. సినిమాలో 47 నిముషాలపాటు సీజి వర్క్ ఉంటుంది.. విజువల్స్ చాలా గ్రాండ్‌గా ఉంటాయి.. ప్రేక్షకులకు మంచి థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్‌ను ఇచ్చే చిత్రమిది. నేను అనిల్‌గారు కలిసి చేసిన సినిమాల కథలు ముందు నేను విని నచ్చితే అనిల్‌గారు వింటారు.. విని ఆయన సలహాలు, సూచనలు చేస్తారు. ఇందులో కూడ ఆయన ఓ విలువైన సూచన చేశారు. అది చాలా హెల్ప్ అవుతుంది. భైరవకోన ఊరు గురించి చెప్పటం చాలా ఆసక్తికరంగా ఉంటుంది. తర్వాత ప్రీఇంటర్వెల్, ఇంటర్వెల్ ట్విస్ట్ అద్భుతంగా ఉంటాయి.. భైరవకోనలోకి ఎంటరైన తర్వాత జర్నీ అంతా థ్రిల్లింగ్‌గా ఉంటుంది.. సందీప్ ఈచిత్రం కోసం చాలా కష్టపడ్డాడు. తనే ఈసినిమాకి హెల్ప్ అయ్యాడనే విధంగా చేశాడు.. తనకెరీర్‌క, మా బ్యానర్‌కి ఇది నెంబర్1 సినిమా అవుతుందనే నమ్మకం ఉంది.. కొత్త ప్రాజెక్టుల విషయానికొస్తే, అల్లరి నరేష్‌గారితో బచ్చలమల్లి షూటింగ్ జరుగుతోంది.. అలాగే కిరణ్ అబ్బవరంతో ఓసినిమా చేయబోతున్నాం.

# 'భ్రమయుగం' రిలీజ్‌పై కీలక ప్రకటన

మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి తెలుగు ప్రేక్షకులకు కూడ ఎంతగానో చేరువయ్యారు.. ఇపుడు ఆయన మరో వైవిధ్యమైన చిత్రంతో అలరించటానికి సిద్ధమయ్యారు.. మమ్ముట్టి ప్రధానపాత్రలో 'భూతకాలం' ఫేం రాహుల్ సదాశివన్ రచన, దర్శకత్వంలో నైట్‌షిఫ్ట్ స్టూడియోస్ బ్యానర్‌పై చక్రవర్తి రామచంరద అండ్ ఎన్ శశికాంత్ ప్రతిష్టాత్మకంగా నిర్మించిన మలయాళ చిత్రం భ్రమయుగం . హారర్, థ్రిల్లర్ జానర్ చిత్రాలను నిర్మించటం కోసం ప్రత్యేకంగా ఏర్పడిన నైట్‌షిఫ్ట్ స్టూడియోస్ బ్యానర్ వైనాట్ స్టూడియోస్‌తో కలిసి ఈచిత్రాన్ని నిర్మించింది. చాలా కాలం తర్వాత బ్లాక్‌అండ్ వైట్‌లో రూపొందిన ఈచిత్రం ట్రైలర్ కొత్త అనుభూతినిచ్చింది.. కేరళలో మాయ, తంత్రంతో నిండిన యుగంలో కథ నడుస్తుంది.. ఈచిత్రం ఫిబ్రవరి 15న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. అన్ని భాషల్లో ఒకేసారి విడుదల చేయాలని భావించారు. అయితే మాతృక భాషలోనే మొదట రిలీజ్ చేయాలని మేకర్స్ తాజాగా నిర్ణయించారు.. త్వరలోనే తెలుగు, తమిళ, కన్నడ, హిందీ భాషల్లో విడుదల చేయనున్నారు.



# చదువుల తల్లి పుట్టినరోజు వసంత పంచమి





భారతం నుంచి భాగవతం వరకు కావ్యాలన్నీ ఆ అమ్మవారిని సుత్తించాకే రచన ఆరంభించారు. నన్నయ్య నుంచి పోతన వరకు ఆ అమ్మను కీర్తించాకే కవిత్వం సాగించారు. మాటలకందని మహిమాన్విత మూర్తి సరస్వతీదేవి. ఆ పరాశక్తి వాగ్దేవిగా ఆవిర్భవించిన మాఘశుద్ధ పంచమి చదువులతల్లి జయంతి, వసంత పంచమి. బ్రహ్మదేవునికి సృష్టి రచనకు అవసరమైన సృజనాత్మక శక్తిని ఆ అమ్మే ప్రసాదించిందని పురాణాలు చెబుతున్నాయి. వేదాలకు సైతం సరస్వతీదేవినే తల్లిగా భావిస్తారు. 'వేదమాత' అన్న పిలుపే అందుకు ఆధారం. ప్రతిభ, ప్రజ్ఞ, ధారణ,వాక్ సంపద ఆ శారదాదేవి వల్లే కలుగుతాయని శాస్త్ర వచనం. ఆమె ప్రణవ స్వరూపిణి. ఆధ్యాత్మిక, లౌకిక విద్యలకు కూడా ఆ దేవి అధిష్టాన దేవత, సంగీత సాహిత్యాలూ ఆ తల్లి ప్రసాదితాలే. అలాగే లలితాదేవి స్వరూపమైన ఆ సరస్వతి కరుణతోనే లలిత కళల్లో రాణించగలరు. జ్ఞానశక్తికి ప్రతిరూపమైన సరస్వతి మన కనుబొమ్మల మధ్య ఉంటుంది. నీటి ప్రవాహాన్ని 'సరస్' అంటారు. ప్రవహించే గుణం కలిగిన సరస్వతి తనను ఆరాధించే భక్తుల్లో జ్ఞానాన్ని ప్రవహింపచేస్తుందని ప్రగాఢ విశ్వాసం.

**ఆ తల్లి జ్ఞానకాంతి ప్రసరిస్తే...**
'సరః' అంటే కాంతి అని కూడా అర్థం సరస్వతీదేవిది జ్ఞానకాంతి. ఆ కాంతి ప్రసరిస్తే జన్మజన్మల అజ్ఞానం అతరిస్తుంది. మహాకవి కాళిదాసు అందుకు నిదర్శనం. తెల్లని పద్మంలో ఆసీనురాలై ఉండే వాగ్దేవి వీణ, పుస్తకం, జపమాల, అభయముద్రలను ధరించి ఉంటుంది. ఆమె అసురులను సంహరించే దేవి కాదు. అజ్ఞాన సంహారిణి. ఆ సంహరణ ఆయుధాలతో కాదు జ్ఞానకాంతితోనే సాధ్యమవుతుంది. అందుకే ఆ దేవి ఆయుధాలు ధరించదు.జ్ఞానకాంతి ఉంటే. ఏ ఆయుధాలూ అవసరం లేదని సరస్వతీదేవి స్పష్టం చేస్తుంది. స్వచ్ఛతే సరస్వతీ తత్త్వం శుద్ధ,సత్త్వ స్వభావులకు, సరళ హృదయులకు మాత్రమే జ్ఞానం ప్రాప్తిస్తుదని ఆ తల్లి ధవళవర్ణ ప్రకాశం ప్రబోధిస్తుంది. శంకరాచార్యులు, పోతన అలాంటి నిర్మలాత్ములు కనుకనే ఆ దేవి తన కరుణాకటాక్షాలను వారిపై కురిపించింది. వేదాల విభజన, పురాణాల క్రమబద్ధీకరణ అనే మహత్కార్యాలను ఆరంభించే ముందు..వ్యాసుడు వాల్మీకిమహర్షి వద్దకు వెళ్లాడు. ఆయన ద్వారా సరస్వతీ మంత్రాన్ని పొంది, గోదావరి తీరంలో ఆ తల్లిని ఉపాసించాడు. ఆ పుణ్యక్షేత్రమే వ్యాసపురి. అదే జ్ఞానసరస్వతిగా అమ్మవారు కలువైన బాసర క్షేత్రంగా ప్రసిద్ధమైంది.

**అమ్మ వాహనం ఏం చెబుతుందంటే....**
సరస్వతీదేవి వాహనం హంస. నీరు కలిసిన పాలలో.. నీటిని విడిచి, పాలను మాత్రమే స్వీకరిస్తుంది హంస. మనం కూడా నిత్యానిత్య విచక్షణలో మెలగాలని,పాలలాంటి పారమార్థిక జ్ఞానాన్ని గ్రహించి, నీళ్లలాంటి లౌకిక విషయాలను విడనాడమని హంస ధర్మం సూచిస్తోంది. విద్యాధిదేవత సరస్వతీ దేవిని తెల్లని పూలతో పూజించటం అనవాయితీ వ్యాస విరచిత మహాభాంతాన్ని నన్నయ్య, శ్రీపంచమి రోజే తెలుగులో అనువదించటానికి శ్రీకారం చుట్టినట్లు చరిత్ర చెబుతోంది. సదా విద్యాబుద్ధులను సమృద్ధిగా ప్రసాదించాలని వసంత పంచమి శుభదినాన ఆ జ్ఞానసరస్వతిని ప్రార్థిద్దాం ! □

**చెలి చిట్కా**
మిరప కాయలను పొడికొట్టేటప్పుడు అందులో కొన్ని చుక్కలనూనె వేస్తే కారం ఎర్రనిరంగు వస్తుంది. □

# ప్రేమే మాకు మూలధనం

**ప్రేమలోని మాధుర్యం ప్రేమించే మనసులకే తెలుస్తుంది. అంటూ ప్రపంచ వ్యాప్తంగా ప్రేమికులు ఎంతో ఆంనదంతో ఉత్సాహంతో జరుపుకునే పండుగ ప్రేమకుల దినోత్సవం. ఇది ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 14వ తేదీన జరుపుకుంటారు.**




రోమ్ నివాసి వాలైంటైన్ జ్ఞాపక చిహ్నంగా జరుపుకునే ప్రేమకుల దినోత్సవం వెనుక ఎంతో ఉత్కంఘ భరిత కథ ఒకటి దాగి వందని ప్రపంచ ప్రేమికులందరూ విశ్వసిస్తారు. క్రీసు పూర్వం 270లో రోమ్‌ని పరిపాలించే క్లాడియస్ కూతురు వాలెంటైన్ అనే వ్యక్తి పట్ల ఆకర్షితురాలవుతుంది. వాలెంటైన్ చెప్పే ప్రేమ ఉపన్యాసనాలు యువతలో ఎంతో పేరు. ప్రఖ్యాతుల పట్ల ఈర్ష్యద్వేషాలతో క్లాడియస్ యువతను చెడుదోవ పట్టిస్తున్నాడని నేరం మోపి వాలైంటైన్‌ను ఫిబ్రవరి 14న ఉరితీయడం జరిగింది. ఈ ఘటన రోమ్ చరిత్రలో ఒక అధ్యాయంగా లిఖించబడింది. ఈ సంఘటన జరిగిన 20 సంవత్సరాల తర్వాత అప్పటి పోప్ 'గెలాసియన్నో' వాలంటైన్ మరణించిన రోజుగా ప్రకటించటం జరిగింది. అప్పటి నుండి అమెరికా, కెనడా మెక్సికో యుకె. ఆస్ట్రేలియా, ఇటలీ, డెన్మార్క్, జపాన్ లాంటి దేశాలలో అత్యంత ఉత్సాహగా ఈ పండుగను జరుపుకోవటం అనవాయితీగా మారింది. పాశ్చాత్య దేశాల ప్రభావంగా భావించే భారత దేశం లాంటి కొన్ని దేశాలలో ఈ పండుగను వ్యతిరేకిస్తున్నారు. వివిధ దేశాల్లో ఈ పండుగను జరుపుకునే విధానం విభిన్నంగానూ, విచిత్రంగా గోచరిస్తుంది. జర్మనీలో వాలెంటైన్స్ డే రోజున పంది బొమ్మ ఉన్న గ్రీటింగ్‌కార్డు ఇచ్చి పుచ్చుకోవడం శుభంగా భావిస్తారు. అంతేకాక పంది బొమ్మలకు, కేసులకు ఆ రోజు మంచి డిమాండ్ ఉంటుంది. అర్జెంటైనా దేశంలో విభిన్నంగా జూలై 13 నుండి 20 వరకు వాలెంటైన్ వీక్ జరుపుతారు. కొరియాలో దీనిని వైట్ డేగా పిలుస్తారు. వాలెంటైన్ డే వీక్‌లో మొదటి రోజున అంటే. ఫిబ్రవరి 7 రోజ్‌డే 9న ప్రోజ్‌డే 9న చాక్లెట్ డై 10న టెడ్డీ డే 11న ప్రామిస్‌డే 12న హగ్‌డే 13న కిస్‌డే, 14న వాలెంటైన్స్ డేగా జరుపుతారు.



ప్రేమికుల రోజును వ్యతిరేకించే వాళ్లలో దక్షిణ భారతదేశం కంటే ఉత్తర భారతదేశంలో ఎక్కువ అని సర్వేల వల్ల తెలింది. ఉత్తరప్రదేశ్‌లో ఫిబ్రవరి 14న మాతృపితృ పూజ నిర్వహించడం జరుగుతుంది. అలాగే మహారాష్ట్రలో, ఈ రోజు భగత్‌సింగ్‌ను ఉరితీసిన రోజు కాబట్టి 'బ్లాక్ డే'గా జరుపుకుంటారు. ఈ రోజున భారతదేశంలో భజరంగ్ దళ్ కార్యకర్తలు ప్రేమికులు ఎవరైనా రోడ్ల మీద పార్కులలోను కనిపిస్తే వారికి అక్కడికక్కడే పెళ్ళి జరిపించేయడం అనేక వివాదాలకు కారణమవుతుంది. అంతేకాక ప్రేమికుల రోజున ధరించే డ్రస్ కూడా ఆయా రంగులనుబట్టి సందేశాన్ని ఇచ్చేలా ప్రేమికులు ఏర్పాటు చేసుకున్నారు. పింక్ -ప్రపోజ్, బ్లూ-వెల్‌కమ్ అప్లికేషన్స్, ఆరంజ్-ఆల్రెడీ ఇన్‌లవ్, బ్లాక్-నాట్ ఇంట్రస్ట్, ఎల్లో-లవ్ ఫెయిల్, గ్రీన్-ప్రేమ అంగీకారం, వైట్-డబుల్ సైడ్.

గుండెల నిండా దాచుకున్న ప్రేమను అవధుల లేని, అడ్డంకులు రాకూడదని ప్రేమను మనస్సును ఉక్కిరి బిక్కిరి చేస్తే ప్రేమ భావాలను కులమత జాతి, మత బేధాలులేని విధంగా ఆనందంతో వ్యక్తపరిచే అద్భుతమైన రోజు ప్రేమికులరోజని చెప్పవచ్చు. సృష్టిలో ప్రేమించబడని స్త్రీ కాని, పురుషుడు కాని ఉండరనటంలో ఏ మాత్రం అతిశయోక్తి కాదు. అనిర్వచనీయమైన అనుభూతిని, మధుర జ్ఞాపకాన్ని జీవితాంతం మనస్సు పుటల్లో లిఖించుకునే ప్రణయ సంజీవిని ప్రేమికులరోజు.

**- రేపాక రఘునందన్**

# నులివెచ్చని బహుమతి

ప్రేమికులూ, దంపతులూ తమ ప్రేమనీ ఆప్యాయతనీ తెలపడానికి ఇచ్చిపుచ్చుకునే నులివెచ్చని బహుమతి. ఇంతకీ టెడ్డీని ఎందుకిస్తారో మీకు తెలుసా.. మనసైనవాళ్లు దూరంగా ఉన్నప్పుడు సుత్తిమెత్తని టెడ్డీని హత్తుకోగానే దగ్గరగా ఉన్న ఫీలింగ్ కలుగుతుంది. అందుకే ప్రేమ వ్యక్తీకరణకు టెడ్డీ అందమైన కానుక. అయితే గులాబీల్లానే టెడ్డీ రంగులకీ బోలెడు అర్థాలు. ఎరుపు ప్రేమ గాఢతనీ, గులాఈ అంగీకారాన్నీ తెలియజేస్తే, నారిజం రంగు టెడ్డీ ఆనందానీనన త్వరలో ప్రపోజ్ చేయనున్నారనీ సూచిస్తుందట. ఆకుపచ్చ టెడ్డీ ఇస్తే మాత్రం మీ కోసం ఎంతకాలమైనా వేచి ఉంటానని అర్థం. నీలి రంగు టెడ్డీ ఇచ్చారంటే మిమ్మల్ని పిచ్చపిచ్చగా ప్రేమించేస్తున్నారనీ మీరు దొరకడమే అదృష్టంగా భావిస్తున్నారనీ అర్థం చేసుకోవాలి. వైట్ టెడ్డీ ఇస్తే మాత్రం వేరొకరితో కమిట్ అయినట్టే. ఇక, బ్రౌన్ కలర్.. మీరు అవతలి వాళ్ల మనసును బాధపెట్టారనే దానికి సంకేతం కాబట్టి మీరు అందుకునే లేదా ఇచ్చే టెడ్డీ రంగుల్లోని అంతర్థాన్నీ తెలుసుకుని మరీ ఇవ్వండి.



# మనసుకు హాయి..

వేయి మాటలు చెప్పలేని భారాన్ని ఒక్క కౌగిలింత చెప్పగలుగుతుందంటారు. ప్రేమ, బాధ, ఓదార్పు, సంతోషం లాంటి మనసులోని భావాలను వ్యక్తపర్చడానికి ఇంతకన్నా శక్తిమంతమైనది ఏముంది? అందుకే ఈ నులివెచ్చని కౌగిలింత పాముఖ్యతను వాలెంటైన్స్ డే సందర్భంగా తెలుసుకుదాం..

◆ మాటలెన్ని చెప్పినా.. మనసైన వారిని హత్తుకుంటే కలిగే మధురానుభూతే వేరు. ఎంత బాధ అయినా సరే దూదిపింజలా ఎగిరిపోతుంది. ఈ ఉరుకుల పరుగుల జీవితంలో భార్యాభర్తలు ఒకరికొకరు మనసు విప్పి మాట్లాడుకునే సమయమే తగ్గింది. దీంతో ఇద్దరి మధ్య అభద్రత చేరి మరింత దూరాన్ని పెంచేస్తుంది. దాన్ని దూరం చేయాలంటే ముందు భాగస్వామికి ఓ గట్టి హగ్ ఇచ్చి చూడండి.

◆ కోపాలు, అలకలూ, అపార్థాలూ దాంపత్యంలో సహజమే. తప్పు ఎవరిదైనా సరే వాదనలు ఆపి, ఒక్క క్షణం నిండు హృదయంతో మీ భాగస్వామిని హత్తుకోండి. ప్రేమగా మాట్లాడండి. వారి మనసు స్థిమితపడుతుంది. దాంపత్య బంధం దృఢపడటానికి ఇదో తిరుగులేని ప్రేమాయుధం.



◆ ఓ సినిమాలో హీరో జంతర్ మంతర్ చూమంత్ర కాళీ.. అందర్ ధరడ్ దెబ్బకు ఖాళీ అంటూ తన కౌగిలింతల చికిత్సతో ఎదుటివారిలో ఒత్తిడిని, ఆందోళనను తగ్గిస్తాడు. నిజంగానే ఈ కౌగిలింత దివ్య ఔషధమే. స్నేహితులు, బంధువులూ చివరికి మనం పెంచుకునే కుక్కపిల్లకైనా సరే కృతజ్ఞతలు చెప్పాలన్నా, అభినందించాలన్నా ఓ చిన్న కౌగిలింత చాలు. మరి దూరంగా ఉన్న మన ప్రియమైన వారికో అంటారా? వర్చువల్ కౌగిలింతలనైనా పంపండి. సంతోషపడిపోతారు. □

# ఇంట్లోనే పాప్‌కార్న్ !



సినిమాకి వెళ్లాలంటే ఇంటర్వెల్లో పాప్‌కార్న్ ఉండాల్సిందే లేదంటే.. ఏదో వెలితిగా, చక్కగా ఉంటుంది. ఈ పేలాలు థియేటరుకే పరిమితం కాదు. ఇంట్లోనూ ఇష్టంగా తినేస్తాం. అంత ఇష్టమైన పాప్‌కార్న్ బయట కొనుక్కుంటే. ప్యాకెట్ తెరిచాక వెంటనే తినేయాలి. లేదంటే క్రిస్పీనెస్ ఉండదు. సాగినట్లవుతాయి. అంతకంటే ముఖ్యంగా.. అవి నిలవుండేందుకు రసాయనాలు ఉపయోగిస్తారు. అలాంటి ఇబ్బందులు లేకుండా ఇంట్లోనే చేసుకుంటే బాగుంటుంది కదూ! ఎలాగంటారా.. ఎండు మొక్కజొన్న గింజలు కొన్నిటిని ఒక పాత్రలోకి తీసుకుని.. అందులో ఆలివ్ నూనె లేదా వెన్న, కొంచెం ఉప్పు వేసి కలియ తిప్పాలి. వీటిని అవెన్‌కు అనుకూలమైన పేపర్ బ్యాగ్‌లో వేసి, చివర్లో మూసేయాలి. ఇప్పుడు అవెన్‌లో పెట్టి, నిమిషం పాటు ఉంచితే సరి. ఘుమఘుమలాడే వేడి వేడి పాప్‌కార్న్ సిద్ధం. ఇక తిని ఆనందించడమే తరువాయి. □

# చర్మానికి, జుట్టుకు గుడ్డు పెంకులు..

**గుడ్డు.. ఆరోగ్యానికి ఎంతో మంచిదననన విషయం తెలిసిందే. అయితే గుడ్డు పెంకుల వల్ల కూడా ఎన్నో ప్రయోజనాలుంటాయి.** ప్రత్యేకించి జుట్టు ఎదుగుదలకు, చర్మం బిగుతుగా ఉండడానికి సైతం ఇవి ఉపయోగిస్తాయంటున్నారు నిపుణులు.



బిగుతైన చర్మానికి... కారణమేదైనా చర్మం సాగిపోవడం వల్ల ముడతలు పడడం, గీతల్లా ఏర్పడడం సహజం. ఇవే మనల్ని వయసు పైబడిన వారిలా కనిపించేలా చేస్తాయి. మరి, ఈ సమసయల్ని దూరం చేసుకొన్ని బిగుతుగా మార్చుకోవలంటే గుడ్డు పెంకులతో ఈ ఫేస్‌ప్యాక్ ప్రయత్నించినచంటున్నారు నిపుణులు.



గుడ్డు పెంకుల పొడి, ఒక గుడ్డులోని తెల్లసొన, టేబుల్‌స్పూన్ తేనె, టేబుల్ స్పూన్ పాలు, కొద్దిగా గులాబీ నీరు. వీటన్నింటినీ ఒక బౌల్‌లోకి తీసుకొని బీటర్ సహాయంతో బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమంలో కాటన్ బాల్‌ను ముంచి కింది నుంచి పైకి, బయటి నుంచి లోపలి వైపుకి అప్లై చేసుకోవాలి. అరగంటయ్యాక చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా తరచూ చేస్తుంటే చక్కటి ఫలితం ఉంటుంది.

**ఒత్తైన జుట్టుకు...** జుట్టును ఒత్తుగా పెరిగేలా చేయడంలోనూ గుడ్డు పెంకులు సహకరిస్తాయంటున్నారు నిపుణులు. ఇందుకోసం కొన్ని గుడ్డు పెంకుల పొడిని ఒక బౌల్‌లోకి తీసుకోవాలి. ఇందులో సరిపడా పెరుగు వేసి పేస్ట్‌లా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని కుదుళ్ల, జుట్టుకు పట్టించి

# వెజ్ స్టార్టర్ రుచిగా ..

**పార్టీలకు వెళ్లినప్పుడు పిల్లలు వెజ్ లాలిపాప్ ఇష్టంగా తింటారు. అలాంటిది హోటల్ తరహాలో రుచిగా చేయడం ఎలాగో చెప్పండి.**

◆ వెజ్ స్టార్టర్ చేయాలనుకునేవారికి.. మిక్స్‌డ్ వెజ్ లాలిపాప్ బెస్ట్ రెసిపీ. అది మరింత రుచిగా రావాలంటే బ్రెడ్ పొడి ఉపయోగించాలి. ఇది మీకు రెడీమేడ్‌గా దొరుకుతుంది. అది వద్దనుకుంటే. మిల్క్ బ్రెడ్‌ని ఎండబెట్టి లేదా పెనం మీద కాల్చి అంచులు తీసేసి. గ్రైండ్ చేసి వాడుకోండి.


◆క్యాబేజీ, క్యారట్, బీన్స్ ముక్కలను రెండు మూడు నిమిషాలు వేయించి, తర్వాత ఉడికించాలి. చల్లారిన వెజిటబుల్ మిక్స్‌ని చిన్న చినన బాల్స్‌గా చేసి అరగంట ఫ్రిజ్‌లో ఉంచండి. వాటిని మైదాపిండిలో ముంచి, బ్రెడ్ పొడిలో మూడు నాలుగుసార్లు కోట్ చేయండి. తర్వాత ఐస్ పుల్లను గుచ్చి.. నెమ్మదిగా ఆ పుల్లకి అంటుకునేలా బాల్‌ని జాగ్రత్తగా వత్తుకోవాలి.

◆ లాలిపాప్స్‌ను బ్రెడ్ పొడిలో రోల్ చేసిన తర్వాత.. ఓ గంటసేపు ఫ్రిజ్‌లో ఉంచాలి. అప్పుడవి గట్టి పడతాయ్. వాటిని నూనెలో వేయిస్తే పగలవు.

◆ లాలిపాప్స్‌ను బ్రెడ్ పొడిలో రోల్ చేసిన తర్వాత.. ఓ గంటసేపు ఫ్రిజ్‌లో ఉంచాలి. అప్పుడవి గట్టి పడతాయ్. వాటిని నూనెలోవేయిస్తే పగలవు.

◆. కాగిన నూనెలో వేసి రెండు నిమిషాలు కదపకుండా వదిలేయండి. తర్వాత నిదానంగా గరిటెతో కలియ తిప్పుతూ వేయించండి. ఈ లాలిపాప్స్ వేడిగా తింటే మరింత బాగుంటాయి. టొమాటో సాస్, పుదీనా చట్నీ.. ఇలా దేనితో అయినా రుచిగా ఉంటాయి.

◆ లాలిపాప్స్‌ను జిప్ లాక్ కవర్లో ఉంచి, డీప్ ఫ్రిజ్‌లో పెడితే నెల రోజులు నిలవుంటాయి. □



# కాలేజీ కాదుగా ఆఫీసు..

**కాలేజీ దాటి కొలువులో అడుగు పెట్టడం ఎప్పుడూ ప్రత్యేకమే! కానీ ఆఫీసులోనేమో సీరియస్ వాతావరణం. దానికి తగ్గట్టుగా సిద్ధమవ్వాలిగా మరి. ముందు దృష్టి పెట్టాల్సింది దుస్తులపైనే! కాబట్టి..**

❖ పూర్తిగా ప్రొఫెషనల్ సూట్‌లనే వేయాలన్న నిబంధన చాలావరకూ ఉండదు. కాబట్టి, వాటిని కొనాలన్నా కంగారొద్దు. సంప్రదాయ దుస్తుల్లోనూ హుందాగా కనిపించొచ్చు. చీర, చుడీదార్‌లూ చక్కగా నప్పుతాయి. అయితే పెద్ద పూలు, మెరుపులూ వంటివి లేకుండా చూసుకోవాలి.

❖. జీన్స్.. చాలామంది అమ్మాయిల ఎంపిక ఇదే. కానీ కొన్ని ఆఫీసుల్లో వీటిని అంగీకరించరు. ఆ నిబంధనేమైనా ఉందేమో కనుక్కోండి. లేకపోతే హాయిగా వేసుకోవచ్చు. అయితే టీషర్టులు, ఫ్యాన్సీ టాపులకు దూరంగా ఉండాలి. తెల్లని షర్టు, బ్లేజర్ మీటింగ్‌లకు ఉత్తమ ఎంపిక, మిగతా రోజుల్లో నరతీ ఫోర్త్, లాంగ్ టాప్‌లతో జత చేస్తే స్టైలిష్ లుక్కొ వస్తుంది.

❖ కుర్తీలే మీ ఎంపికైతే.. పలాజో మీద పొట్టి టాప్ లేదా షర్టు వేసుకోవచ్చు. లేదంటారా.. కుర్తీ ఏదైనా యాంకిల్ లెంత్ లెగ్గింగ్‌లను ప్రయత్నించండి. సిగరెట్ ప్యాంట్‌లైనా సరే. అంబ్రెల్లా, ఫ్రాక్ మోడల్ కుర్తీలకీ ఈ ప్యాంట్లను జోడిసేనత సరి. ఇవైనా సన్న తీగలు, చిన్న డిజైన్లు, గీతలు లాంటివి ఉన్నవాటినే ఎంచుకుంటే మీటింగ్‌లకీ కంగారు పడనక్కర్లేదు.



❖ కాటన్ ప్యాంట్లూ, పొడవైన స్కర్టులకు కాస్త పొడవైన టాప్‌లు, చిన్న స్కార్ఫ్ జత చేసి చూడండి. హుందాతనానికి స్టైల్ జోడించినట్లు ఉంటాయి. ఎంపిక ఏదైనా.. చూడగానే ఆహ్లాదంగా అనిపించాలి. అంతేకానీ పార్టీకి వెళుతున్నట్లో, అందరి చూపూ ఆకర్షిస్తున్నట్లుగానో ఉండొద్దు. మరీ వదులు, మరీ బిగుతుగా కాకుండానూ చూసుకోండి. ఎక్కువగా లేత రంగులకే ప్రాధాన్యమివ్వండి. మరీ ఎక్కువ నగలూ నప్పవు. ఈ జాగ్రత్తలు పాటిస్తూ.. నిర్ణయించుకోండి మరి. □

# వివాహాన్ని నిరాడంబరంగా..

ఖర్చులో నాది సగం.. మూర్తిది సగం ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి, సుధామూర్తి వివాహానికైన ఖర్చెంతో తెలుసా? రూ.800 మాత్రమే. ఈ విషయాన్ని సుధామూర్తి తెలిపారు.



వివాహాన్ని నిరాడంబరంగా చేసుకోవలనుకున్నాం. ఇద్దరం కలిసి రూ.800 మాత్రమే ఖర్చు పెట్టాం. అందులో నా వాటా సగం.. మూర్తిది సగం. మా నాన్న చాలా అసంతృప్తికి లోనయ్యారు. ఆయన నా పెళ్లి భారీగా చేయాలనుకున్నారు. వివాహానికి మా వైపు నుంచి ఏడుగురే హాజరయ్యారు. మూర్తివైపు ఆయన కుటుంబ సభ్యులు మాత్రమే. రూ.300 ఇస్తా. మంగళసూత్రం అని చెప్పాను. అది కూడా దారంతో కూర్చినదే. మా వివాహం అరగంటలోనే పూర్తయింది. ఆ రోజుల్లో మూర్తి దగ్గర డబ్బులు ఉండేవి కావు. ఖర్చు ఎక్కువగా నేనే పెట్టేదాన్ని అని సుధామూర్తి చెప్పారు.

**నా పాస్‌వర్డ్‌లు తెలియవు...** పెళ్లి చేసుకు న్నంత మాత్రాన ఒకరి గురించి ఒకరికి అంతా తెలియానుకోవడం సరికాదు. కాస్త గోప్యత ఉండాలి. మూర్తి మాత్రం నా ఉత్తరాలు చదివేవాడు కాదు. నా ఆన్‌లైన్ పాస్‌వర్డ్‌లు కూడా ఆయనకు తెలియవు. ఎప్పుడూ అడిగేవారు కూడా కాదు అని సుధ తెలిపారు.

**తప్పు చేశా...** తన భార్యను ఇన్ఫోసిస్ సంస్థకు దూరంగా పెట్టి తాను పెద్ద తప్పు చేశానని మూర్తి తెలిపారు. నిజానికి నా కంటే సంస్థలోని అరుగురి వ్యవస్థాపకుల కంటే సుధే ఎక్కువ అర్హురాలు. అయినా నా భావాల కారణంగా ఆమెను సంస్థలోకి తీసుకోలేదు. అప్పట్లో నేను మంచి కార్పొరేట్ పరిపాలన అంటే కుటుంబ జోక్యం లేకపోవడం అనుకొనేవాడిని ఆ రోజుల్లో వారసులు వచ్చి సంస్థ నిబంధనలు ఉల్లంఘించేవారు. కానీ కొన్నేళ్ల క్రితం ఈ విషయంపై కొందరు ప్రొఫెసర్లతో చర్చించాను. వారు నా నిర్ణయం తప్పని చెప్పారు. భార్యనైనా, కుమారిడినైనా.. కుమార్తెనైనా..ప్రతిభ ఆధారంగానే చూడాలని చెప్పారు. ఈ విషయంలో తప్పు చేశా. అప్పటి పరిస్థితుల్లో నా ఆలోచనా విధానం అలా ఉండేది. అని మూర్తి చెప్పుతారు. సుధామూర్తిని కలవడం కోసం టికెట్ లేకుండా రైలులో 11 గంటలు ప్రయాణించిన సంఘటనను నారాయణమూర్తి గుర్తు చేసుకున్నారు. ఆ రోజులు వేరు. నేను ప్రేమలో ఉన్నాను. శరీరంలో హార్మోన్లు ఉరకలెత్తేవి. ఆలోచించే వయసు కాదది అని నవ్వుతూ చెబుతారు మూర్తిగారు. □

# రోహన్ బోపన్నకు రూ.50 లక్షల క్యాష్‌ప్రైజ్!

**బెంగళూరు:** ఆస్ట్రేలియన్ ఓపెన్ డబుల్ టైటిల్ గెలిచిన రోహన్ బోప్పన్నకు కర్ణాటక సీఎం సిద్ధరామయ్య భారీ నగదు నజరానాప్రకటించారు. రూ.50 లక్షలరూపాయల నగదు బహుమతి ఇవ్వనున్నట్లు చెప్పారు. ఆసీస్ ఓపెన్ టైటిల్ గెలిచిన ఆతనికి సిద్ధరామయ్య శుభాకాంక్షలు తెలిపారు. బోపన్ననను తన కుటుంబసభ్యుల మధ్యే తస్కరించారు. ఐటిశాఖమంత్రి ప్రియాంకఖర్గే, మంత్రి శివరాజ్ తంగధై కూడా ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. మెన్స డబుల్స్ కేటగిరీలో గ్రాండ్‌స్లామ్ టైటిల్ గెలిచిన మూడో ఇండియన్‌గా బోపన్న నిలిచాడు. గతంలో భారత టెన్నిస్ ఆటగాళ్లలో లియాండర్‌పేస్, మహేష్‌భూపతిలు మాత్రమే మెన్స్‌డబుల్స్‌లో టైటిల్స్ గెలిచారు. ఇకమహిళల కేటగిరీలో సానియా మార్జీ డబుల్స్ టైటిల్ గెలిచిన సంగతి తెలిసిందే. బెఓపన్న తన కెరీర్‌లో రెండుగ్రాండ్‌స్లామ్‌టైటిల్‌లనుకైవసంచేసుకున్నాడు. ఫ్రెంచ్ ఓపెన్‌కూడా గెలిచాడు.



# విండీస్ షెమార్‌కు ఐసిసి ప్రతిష్టాత్మక అవార్డు

**పెర్త్:** రెండున్నర దశాబ్దాల తర్వాత ఆస్ట్రేలియా గడ్డపైనే ఆదేశ జట్టును ఓడించడం వెనుక కీలక పాత్ర పోషించిన వెస్టిండీస్ యువ క్రికెటర్ షెమర్‌జోసెఫ్‌కు ఐసిసిప్రతిష్టాత్మక అవార్డు ఇచినచంది. గబ్బా వేదికగా గతనెలలో ఆసీస్‌తోజరిగిన టెస్టులో షెమర్ రెండో ఇన్నింగ్స్‌లో ఏడు వికెట్లు తీయడమే కాకుండా టెస్టుల్లో అంచనాలకు మించి రాణించాడు. గతనెలలోషెమార్‌జోసెఫ్‌ప్రదర్శనలకుగాను ఆతడు జనవరి నెలకు ఐసిసిప్లేయర్ ఆఫ్‌ది మంత్ అవార్డు గెలుచుకున్నాడు.

ఇంగ్లండ్‌స్టార్ బానయటర్ ఓలిపోప్, ఆసీస్ పేస్‌బౌలర్‌జోష్‌హేజిల్‌వుడ్‌లను వెనక్కినెట్టి జోసెఫ్ ఈ అవార్డు సొంతంచేసుకోవడం విశేషం. జనవరినెలలో సిడ్నీ వేదికగా జరిగిన తొలిటెస్టులో విండీస్ జట్టులోకి ఎంట్రీ ఇచ్చిన జోసెఫ్ టెస్టుల్లో తొలి వికెట్‌ప్రఖ్యాత బ్యాటర్ స్టీవ్‌స్మిత్‌ది సాధించాడు. తొలి ఇన్నింగ్స్‌లోనే ఐదు వికెట్లు తీయడమేకాక 51 పరుగులుచేసాడు. ఇక గబ్బాలో అయితే రెండో ఇన్నింగ్స్‌లో ఆతడు బ్యాటింగ్‌చేస్తుండగా మిచెల్‌స్టార్క్‌వేసిన బంతి ఆతడి కాలికి బలంగా తాకింది. గాయం వేధిస్తున్నా మరుసటిబౌలింగ్‌కు వచ్చిన షెమార్ ఆసీస్‌ను వణికించాడు. రెండో ఇన్నింగ్స్‌లో ఏకంగా ఏడు వికెట్లుపడేసి విండీస్‌కు సంచలన విజయం అందించాడు.






# గాంధీనగర్ లోక్‌సభ ప్రీమియర్‌లీగ్ షురూ!

**అహ్మదాబాద్:** గాంధీనగర్ లోక్‌సభప్రీమియర్‌లీగ్ ప్రారంభోత్సవ వేడుకల్లో కేంద్ర మంతి అమిత్‌షాతోకలిసి హార్థిక్ పాండ్యా పాల్గొన్నాడు. ప్రధానిమోడీ పిలుపుమేరకు దేశవ్యాప్తంగా పార్లమెంటేరియన్ స్పోర్ట్స్ కాంపిటీషన్ అనే కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇందులోభాగంగా గాంధీనగర్ లోక్‌సభప్రీమియర్‌లీగ్‌నుప్రారంభించారు. మొత్తం ఏడు అసెంబ్లీసెగ్మెంట్లకు చెందిన జట్లు ఈ టోర్నీలో పాల్గొంటాయి. గుజరాత్‌ప్రభుత్వం పర్యవేక్షణలో జరుగుతున్న ఈమెగా టోర్నీకి హార్థిక్ పాండ్యా బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్నాడు. ఈ క్రమంలోనే కేంద్రమంత్రి అమిత్‌షా, బిసిసిఐ కార్యదర్శి జైషాతో కలిసి టోర్నీనిప్రారంభించారు. వన్డే ప్రపంచకప్‌లో చీలమండ గాయంతో భారత జట్టుకు దూరం అయిన హార్థిక్ పాండ్యా మైదానంలోకి రీ ఎంట్రీ ఇచ్చేందుకు శ్రమిస్తున్నాడు. గుజరాత్ టైటాన్స్‌నుంచి క్యాష్‌ట్రేడింగ్ ద్వారా ముంబయి ఇండియన్స్‌లోకి వెళ్లిన హార్థిక్ పాండ్యాకు జట్టు సారథ్య బాధ్యతలుకూడా దక్కాయి. రోహిత్‌ను కాదని పాండ్యాకు కెప్టెన్సీ ఇవ్వడంపైట్రోలింగ్‌కూడా నడిచింది. ఈక్రమంలో దేశంలోనే పవర్‌ఫుల్‌మ్యాన్ అయిన అమిత్‌షాతోకనిపించడంతో నెటిజన్లు షాక్ అయి పాండ్యాకూడా భారతక్రికెట్‌లో పవర్‌ఫుల్ మ్యాన్ అయ్యాడని చెపుతున్నారు.

# పోరాడి మూడోమ్యాచ్ గెలిచిన విండీస్

## అయినా ఆసీస్‌దే మూడు టి20ల సిరీస్




**పెర్త్(ఆస్ట్రేలియా):** ఆసీస్ పర్యటనను విండీస్ ఘనవిజయంతో ముగించింది. గబ్బాటెస్టులో విజయం తర్వాత ఆజట్టుకు ఈ టూర్‌లో సెకండ్ విక్టరీ. మూడు మ్యాచ్‌ల టి20 సిరీస్‌లోభాగంగాపెర్త్‌వేదికగా ముగిసిన చివరిమ్యాచ్‌లో కరీబియన్ వీరులు విజయం సాధించారు. మొదట బ్యాటింగ్‌చేసి నిర్ణీత 20 ఓవర్లలో 220 పరుగుల భారీ స్కోరుచేసిన విండీస్ తర్వాత ఆసీస్‌ను కట్టడిచేసింది. లక్ష్యఛేదనలో ఆసీస్ 20 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి 183 పరుగులవద్దనే ఆగిపోయింది దీనితో విండీస్ 37 పరుగులతేడాతో ఈమ్యాచ్ గెలిచింది. ఈ మ్యాచ్ ఓడినా తొలి రెండుమ్యాచ్‌లు గెలిచిన ఆసీస్2-1 తేడాతో సీరీస్‌ను సొంతంచేసుకుంది. మొదట బానయటింగ్‌చేసిన విండీస్ టాపార్డర్ వైఫల్యంతో 8.4 ఓవర్లలో 79 పరుగులకే ఐదు వికెట్లు నష్టపోయింది. ఆక్రమంలో బ్యాటింగ్‌కు వచ్చిన షెర్ఫేన్ రూతర్‌ఫర్డ్ 40 బంతుల్లో ఐదు బౌండరీలు, ఐదు సిక్సల సాయంతో 67 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. ఇక విండీస్ విధ్వంసక వీరుడు ఆండ్రీ రసెల్, 29 బంతుల్లోనే నాలుగుఫోర్లు ఏడు భారీ సిక్సర్లసాయంతో 71 పరుగులుచేసాడు. రెసల్, రూథర్‌ఫర్డ్‌లు ఆరోవికెట్‌కు 139 పరుగులుజోడించారు. ఆ తర్వాతఛేదనలో ఆసీస్‌కూడా దంచికొట్టింది. ఓపెనర్లు మిచెల్‌మార్ష్ 17, డేవిడ్ వార్నర్ 81 పరుగులుచేసాడు. జట్టు స్కోరుబోర్డు పరుగులుతీసింది. మార్ష్‌త్వరగా ఔట్ అయినా వార్నర్ మాత్రంర ఎచ్చిపోయి ఆడాడు. రెండో వికెట్‌కు ఆరోన్ హార్డీ16 పరుగులతో కలిసి 46 పరుగులజోడించాడు. 25 బంతుల్లోనే అర్థసెంచరీపూర్తిచేసాడు. వేగంగా ఆడేక్రమంలో వార్నర్, రోస్టర్‌చేజ్ వేసిన 14వ ఓవర్‌లో తొలి బంతికి రెసల్‌కు క్యాచౌట్ అయ్యాడు. అదే ఓవర్‌లో జోష్ ఇంగ్లీస్‌కూడా నరకీజువీడాడు. గ్లెన్ మ్యాక్స్‌వెల్ ఈసారి 12పరుగులేచేసాడు. చివరిలో టిమ్ డేవిడ్ 41చేసి పోరాడినాత విండీస్ విజయాన్ని అడ్డుకోలేకపోయింది.

# బిసిసిఐ ఆదేశాలతో ఇషాన్ రీఎంట్రీ!

**న్యూఢిల్లీ:** మానసిక అలటతో క్రికెట్‌కు దూరం అయిన ఇషాన్‌కిషన్ తిరిగి బరిలోకి దిగుతున్నాడు. ముంబయిలో జరగనున్న డీవై పాటిల్ టోర్నమెంట్‌లో ఇషాన్ పాల్గొంటున్నట్లు సమాచారం. బిసిసిఐ ఆదేశాలతోనే ఆతడు రీఎంట్రీ ఇస్తున్నాడు. సెంట్రల్ కాంటాక్టు పొందిన ఆటగాళ్లకు బిసిసిఐ కీలక ఆదేశాలు జారీచేస్తూ దేశవాళీ టోర్నీలో ఆటగాళ్లంతా తప్పక పాల్గొనాలని ఆదేశించింది. ఫిట్‌నెస్ సమస్యలతో బాధపడుతూ ఎన్‌సిఎలో శిక్షణ పొందుతున్నవారికిమాత్రమేమినహాయింపునిచ్చింది. మిగిలిన వారంతాకూడా విధిగా ఆడాలనిసూచించింది. దీనివల్లనే ఇషాన్‌కిషన్ డివై పాటిల్ టోర్నీలో ఆడుతున్నట్లు సమాచారం. దక్షిణాఫ్రికా పర్యటనమధ్యలోనే ఇషాన్ జట్టుకు దూరం అయ్యాడు. ఆఫ్ఘనిస్తాన్ టి20 సిరీస్, ఇంగ్లండ్ టెస్టు సిరీస్‌కు కూడా కిషన్ ఎంపిక కాలేదు. టీమిండియా కోచ్ రాహుల్‌ద్రవిడ్ వివరణకూడా ఇచ్చాడు. మానసిక సమస్యల కారణంగా దూరం అయిన ఇషాన్ తిరిగి జట్టులోకి రావాలంటే పోటీ క్రికెట్ ఆడిరావాలనే సూచించాడు. దీనితో రంజీట్రోఫీలో జార్ఖండ్ తరపున కిషన్ బరిలోకి వస్తాడని భావించారు. కానీ ఇషాన్ ఆసక్తిచూపలేదు. ప్రస్తుతం కిషన్ బిసిసిఐ సెంట్రల్ కాంట్రాక్టులోగ్రేడ్‌సీలో ఉన్నాడు. ఏడాదికి కోటి వేతనం అందుకుంటున్నాడు. మరోవైపు ఇషాన్‌కిషన్ జట్టుకు దూరం కావడంతో ఇంగ్లండ్ టెస్టుసిరీస్‌కు కెఎస్‌భరత్, ధ్రువ్‌జురైల్‌చోటు సాధించారు. తుదిజట్టులో అవకాశాలు అందుకుంటున్న భరత్‌పరుగులపరంగా నిరాశపరుస్తున్నాడు.



# వృద్ధతరం క్రికెటర్ దత్తాజీరావ్‌గైక్వాడ్ కన్నుమూత

**బరోడా:** భారత్‌లోని అత్యంత వృద్ధతరం టెస్టుక్రికెటర్, మాజీ కెప్టెన్ దత్తాజీరావు గైక్వాడ్ వృద్ధాప్యసం బంధిత వ్యాధులతో మంగళవారంమరణించారు. గత 12రోజులుగా బరోడా ఆసుపత్రిలోని ఐసియులో ప్రాణాలతోపోరాడుతున్న ఆయన మంగళవారం తుదిశ్వాస విడిచారు. గైక్వాడ్ 1952నుంచి 1961 వరకూ టీమిండియా తరపున 11 టెస్టులు ఆడారు. 1959 ఇంగ్లండ్‌పర్యటనలో జట్టుకు నాయకత్వం వహాఇంచారు. లీడ్స్‌లో ఇంగ్లండ్‌తోజరిగిన మ్యాచ్‌లో అరంగేట్రంచేసిన ఆయన 19061లో చెన్నైలో పాకిస్థాన్‌పై చివరిమ్యాచ్ ఆడారు. 18.42 సగటుతో 350 పరుగులుచేసారు. రంజీల్లో దత్తాజీరావు బరోడా తరపున ప్రాతినిథ్యం వహించారు. 1947నుంచి 1961వరకూ ఆడారు. 36.40 సగటుతో 5788 పరుగులుచేసారు. వీటిలో 17 సెంచరీలున్నాయి. భారత దేశపు అత్యంత వృద్ధతరం క్రికెటర్‌గా దత్తాజీరావు గైక్వాడ్ నిలిచారు. ఆయనకుమారుడు అన్షుమన్ గైక్వాడ్‌కూడా టీమిండియా మాజీక్రికెటరే.





# బ్యాంకింగ్, ఫైనాన్స్, హెల్త్‌కేర్ సూచీల మద్దతు

## స్వల్ప లాభాలతోనే సరిపెట్టిన సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబై, ఫిబ్రవరి 13:** దేశీయ ఈక్విటీ సూచీలు స్వల్ప లాభాలతో ముగిసాయి. నిఫ్టీ 21,700 మార్కు ఎగువన ముగిసింది. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, హెల్త్‌కేర్ స్టాక్స్ కొంతమేర ముందుకు వెళితే మెటల్, మీడియా షేర్లు కొంత సవరణకు గుర య్యాయి. ఎస్అండ్‌పి బిఎస్ఇ సెన్సెక్స్ 482.70 పాయింట్లు పెరిగి 71,555.19 పాయింట్ల వద్ద స్థిరపడితే నిఫ్టీ 50 సూచి 127.20 పాయింట్లుపెరిగి 21,743.25 పాయింట్లవద్ద ట్రేడింగ్ నిలిపివేసింది. బిఎస్ఇ మిడ్‌క్యాప్ సూచీలు 0.61శాతం పెరిగితే స్మాల్‌క్యాప్ సూచి 0.18శాతం దిగువన ముగిసాయి. మార్కెట్లపరంగాచూస్తే బిఎస్ఇలో 1727 స్టాక్స్ పెరిగితే 2124 షేర్లు దిగజారాయి. 91కంపెనీల షేర్లు స్థిరంగా నిలిచాయి. ఎన్ఎస్ఇ ఇండియా విక్స్ సూచి 1.58శాతం దిగజారాయి. 15.81 పాయింట్ల వద్ద నిలిచింది. భారత రిటైల్‌ద్రవ్యోల్బణం 5.10శాతంగా జనవరిలో నిలిచింది. అలాగే అంతకుముందు నెలలోచూస్తే 5.69శాతంగా నిలిచింది. ఇక భారత్ ఫ్యాక్టరీ ఉత్పత్తిసూచి కూడా డిసెంబరులో 3.8 శాతం పెరిగింది. నవంబరు నెలకు ఐఐపి సూచి చూస్తే 2.4శాతంగాఉంది. అంతకు ముందు యేడాది క్రితం చూస్తే ఉత్పత్తిసూచి 5.1 శాతంగా నిలిచింది. ఎంటరో హెల్త్‌కేర్ 1,08,50,345 షేర్లకు ఐపిఒకు అనుమతి లభించింది. స్టాక్ ఎక్ఛేంజి గణాంకాలను చూస్తే 1.52 రెట్లుపెరిగాయి. శుక్రవారం ప్రారంభించిన బిడ్ మంగళవారంతో ముగిసింది. ఐపిఒ ప్రైస్ 1195నుంచి 1258గా నిర్ణయిస్తే ఓవర్ సబ్‌స్క్రైబ్ అయ్యాయి. విభార్‌స్టీల్ ట్యూబ్స్ కూడా 7,24,33,251 వాటాలకు ఐపిఒ బిడ్డింగ్ వేస్తే ఇష్యూ 20.16 రెట్లు ఎక్కువ కొనుగోళ్లు చేసారు. ఇష్యూ 141 నుంచి 151రూపాయలు మధ్యలో నడుస్తోంది. కంపెనీ ఐపిఒకు మంచి స్పందన లభిస్తోంది. నిఫ్టీమెటల్‌సూచి 2.07శాతం క్షీణించింది. 7737.85 వద్ద నిలిచింది. ఈ సూచి నాలుగుట్రేడింగ్‌లలో 6.51శాతంగా ఉంది. హిందాల్కో 12.53శాతం క్షీణిస్తే స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా 3.71శాతం, ఎపిఎల్ అపోలో ట్యూబ్స్ 1.27శాతం చొప్పున క్షీణించాయి. అలాగే నేషనల్ అల్యూమినియం కంపెనీ 1.05శాతం, జిందాల్ స్టీల్ అండ్ పవర్ 0.98శాతం, ఎన్ఎండిసి 0.98శాతం, జిందాల్ స్టెయిన్‌లెస్ 0.24శాతం హిందూస్థాన్ జింక్ 0.1శాతం చొప్పున క్షీణించాయి. నిర్వహణ వ్యయాలు అంచనాల కు మించి పెరిగాయన్న సమాచారంతో హిందాల్కో ఇండస్ట్రీస్ 12.53 శాతం దిగజారాయి. ఆదిత్యబిర్లా గ్రూప్ కంపెనీ నికరలాభాలు 71.14శాతం పెరిగి 2331కోట్లకు చేరాయి. అంతకుముందు యేడాది ఇదేకాలంలో 13.62 కోట్లుగా ఉన్న కంపెనీ లాభాలు మూడో త్రైమాసికంలో మంచి వృద్ధిని సాధించాయి. కంపెనీ అల్యూమినియమ్, కాపర్ బిజినెస్‌లలో భారీ వృద్ధి కారణంగానే లాభాలు పెరిగాయి. రాబడులు మాత్రం 0.64శాతం క్షీణించి 52.808 కోట్లకు చేరాయి. ఇక స్టీల్ అథారిటీ నికరలాభాలు కూడా 28.50శాతం క్షీణించి 331.40 కోట్లకు చేరాయి. ఇక ప్రపంచ మార్కెట్లపరంగా చూస్తే యూరోపియన్ స్టాక్స్ ఆసియా షేర్లకంటే దిగజారాయి. ఆసియా కంపెనీ షేర్లు మంగళవారం కొంత మేర పెరిగాయి. అమెరికా ద్రవ్యోల్బణ గణాంకాలే ఇందుకు కీలకంగా నిలిచాయి. ఫెడ్‌రిజర్వు రేట్ల వివరాలపై ఇన్వెస్టర్లు ఎక్కువ ఆసక్తి చూపించారు. అమెరికా స్టాక్ మార్కెట్లసూచీలు మిశ్రమంగా ముగిసాయి.



# తొలి భారత కంపెనీగా రిలయన్స్ రికార్డు

**ముంబై, ఫిబ్రవరి 13:** ముఖేష్ అంబానీ నేతృత్వంలోని ప్రముఖ వ్యాపార సంస్థ రిలయన్స్ ఇండస్ట్రీస్ మరో అరుదైన మైలురాయిని చేరుకుంది. మార్కెట్ విలువపరంగా తొలిసారి రూ.20 లక్షల కోట్లను అధిగమించింది. ఈ రికార్డును సొంతం చేసుకున్న తొలి దేశీయ కంపెనీగా రికార్డు సృష్టించింది. 2024 ప్రారంభం నుంచి ఇప్పటి వరకు కంపెనీ షేర్లు దాదాపు 14శాతం మేర రాణించడంతో ఈ ఘనత రిలయన్స్ సొంతమైంది. రిలయన్స్ ఇండస్ట్రీస్ షేరు సోమవారం రూ.2,904 వద్ద ముగిసింది. మంగళవారం నాటి ట్రేడింగ్‌లో 1.8 శాతం మేర లాభంతో రూ.2,953 వద్ద ట్రేడయింది. ఈ క్రమంలోనే కంపెనీ మార్కెట్ విలువ రూ.20 లక్షల కోట్లు దాటింది. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో 1.26శాతం లాభంతో రూ.2,941 వద్ద స్టాక్ ట్రేడవుతోంది. మార్కెట్ విలువపరంగా రూ.15 లక్షల కోట్లతో టిసిఎస్ రెండో స్థానంలో ఉంది. హెచ్‌డిఎఫ్‌సి రూ.10.5 లక్షల కోట్లు, ఐసిఐసిఐ బ్యాంకు రూ.7 లక్షల కోట్లు, ఇన్ఫోసిస్ రూ.7 లక్షల కోట్ల మార్కెట్ విలువతో అత్యధిక విలువ కంపెనీలుగా కొనసాగుతున్నాయి. చమురు నుంచి టెలికం రంగం వరకు రిలయన్స్ ఇండస్ట్రీస్ వివిధ వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తోంది. 2005లో ఈ కంపెనీ తొలిసారి రూ.లక్ష కోట్ల మైలురాయిని అందుకుంది. 2007 ఏప్రిల్‌లో రూ.2 లక్షల కోట్లు, అదే యేడాది సెప్టెంబర్‌లో రూ.3 లక్షల కోట్లు, 2017 జులై నాటికి రూ.5 లక్షల కోట్ల మార్కును అందుకుంది. 2019 నవంబర్‌లో తొలిసారి రూ.10 లక్షల కోట్ల విలువను చేరుకున్న రిలయన్స్, 2021 సెప్టెంబర్ నాటికి ఆ విలువ రూ.15 లక్షల కోట్లు దాటింది. కేవలం 600 రోజుల్లో రూ.5 లక్షల కోట్లు విలువ కూడదీసుకుని తాజాగా కొత్త మైలురాయిని చేరుకుంది. ఈ యేడాది జనవరి 29న కంపెనీ మార్కెట్ విలువ రూ.19 లక్షల కోట్లుగా ఉంది.





# జెఎస్‌డబ్ల్యూస్టీల్‌తో జపాన్ కంపెనీ టైఅప్

**ముంబై, ఫిబ్రవరి 13:** భారత్‌లో ప్రముఖ స్టీల్ తయారీ కంపెనీ జెఎస్‌డబ్ల్యూ, జపాన్‌కు చెందిన జెఎఫ్‌సి స్టీల్ కార్పొరేషన్‌తో కలిసి సంయుక్తంగా దేశంలో పెట్టుబడి పెట్టనుంది. ఈ రెండు కంపెనీలు 50:50 ప్రాతిపదికన జాయింట్ వెంచర్‌ను ఏర్పాటు చేసి, కర్ణాటకలో ప్లాంట్‌ను ఏర్పాటు చేయనున్నట్లు మంగళవారం స్టాక్ ఎక్ఛేంజ్ ఫైలింగ్‌లో పేర్కొన్నారు. ఈ పెట్టుబడి విలువ రూ.5,500కోట్లు. ఈ కొత్త ప్రాజెక్టు పేరు 'జెఎస్‌డబ్ల్యూ జెఎఫ్ఇ ఎలక్ట్రికల్ స్టీల్ ప్రైవేట్ లిమిటెడ్'. బళ్లారిలో ఇది ఏర్పాటవుతుంది. దీనిలో ఉత్పత్తి ఆర్థిక సంవత్సరం 2017 నాటికి ప్రారంభమయ్యే అవకాశం ఉంది. భారత్‌లో పెరుగుతున్న గ్రెయిన్ ఓరియెంటెడ్ ఎలక్ట్రికల్ స్టీల్ డిమాండ్‌ను తీర్చడానికి ఇది ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు. దీనిలో ప్రధానంగా డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్‌లు, పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, చిన్న ట్రాన్స్‌ఫార్మర్‌లు ఉంటాయి. జెఎస్‌డబ్ల్యూ స్టీల్ తన మూడవ త్రైమాసిక ఫలితాలను జనవరిలో విడుదల చేసింది. బలమైన దేశీయ డిమాండ్ కారణంగా నికర లాభం 2023-24 డిసెంబర్ త్రైమాసికంలో రూ.2,450 కోట్లకు చేరుకుంది. గత యేడాది ఇదే సమయంలో ఆర్జించిన రూ.474 కోట్ల నికర లాభంతో పోలిస్తే ఇది ఐదురెట్లుపెరిగింది. త్రైమాసిక ఆదాయం సంవత్సరానికి రూ.39,322కోట్ల నుంచి రూ.42,134 కోట్లకు పెరిగింది.

# వివిధ మోడళ్ల టాటా ఈవీల ధరలు తగ్గింపు..

**ముంబై, ఫిబ్రవరి 13:** టాటామోటార్స్ కంపెనీ నుంచి విడుదలవుతున్న వివిధ మోడళ్ల ధరలను తగ్గించింది. నెక్సాన్, టియాగో ఈవీల ధరలను సుమారు 1.2 లక్షల వరకూ తగ్గించినట్లు కంపెనీ ప్రకటించింది. బ్యాటరీల ధరలు తగ్గించడంతో ఆ తగ్గింపును కస్టమర్లకు అందిస్తున్నట్లు తెలిపింది. నెక్సాన్ ఈవీ 14.49 లక్షలుగా ఉంటే టియాగో ఈవీ 7.9 లక్షల నుంచి ప్రారంభం అవుతోంది. నెక్సాన్ ధరలు 1.2 లక్షలు, టియాగోకు 70వేలు ధరలు తగ్గించింది. ఇటీవలే విడుదల చేసిన పుంచ్ ఈవీ ధరలు మాత్రం యధాతథంగా ఉన్నాయి. కంపెనీ వినియోగించే బ్యాటరీ ధరలే ఎక్కువ ఉన్నాయి. ఇటీవలే వీటి ధరలు తగ్గించడంతో ఇతర కంపెనీలు కూడా టాటా దారిలోకి వస్తాయని అంచనా. భారత్‌లోని 70శాతం ఈవీ మార్కెట్‌లో బ్యాటరీలదే ఎక్కువ. కంపెనీ అంతకుముందు ఎంజి కోమెట్ ధరలను 90 వేల నుంచి 1.4 లక్షల వరకూ తగ్గించింది. ఎంజి కోమెట్ హ్యాచ్‌బ్యాక్ ఎలక్ట్రిక్ కారు ఇపుడు 6.99 లక్షల నుంచి ప్రారంభం అవుతుంది. మహీంద్రా ఎక్స్‌యువి నెక్సాన్‌కు పోటీగా ఉన్న ఎంఅండ్‌ఎం ధరలు కూడా తగ్గే అవకాశం ఉంది. ఈ మోడల్‌కు కొంతమేర ఫేస్‌లిఫ్ట్ ఇస్తోంది. టాటామోటార్స్ జనవరిలో నెక్సాన్ ఈవీ ధరలను 85 వేల రూపాయల వరకూ తగ్గించింది. దీనితో కస్టమర్లు ఎక్కువగా నెక్సాన్ ఈవీ కొనుగోలుకు ఆసక్తి చూపిస్తున్నట్లు టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ అధినేత వివేక్ శ్రీవత్స తెలిపారు. ఈ కేలండర్ సంవత్సరంలో ఈవీ సెగ్మెంట్ 90శాతం వరకూ పెరుగుతుందని, ప్యాసింజర్ వాహనాల రంగం 8శాతం వృద్ధిని సాధిస్తుంటే ఈవీ రంగంలో 90శాతం వృద్ధి కనిపిస్తున్నట్లు వెల్లడి అయింది. 2024 కేలండర్ సంవత్సరంలో ఈవీ విక్రయాలు 100శాతం వరకూ వార్షిక వృద్ధితో ఉంటాయని అంచనా వేసారు.




# వాణిజ్యం

# బిట్‌కాయిన్ @ 50వేల డాలర్లు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** ప్రముఖ క్రిప్టోకరెన్సీ బిట్ కాయిన్ విలువ రెండేళ్ల తర్వాత తొలిసారి 50వేల డాలర్ల మార్క్‌కు చేరింది. ఈ యేడాదిలో ఇప్పటి వరకు కాయిన్ విలువ 16.5 శాతానికిపైగా పుంజుకుంది. సోమవారం 50,334 డాలర్ల వద్ద గరిష్టానికి చేరింది. భారత కాలమానం ప్రకారం మంగళవారం కాయిన్ 49,936 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఇటీవల అమెరికాలో బిట్‌కాయిన్ స్పాట్ ఇటిఎఫ్‌లకు అక్కడి సెక్యూరిటీ ఎక్ఛేంజ్ అనుమతి ఇచ్చిన విషయం విదితమే. అప్పటి నుంచి ర్యాలీ ప్రారంభమైంది. ట్రేడింగ్‌కు అందుబాటులో ఉన్న బిట్‌కాయిన్ సరఫరాలో దాదాపు ఐదుశాతం ఇటిఎఫ్‌ల రూపంలోఉన్నట్లు పోంప్ ఇన్వెస్ట్‌మెంట్స్ వ్యవస్థాపకుడు ఆంటోనీ పోంప్లియానో వెల్లడించారు. ప్రారంభమైన 30 రోజుల్లో ఈ స్థాయి ఆదరణ రావడం విశేషమన్నారు. మరోవైపు యుఎస్ కేంద్ర బ్యాంకు ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్ల కోతపై త్వరలో తమ ప్రణాళికను ప్రకటించే అవకాశం ఉందనే అంచనాలు వెలువడుతున్నాయి. ఇదే కారణంతో అక్కడి స్టాక్ మార్కెట్ సూచీలు ర్యాలీ అవుతున్నాయి. శుక్రవారం ఎస్ అండ్ పి 500 సూచి తొలిసారి 5వేల మైలురాయికి చేరింది. ఈ అంశాలు కూడా కాయిన్ పుంజుకోవడానికి దోహదం చేస్తున్నాయి. వడ్డీరేట్ల కోతపై ఫెడరల్ రిజర్వ్ చైర్మన్ జెరోమ్ పావెల్ ఇప్పటి వరకు అధికారికంగా ఎలాంటి సంకేతాలు ఇవ్వలేదు. అయినప్పటికీ, ఈ యేడాది రేట్లను తగ్గించక తప్పదని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. దీనిపై వచ్చే ఫెడ్ సమావేశంలో ప్రకటన ఉండొచ్చని ఆశిస్తున్నాయి.



# ఒక్కో షేరుకు రూ.200 డివిడెండ్..

**ముంబై, ఫిబ్రవరి 13:** దేశీయంగా కార్పొరేట్ కంపెనీలు తమ మూడవ త్రైమాసిక ఆడిటెడ్ ఫైనాన్షియల్ రిపోర్టులను ఫిబ్రవరిలో వరుసగా ప్రకటించాయి. ఈ క్రమంలో అనేక కంపెనీలు తమ పెట్టుబడిదారులకు కళ్లు చెదిరే డివిడెండ్ ఆఫర్ చేస్తున్నాయి. తాజాగా ఇలాంటి డివిడెండ్ అందించే కంపెనీలపై చాలామంది బెట్టింగ్ వేస్తూ స్వల్ప కాలంలోనే మంచి రాబడులను పొందేందుకు సిద్ధంగా ఉన్నారు. ఇప్పుడు వీరి కన్ను ఎఫ్ఎంసిజి రంగంలోని ప్రొక్టర్ అండ్ గాంబిల్ హెల్త్ లిమిటెడ్ (పిఅండ్‌జి) కంపెనీ షేర్లపై పడింది. ఇటీవల కంపెనీ అర్హులైన ఇన్వెస్టర్లకు ఒక్కో షేరుపై రూ.200 డివిడెండ్ చెల్లించనున్నట్లు ప్రకటించిన విషయం విదితమే. అయితే ఈ సొమ్మును పొందేందుకు ఇన్వెస్టర్లకు మంగళ వారం చివరి అవకాశం. ఎందుకంటే మంగళవారంతో కంపెనీషేర్లు స్టాక్ మార్కెట్లో ఎక్స్-డివిడెండ్‌గా మారిపోనున్నాయి. జనవరి 25, 2024న స్టాక్ ఎక్ఛేంజీలకు ఇచ్చిన సమాచారం ప్రకారం, పెట్టుబడిదారులకు ఒక్కో షేరుపై రూ.150 వన్-టైమ్ స్పెషల్ డివిడెండ్ ఇవ్వబడుతుందని కంపెనీ తెలిపింది. అదే సమయంలో రూ.10 ముఖ విలువ కలిగిన షేరుపై రూ.50 మధ్యంతర డివిడెండ్ ఇస్తోంది. ఈ డివిడెండ్ రికార్డు తేదీగా ఫిబ్రవరి14ని కంపెనీ నిర్ణయించింది. 2023లో కంపెనీ ఒకషేరుపై రూ.95 డివిడెండ్ ఇచ్చింది. పిఅండ్‌పి తన పెట్టుబడి దారులకు 2001 నుంచి డివిడెండ్లను పంపిణీ చేస్తోంది. ఇప్పటి వరకు కంపెనీ ఒక్కసారి కూడా బోనస్ షేర్లను ఇవ్వలేదు.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.